WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఏప్రిల్ 5, 2024 | సంపుటి - 20 | సంచిక 205 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## మద్యం కేసులో కవితే అసలు సూత్రధారి

- అవినీతి కేసుల్లో ఆడవారికి బెయిల్ ఇవ్వరాదు
- అప్రూవర్‌కు బెదరింపులు..ఆధారాలు ధ్వంసం
- కవితపై కోర్టులో ఇడి వాదనలు
- సోమవారానికి తీర్పును వాయిదా వేసిన కోర్టు

02



న్యూఢిల్లీ,ఏప్రిల్4(నినాదం న్యూస్):

దిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై రౌజ్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈడీ దాఖలు చేసిన కౌంటరుపై కవిత తరపు న్యాయవాదులు రిజాయిండర్ దాఖలు చేశారు. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత తరఫున మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు.

## 15వతేదీకి ఎస్ఏ`2 పరీక్షల వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్4(నినాదం న్యూస్):

ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు నిర్వహించే ఎస్ఏ`2 పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ పరీక్షలను ఏప్రిల్ 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు ప్రకటించారు.

## కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట

### సిఎం పదవి తొలగించాలన్న పిటిషన్ తిరస్కరణ



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ తిహార్ జైలులో ఉన్న సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు కోర్టులో ఊరట లభించింది. జైలులో ఉన్న ఆయనను సీఎం పదవి నుంచి తొలగించాలని దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం తిరస్కరించింది.

02

## రూ.25 లక్షల నకిలీ నోట్లు పట్టివేత

### రంగారెడ్డి జిల్లా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో

హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ. 25 లక్షల నకిలీ నోట్లను మహేశ్వరం ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల తరుణంలో ఇలా నకిలీ నోట్లు పట్టుబడడం కలకలం సృష్టించుతోంది. వాహనాలు తనిఖీ చేస్తుండగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ రూ. 25 లక్షల నకిలీనోట్లు దొరికాయి. వాటిని మహారాష్ట్ర నుంచి తీసుకొస్తున్నట్లు, నలుగురు నిందితులను అరెస్టు చేశారు.

# నల్గొండలో త్రిముఖ పోరు

### గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్

### ఇప్పుడు ఎంపీ సీటుపై దృష్టి పెట్టిన హస్తం పార్టీ

### అటు, బిజెపి, బీఆర్ఎస్‌లు ఫోకస్

నల్లగొండ పార్లమెంటుపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఆయా ప్రధాన పార్టీలు ముమ్మర కసరత్తు అనంతరం అభ్యర్థులను ప్రకటించాయి. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ గట్టి పట్టుదలతో ఉంది.

నల్గొండ,ఏప్రిల్4(నినాదం న్యూస్):

నల్గొండలో పాగా వేసేందుకు ప్రధాన పార్టీలు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నాయి. గెలుపు కోసం అధికార, విపక్షాలు వ్యూహరచనల్లో మునిగి తేలుతున్నాయి.గతంలో మాదిరిగానే ఎంపి ఎన్నికల్లో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత కలిసి వస్తుందని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తమ సిట్టింగ్ పార్లమెంటు

02

గతంలో ఇక్కడి నుంచి ఉత్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట మినహా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జెండా పాతింది. ఈ క్రమంలో ఎలాగైనా కాంగ్రెస్‌ను ఢీకొని సత్తా చాటాలని కమలం, గులాబీ పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా ఆయా పార్టీల అంతర్గత సమావేశాలతో అభ్యర్థులు తమ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు.

## నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

- వారి ఉపాధిపై దెబ్బకొట్టిన సర్కార్
- కాంగ్రెస్ రాకతో చీకట్లు అలముకున్నాయి
- వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్,ఏప్రిల్4(నినాదం న్యూస్):



నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.

02

## ఫోన్ ట్యాపింగ్‌లో కెసిఆర్ కుటుంబాన్ని విచారించాలి

- బిఆర్ఎస్ గుర్తింపును ఇసి వెంటనే రద్దు చేయాలి
- పౌరుల హక్కులకు భంగం కలిగించిన వారిని కఠినంగా శిక్షించాలి
- ఈ వ్యవహారంలో ఉన్నతస్థాయి దర్యాప్తు సాగాలి
- గవర్నర్‌ను కలిసి దర్యాప్తు కోసం విన్నవిస్తాం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రమైన అంశమని, ఇది రాజకీయ స్వప్రయోజనాలకు వాడుకున్న కెసిఆర్‌పై చర్యలు తసీఉకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఇది అషామాషీ కేసు కాదని.. కక్ష సాధింపు చర్యేనని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేలా బీఆర్ఎస్ వ్యవహరించిందని మండిపడ్డారు. పౌరుల హక్కులకు బీఆర్ఎస్ భంగం కలిగించదన్నారు.

02

హైదరాబాద్,ఏప్రిల్4 (నినాదం న్యూస్):

రాజకీయపరమైన లబ్ధి కోసమే ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. దుబ్బాక, మునుగోడు బైపోల్ టైమ్ లో కూడా ట్యాపింగ్ జరిగిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. పారిశ్రామికవేత్తలు, ప్రముఖల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసి డబ్బులు వసూల్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరగాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంపై మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులోనుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈసీ రూల్స్ ను కేసీఆర్ బ్రేక్ చేశారని ఆరోపించారు. దీనిపై ఈసీ బాధ్యత కూడా ఉందన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని కోర్టు కూడా సుమోటోగా స్వీకరించాలన్నారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ఎజెండాగా పెట్టుకుందని కిషన్ రెడ్డి విమర్శించారు.



## రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

### అభినందించిన ఖర్గే తదితర నేతలు



న్యూఢిల్లీ, నినాదం న్యూస్:


రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాంధీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ తరవాత ఆమెని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎంపిక చేసింది. 77 ఏళ్ల వయసులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కష్టమని భావించిన ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. యూపీలోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించారు.

02

## రాధాకిషన్ రావు కనుసన్నల్లో మొత్తం వ్యవహారం

02

- ఫలితాల తరవాత హార్డ్ డిస్కుల ధ్వంసం
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో కీలక మలుపు
- లోతైన దర్యాప్తుతో వెలుగులోకి సంచలన విషయాలు
- ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలోనూ ట్యాపింగ్ వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ వెల్లడి




పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఈ వ్యవహారం రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. కేసు లోతుల్లోకి వెళ్లేకొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నా యి. తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫాంహౌస్ ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ సంచలన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. గురువారం ఆయన మీడియాకు పలు విషయాలను వెల్లడించారు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు

### పలు ప్రాంతాల్లో 42 డిగ్రీల నమోదు



హైదరాబాద్,ఎప్రిల్4 (నినాదం న్యూస్):

తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. దీనికితోడు వడగాలులు వీస్తున్నాయి. ప్రజలు యటకు రావాలంటేనే జంకుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు చేరాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఎండలకు తోడు వడగాలులు సైతం వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు. గురువారం అత్యధికంగా నల్గొండ జిల్లాలో నిడమనూరులో 43.5 డిగ్రీలకు ఉష్ణోగ్రత రికార్డయ్యింది. తరువాయి 2లో..

## తెలంగాణ భవన్‌కు వాస్తు దోషం

### మార్పులు చేర్పులు చేస్తున్న పార్టీ

హైదరాబాద్,ఏప్రిల్4(నినాదం న్యూస్):

భారాస కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వాస్తు మార్పులు చేస్తున్నారు. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు నేతల వలసలు కూడా పెరిగాయి. వాస్తుదోషం కారణంగానే పార్టీకి కష్టాలు వచ్చాయని నేతలు భావిస్తున్నట్టు సమాచారం. దీంతో అవసరమైన మార్పులు.. చేర్పులు చేయాలని నిర్ణయించారు. ఇందులో ప్రధానమైనది కార్యాలయంలోకి వెళ్లే గేటు. తెలంగాణ భవన్ తూర్పు అభిముఖంగా ఉండగా.. వాయువ్య దిశలో ఉన్న గేటు నుంచి రాకపోకలు సాగుతున్నాయి. తరువాయి 2లో..

## వర్షపాతం కారణంగా అడుగంటిన జలాలు

### పొదుపుగా వాడుకుంటేనే మనుగడ: వివేక్

పెద్దపల్లి, నినాదం న్యూస్:



తెలంగాణలో తక్కువ వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని.. అందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ సంవత్సరం 60శాతం వర్షాలు తక్కువ పడ్డాయని...అందుకే భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని చెప్పారు. తరువాయి 2లో..

నినాదం



# మద్యం కేసులో కవితే అసలు సూత్రధారి

**మొదటిపేజీ తరువాయి**

బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్షులను ప్రభావితం చేస్తారని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయి. ఢిల్లీ మద్యం కుంభకోణానికి కవితే ప్రణాళిక రచించారు. ఆమె తన ఫోన్ డేటాను డిలీట్ చేశారు. దర్యాప్తులో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. పది ఫోన్లు ఇచ్చినా అన్నీ ఫార్మాట్ చేసే ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన తర్వాత 4 ఫోన్లను కవిత ఫార్మాట్ చేశారు. నిందితులు వందల డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని కవిత బెదిరించారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని బెదిరించారు. ఆమె చిన్న కుమారుడు ఒంటరి కాదు. సోదరుడు, కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నారు. కుమారుడి పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ అడిగారు. కొన్ని పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయి అని ఈడీ తెలిపింది. వాదనల అనంతరం రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. సోమవారం తీర్పు వెలువరించనున్నట్టు న్యాయమూర్తి తెలిపారు. ఏప్రిల్ 20న రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు వింటామని కోర్టు తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఎమ్మెల్సీ కవిత అని ఆరోపించారు. కుమారుడికి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, మధ్యంతర బెయిల్‌పై ఒక పిటిషన్‌పై విదానలు వినిపిస్తున్నారు అభిషేక్ మను సింఘ్వి. బెయిల్ పిటిషన్‌పై వాదనల సందర్భంగా ఈడీ తన వాదనలు బలంగా వినిపించింది. అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ బలంగా వాదించింది. ఒకవేళ బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలియజేసింది. కవితకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్‌ను ప్లాన్ చేసిందే కవిత అని ఆరోపించారు. ఫోన్ డేటా మొత్తాన్ని డిలీట్ చేశారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదన్నారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారని ఆరోపించారు. అంతేకాదు.. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను ఈడీ తరఫు న్యాయవాది జడ్జికి సమర్పించారు.

## కేజ్రీవాల్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట

**మొదటిపేజీ తరువాయి**

న్యూఢిల్లీ: సీఎం పదవిలో కొనసాగాలా వద్ద అనే అంశం కేజ్రీవాల్ వ్యక్తిగతంగా నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది కోర్టు తెలిపింది. ఢల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈడీ కస్టడీలో ఉన్నందున కేజ్రీవాల్‌ను సీఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ వారం రోజుల క్రితం ఢల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది.హిందూ సేన జాతీయ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త విష్ణు గుప్తా ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది. దీనిపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ లేదా రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోడాతో కూడిన బెంచ్ తెలిపింది. దీంతో జైలు నుంచే బాధ్యతలు నిర్వర్తించే అవకాశం కేజ్రీవాల్‌కు కలిగింది. కాగా ఢల్లీసీఎంగా కేజ్రీవాల్‌ను తొలగించాలంటూ పిల్ దాఖలు కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. . సూరజ్ సింగ్ యాదవ్ అనే వ్యక్తి మార్చి28న పిటిషన్ దాఖలు చేయగా దానిని న్యాయస్థానం కొట్టివేసింది.

## 15వతేదీకి ఎస్ఏ`2 పరీక్షల వాయిదా

**మొదటిపేజీ తరువాయి**

ఏప్రిల్ 15 నుంచి 22వ తేదీ వరకు ఎస్ఏ`2 పరీక్షలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 23వ తేదీన ఫలితాలు ప్రకటించి, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం స్కూళ్లకు వేసవి సెలవులు ప్రకటించనున్నారు. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. 8వ తరగతికి ఉదయం 9 నుంచి 11:45 గంటల వరకు, 9వ తరగతికి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఎస్ఏ`2 పరీక్షల వాయిదాను డీఈవోలు, స్కూళ్ల ప్రిన్సిపల్స్, విద్యార్థులు గమనించాలని అధికారులు సూచించారు.

## రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్‌కి ఈ నియోజకవర్గం కంచుకోటలాంటిది. అయితే...ఈ సారి ఇక్కడ ఎవరిని బరిలోకి దింపాలన్న తర్జనభర్జన కొనసాగుతోంది. కాంగ్రెస్‌కి సొంతమైన ఈ నియోజకవర్గంలో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కి వచ్చిన ఒకే ఒక సీటు రాయ్‌బరేలి మాత్రమే. ఇప్పుడు అది కూడా దక్కకుండా పోతుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోనియా ప్రమాణ స్వీకారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఆమె కొత్త ప్రయాణం సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నట్టు వెల్లడిరచారు. పార్టీ పార్లమెంటరీ వ్యవహారాల గురించి ఆమె విలువైన సలహాలు ఇస్తారని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. లోక్‌సభ సభ్యురాలిగా దాదాపు 25 ఏళ్ల పాటు సేవలందించినట్టు గుర్తు చేశారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కెసిఆర్ కుటుంబాన్ని విచారించాలి

**మొదటిపేజీ తరువాయి**

ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం కరెక్ట్ కాదన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు దమ్ముంటే రాజీనామా చేసిన పార్టీలు మారాలన్నారు. పార్టీ ఫిరాయింపులు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో ఎన్నికల వేళ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నాయకులను కలవరపెడుతోంది. తీగలాగితే డొంక కదిలినట్లు పోలీసుల దర్యాప్తు సాగుతోంది. ఇందులో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. ప్రజాస్వామ్యం, వ్యక్తిగత స్వేచ్ఛను బిఆర్ఎస్ ప్రభుత్వం హరించివేసిందని ఆయన ఆరోపించారు. ఇందులో కేసీఆర్, ఆయన కుటుంబసభ్యుల పాత్రపై ఉన్నతస్థాయి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈసీ కూడా దీన్ని సుమోటోగా స్వీకరించి, బీఆర్ఎస్ గుర్తుపై పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష నేతలకు చెందిన ఫోన్లను ఇష్టాను సారంగా ఫోన్ ట్యాంపింగ్ చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారాలను కారణం ఎవరని.. నాటి ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నానన్నారు. ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను సైతం ట్యాంపింగ్ చేసి బెదిరింపులకు పాల్పడినట్లు ఇప్పుడు విచారణలో బయటపడుతోందన్నారు. ఇది చాలా తీవ్రమైన అంశమని పరిణామాలు కూడా తీవ్రంగా ఉంటాయన్నారు. దేశ భద్రత, సమగ్రతకు ముడిపడిన అంశమన్నారు. నేషనల్ ఇంటిగ్రిటికు సంబంధించి ఒక వ్యక్తి గురించి పూర్తి వివరాలు అందజేసి, అతను దేశ విద్రోహ శక్తులకు పాల్పడుతున్నట్లు అనుమానం ఉందని, దానికి సంబంధించిన పూర్తి వివరాలు హోం శాఖ కార్యదర్శికి పంపిన తర్వాతే ఫోన్ ట్యాపింగ్ చేయాలని తెలిపారు. కానీ వీటిని ఎక్కడా పాటించకుండా, చట్టాలను గౌరవించకుండా గత ప్రభుత్వం పాలన సాగించిందన్నారు.

# నల్గొండలో త్రిముఖ పోరు

**మొదటిపేజీ తరువాయి**

స్థానాన్ని నిలబెట్టుకునేందుకు హస్తం పార్టీ నేతలు వ్యూహరచన చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో తండ్రి జానారెడ్డి, రఘువీర్ రెడ్డి సోదరుడైన నాగార్జునసాగర్ కాంగ్రెస్ నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి సైతం ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పార్లమెంటు పరిధిలోని సీనియర్లయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మిగతా ఎంఎల్ఎలంతా కలసి తన కుమారుడు రఘువీర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని జానారెడ్డి కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయా నియోజకవర్గాల పరిధిలో ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 5 లక్షల మెజార్టీ లక్ష్యంగా పని చేయాలని సీనియర్ నాయకుడు జానారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 1952లో నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ఏర్పాటు తర్వాత మొదట్లో కమ్యూనిస్టులు గెలవగా ఆ తరువాత ఓసారి టిడిపి, అనంతరం కాంగ్రెస్ అభ్యర్థుల హవా కొనసాగింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 వేల 682 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్‌లకు గాను బిఆర్ఎస్ నుండి ఆరుగురు ఎంఎల్ఎలు గెలవగా, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ ఒక్కరే గెలిచారు. అయినప్పటికీ ఎంఎల్ఎగా గెలిచిన ఉత్తమ్ నల్గొండ ఎంపిగా పోటీ చేసి విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెంగ్మెంట్‌లకుగాను ఆరు సెగ్మెంట్‌లలో ఎంఎల్ఎ గెలవగా, ఒక్క సెంగ్మెంట్‌లో మాత్రమే బిఆర్ఎస్ విజయం సాధించింది. ఇదిలా వుంటే బిజెపి సైతం సంప్రదాయానికి భిన్నంగా హుజూర్‌నగర్ బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ శానంపూడి సైదిరెడ్డికి పార్టీ కండువా కప్పి నల్గొండ ఎంపి అభ్యర్థిగా ప్రకటించింది.ఈ అనూహ్య ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సైదిరెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో కాంగ్రెస్ సీనియర్ నేత, పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపిగా ఎన్నియ్యారు. దీంతో ఆయన తన హుజూర్‌నగర్ ఎంఎల్ఎ సీటుకు రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికలో అదే పార్టీ నుంచి ఉత్తమ్ సతీమణి పద్మావతి రెడ్డిని బరిలో నిలిపారు. అయితే గులాబీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దాదాపు 44 వేల మెజార్టీతో పద్మావతి రెడ్డిపై గెలుపొంది రికార్డు సృష్టించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా ఓటమి చెందిన శానంపూడి సైదిరెడ్డిని బిజెపిలోకి ఆహ్వానించిన మరుచటిరోజే ఆయనకు నల్గొండ ఎంపి టికెట్ ప్రకటించారు. అయితే పార్టీ పెద్దల జోక్యంతో సైదిరెడ్డి పార్టీలోని అందరు నేతలను కలుపుకొని వెళ్ళడమే కాకుండా నల్గొండ మేనిఫెస్టోను రూపొందించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం [...] పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయడానికి ముఖ్యమైన నాయకులందరూ ముఖం చాటేస్తున్నారు. కాగా, మాజీ ఎంఎల్ఎ కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి ఎన్నికల బరిలో దిగేందుకు ముందుకు వచ్చారు. అంతకుముందు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా సొంత పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆయన వెనక్కి తగ్గారు. తరువాత మాజీ ఎంఎల్‌సి తేరా చిన్నపరెడ్డి పేరు వినిపించినా లిక్కర్ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అరెస్టు సహా ఇతర రాజకీయ పరిణామాలతో ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ప్రస్తుతం తేరా చిన్నపరెడ్డి బిజెపి వైపు చూస్తున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే కంచర్ల కృష్ణారెడ్డిని నల్గొండ ఎంపి అభ్యర్థిగా గులాబీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. 2022లో మునుగోడు ఉప ఎన్నికలో, ఆ తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు టికెట్ కోసం కంచర్ల కృష్ణా రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. అప్పటి రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఆయనకు టికెట్ దక్కలేదు. మొత్తానికి నల్గొండ పార్లమెంటు అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని ప్ర కటించడంతో ఇకపై ముఖ్య కార్యకర్తల సమావేశాలు సహా నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలతో ముందుకెళ్ళాలని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి.

## తెలంగాణ భవన్‌కు వాస్తు దోషం

**మొదటిపేజీ తరువాయి**

అలా రావడం మంచిది కాదని, ఈశాన్యం వైపు ఉన్న గేటును ఇకనుంచి రాకపోకలకు వినియోగించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా ఈశాన్యం వైపు ఉన్న గేటును సిద్ధం చేస్తున్నారు. వాహనాల రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంపు నిర్మిస్తున్నారు. వీధి పోటును దృష్టిలో ఉంచుకొని లక్ష్మీనరసింహ స్వామి చిత్రంతో కూడిన ఫ్లెక్సీని కూడా గేటుకు ఏర్పాటు చేశారు. రాకపోకలను వాయువ్యం నుంచి ఈశాన్యం వైపునకు మార్చడానికి ట్రాఫిక్ సమస్య కూడా కారణమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 వైపు వెళ్లే ప్రధాన రహదారి వెంట వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. దీంతో తెలంగాణ భవన్‌లోకి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బంది ఎదురవుతోంది. ఒకటి, రెండు వాహనాలు కూడా వాయువ్యం దిశలో ఉన్న గేటు వద్ద కాసేపు కూడా నిలిపి ఉంచే పరిస్థితి లేదు. దీంతో ఈశాన్యం గేటును రాకపోకలకు ఉపయోగించడం ద్వారా ట్రాఫిక్ సమస్యను అధిగమించవచ్చని భావిస్తున్నారు. వీటితో పాటు ప్రాంగణం లోపల కూడా అవసరమైన మేరకు స్వల్ప మార్పులు.. చేర్పులు చేస్తున్నారు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు

**మొదటిపేజీ తరువాయి**

తీక్య తండా (నల్గొండ)లో 43.4, ధరూర్ 43.4, పెబ్బేరు (వనపర్తి) 43.3, నాంపల్లె (నల్గొండ) 43.2, కోరట్‌పల్లి (నిజామాబాద్) 43.1, బుగ్గబావి గూడ (నల్గొండ) 43.1, తిరుమలగిరి (నల్గొండ) 43.1, తెలిదేవరపల్లె (నల్గొండ) 43, వడ్డేపల్లి (జోగులాంబ) 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల మూడురోజుల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శుక్ర, శనివారాల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30`40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షం అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

## వర్షపాతం కారణంగా అడుగంటిన జలాలు

**మొదటిపేజీ తరువాయి**


దీంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలి.. ముంబై లాంటి నగరాల్లో కూడా నీటి కష్టాలు తప్పడం లేదని ఆయన చెప్పారు. గురువారం జిల్లాలోని ధర్మారం మండలం కమ్మరిఖాన్ పెట్ ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసికట్టుగా పని చేస్తామని చెప్పారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ బాగుండాలన్నారు. సంవత్సరం క్రితం ఆలయ అభివృద్ధి కోసం గౌడ కులస్తులు తనతో చర్చించారని... వాళ్లు తనను ఎప్పుడు మర్చిపోలేదన్నారు. ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారని.. ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మనకు బాధలు వస్తే దేవుడిని మొక్కుతం, పూజలు చేస్తాం.. ఇలాంటి సాంస్కృతి ఏ దేశంలో లేదని అన్నారు. నాలుగేండ్లు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డితో కలిసి ప్రజల కోసం పనిచేశామన్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అభివృద్ధి చేస్తామని వంశీకృష్ణ అన్నారు.

# రాధాకిషన్ రావు కనుసన్నల్లో మొత్తం వ్యవహారం

హైదరాబాద్,ఏప్రిల్4 (నినాదం న్యూస్):

మాజీ డీసీపీ రాధ కిషన్ రావు పోలీస్ కస్టడీపై కోర్టు అనుమతితో ఆయనను తిరిగి కస్టడీలోకి తీసుకున్నామని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ వెల్లడి

చెప్పారు. 10 తేదీ వరకు టాస్క్‌ఫోర్స్ రాధా కిషన్ రావును విచారిస్తుందని వెస్ట్ జోన్ డీసీపీ తెలిపారు. ఈ కేసులో ఆయన నుంచి చాలా విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని డీసీపీ తెలిపారు. ఎస్ఐబీలో హార్డ్ డిస్కుల ధ్వంసం కేసులో కుట్రధారుడిగా రాధాకిషన్ రావు ఉన్నారని చెప్పారు. ఈ కేసులో కొంతమంది ప్రముఖుల ప్రొఫైళ్లను అనధికారకంగా తయారుచేసి అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు.ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించి పలువురి ప్రొఫైళ్లని రాధాకిషన్ రావు తయారు చేశాడని వెస్ట్‌జోన్ డీసీపీ వెల్లడిరచారు. ఆయన బెదిరింపులకు పాల్పడి ఒక పార్టీకి డబ్బులు చేరే విధంగా చేశాడన్నారు. కాంగ్రెస్‌కి అనుకూలంగా ఫలితాలు రావడంతో హార్డ్ డిస్కులను ధ్వంసం చేయించాడన్నారు. ఎస్ఐబీలోని హార్డ్ డిస్కులను ధ్వంసం చేసిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకి రాధాకృష్ణ సహకరించాడని చెప్పారు. పలువురి ప్రొ, ల్స్‌కు సంబంధించిన వ్యవహారాలను బయటకు రాకుండా ఉండటానికి ఆధారాలను ధ్వంసం చేశారని వెస్ట్ జోన్ డీసీపీ తెలిపారు. కాగా.. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులోమాజీ డీసీపీ రాధ కిషన్ రావు పాత్ర ఉన్నట్లు విచారణలో తేలింది. ఫాంహౌస్ ఎపిసోడ్ పూర్తిగా ఫోన్ ట్యాపింగ్ వల్లే జరిగినట్లు హైదరాబాద్ పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫాంహౌస్‌లో ఆపరేషన్ కంటే ముందు రాధ కిషన్ రావు 74 డివైసులను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఆయన నేతృత్వంలోనే ఎమ్మెల్యేల కొనుగోలు ఎపిసోడ్ నడిచినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం రాధ కిషన్ రావు పరిధిలో లేకపోయినా గత కేసీఆర్ ప్రభుత్వం ఆయన కనుసన్నుల్లోనే నడిపించినట్లు తెలుస్తోంది. నంద కుమార్ ఫోన్ ట్యాపింగ్ చేసి ఫాంహౌస్ ఎపిసోడ్‌కు రాధ కిషన్ రావు స్కెచ్ వేసినట్లు సమాచారం. ఈ కేసులో భాగంగానే సీసీటీవీ కెమెరాలను ఐటీ ఇన్‌స్పెక్టర్ జూపల్లి రమేష్ రావు మానిటరింగ్ చేసినట్లు తెలుస్తోంది. రాధ కిషన్ రావుని కస్టడీకి అనుమతిస్తే మొదట ఫాంహౌస్ కేసుపై హైదరాబాద్ పోలీసులు విచారించే అవకాశాలు ఉన్నాయి. సీసీటీవీ కెమెరాలు, స్పై కెమెరాలు, వాయిస్ రికార్డర్లు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైస్‌ను రాధ కిషన్ రావు ఏర్పాటు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మునుగోడు ఉపఎన్నికల హడావుడిలో ఉన్న సమయంలో హైదరాబాద్ లో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులకు సంబంధించి వ్యక్తులను అరెస్టు చేసిన కేసులో సంచలన విషయం వెలుగు చూసింది. ఈ కేసుకు మూలం ఫోన్ ట్యాపింగేనని కస్టడీలో ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్ రావు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు రావు గువ్వల బాలరాజు, రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు, బీరం హర్షవర్ధన్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేశారు. వారు బీజేపీ తో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలియగానే.. ప్రణీత్ రావు ప్రభుత్వ పెద్దలకు తెలియచేసినట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత రాధాకిషన్ రావుతో కలిసి స్పెషల్ ఆపరేషన్ కు ప్లాన్ చేశారని భావిస్తున్నారు. నందకుమార్ తో పాటు స్వామిజీని .. అప్పటి తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ కు పిలిపించారు. అంతకు ముందే ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ హైకమాండ్ ఈ అంశంపై మాట్లాడిరది. బేరాల గురించి మొత్తం తెలిసిపోయిందని.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేందుకు సహకరించాలని సూచించినట్లుగా తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్లు ఆఫర్ చేయడంతో వారు అంగీకరించిటన్లుగాతెలుస్తోంది. రోహిత్ రెడ్డికి తెలిసే ఆయన ఫామ్ హౌస్‌లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ట్రాప్ కెమెరాలను రాధాకిషన్ రావు అండ్ కో ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. చివరికి అనుకున్నట్లుగా ట్రాప్ చేశారు. పట్టుకున్నారు. ఈ కేసు సంచలనం అయింది. ఈ కేసులో ఎమ్మెల్యేలతో బేరాలాడి పట్టుబడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. కేరళకు చెందిన తుషార్ తో పాటు బీజేపీ ముఖ్య నేత బీఎల్ సంతోష్ పేరు కూడా తెరపైకి వచ్చింది. దీంతో వీరిద్దరిని అరెస్టు చేసేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నించారు. ఈ కేసు విచారణకు సీఎం కేసీఆర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ సిట్ బృందం నోటీసులు ఇవ్వడానికి ప్రత్యేక విమానాల్లో వెళ్లింది. విచారణ సందర్భంగా అధికారులు విమానాల్లో ప్రయాణించడం కామనే అయినా కేవలం నోటీసులు ఇచ్చేందుకు ప్రత్యేక విమానం వినియోగించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఇక ఆ ప్రత్యేక విమానం బీఆర్ఎస్ నేతకు చెందినదిగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ప్రత్యేక విమానంలో అధికారులు ఢల్లీ, కేరళకు వెళ్లారు. బీఎల్ సంతోష్, తుషార్‌కు నోటీసులు ఇవ్వడానికి స్పెషల్ ఫ్లైట్ ను వీరు వినియోగించారు. ఈ కేసు బయటపడిన తర్వాత చాలా రోజుల పాటు ఆ నలుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్ వెంటనే ఉన్నారు. ఫామ్ హౌస్ లోనే నెల రోజుల పాటు ఉన్నారు. తర్వాత ఈ కేసును సీబీఐకి అప్పగిస్తూ.. కోర్టు నిర్ణయం తీసుకుంది. సీఎంగా ఉన్న కేసీఆర్ దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడిరచారని. అవి ఎలా లీక్ అయ్యాయో తేలాల్సి ఉందన్నారు. అయితే సీబీఐకి ఈ కేసును అప్పగించడంపై తెలంగాణ సర్కార్ సుప్రీంకోర్టుకు వెళ్లింది. స్టే ఆదేశాలు లేకపోయినప్పటికీ.. సీబీఐ విచారణ ప్రారంభించలేదు. ఆ పిటిషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. తర్వాత జరిగిన ఎన్నికల్లో ఈ ఎమ్మెల్యేల్లో ఒక్కరు కూడా విజయం సాధించలేదు.



## ఫ్రెండ్లీ పోలీసును తలిపిస్తున్న, అందరి వాడు ఎస్సై అనిల్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 (నినాదం న్యూస్):** ఐనవోలు పోలీస్ స్టేషన్ ఎస్సైగా డి అనిల్ కుమార్ తన చేతలతో వైవిధ్యం చూపిస్తున్నారు.ఎస్సై గా 2023 సం. జనవరి లో జరిగిన ఐనవోలు మల్లికార్జున స్వామి మహా జాతరకు రెండు రోజుల ముందే ఛార్జ్ తీసుకున్న అనిల్ కుమార్ ఆ జాతర పట్ల అవగాహన లేకపో యినా, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, చూసుకోవడంలో అధికారుల సూచన మేరకు ఎలాంటి దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు, జరగకుండా విజయవంతం చేశారు.కొద్ది రోజులలోనే తన మార్కు చూపిస్తున్నారు. పర్వతగిరి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా ఉండే ఆయన తన కష్టంతో అర్చేరి లో గోల్డ్ మెడల్స్ సాధించాడు.అంతేకాకుండా కష్టపడి చదివి ఎస్సైగా ఎన్నిక కాబడ్డాడు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులను సంప్రదించగా వారు ఇలా చెప్పడం జరిగింది. సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల సమయాన్ని వృధా చేయకుండా వెంట వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నారని, బాధితులు చెపుతున్నారు. ఒకప్పుడు పోలీస్ స్టేషన్ వద్ద ఎప్పుడు చూసినా జనం ఉండేవారు కానీ, అనిల్ ఎస్సైగా ఛార్జ్ తీసుకున్న ప్పటి నుంచి ప్రజలను ఎక్కువసార్లు తిప్పించుకోకుండా వెంట, వెంటనే సమస్యలను పరిష్కరిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజల మన్ననలు పొందుతుండడం గమనార్హం. ఫ్రెండ్లీ పోలీసింగ్ కు మారుపేరుగా మారుతూ, అదే విధంగా నేరం చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం, పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. మంచి వాళ్లకు మంచి వానిగాను, చెడ్డ వాళ్లకు చెడ్డవాడు గాను, ఉంటూ నిరంతరం పోలీస్ స్టేషన్ లోనే ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని ప్రజలు అనుకుంటున్నారు. అంతేకాకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపి ట్రాక్టర్లు, అని టిప్పర్లు సీజ్ చేయడమే కాకుండా అయినవోలు మండల చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి రాత్రిళ్ళు మొరెం అక్రమంగా తరలించే వారి పట్ల కూడా కఠినంగా వ్యవహరిస్తూ వాహనాలను సీజ్ చేస్తుండడం ఒకరకంగా తప్పులు చేసే వారి గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని చెప్పకనే చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాలలో ఉన్నటువంటి బెల్ట్ షాపుల మీద మెరుపు దాడులు చేస్తూ అక్రమంగా దాచిపెట్టిన మద్యాన్ని పట్టుకుంటూ ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకొస్తున్నాడు. తాను వచ్చిన తర్వాత పోలీసులు అన్ని రకాలుగా అన్ని అంశాలలో సహాయకారిగా ఉంటూ ప్రజల యొక్క క్షేమం కోసం పనిచేస్తారని నిరూ పించారు. అంతేకాకుండా స్టేషన్లో ఉన్న సిబ్బంది కూడా బాధితుల నుంచి ఫిర్యాదులు సేకరించి వెంట వెంటనే చర్యలు తీసుకోవడం వలన పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రాత్రుళ్ళు గ్రామాలలో పెట్రోలింగ్ చేస్తూ యువత ఎటువంటి చెడు కార్యక్రమాలకు పాల్గొనకుండా, అలాగే దొంగతనాలు జరగకుండా, తనదైన శైలిలో పెట్రోలింగ్ చేస్తున్నాడు. అలాంటివాడు మండలానికి ఎస్సైగా రావడం చాలా మంచి జరిగిందని అయినవోలు మండల ప్రజలు చెవులు కొరుక్కుంటున్నారు.

## ఎన్నికల సందర్బంగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ద్వారా నిర్దేశించిన సమయంలో రాజకీయ ప్రకటనలకు అనుమతులు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 4(నినాదం న్యూస్)** లోక సభ ఎన్నికల సందర్భంగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసిఎంసి) ద్వారా నిర్దేశించిన సమయంలో రాజకీయ ప్రకటనలకు అనుమతులను ఇవ్వాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు.అంతేకాక ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు అందిం చాలని ఆదేశించారు. లోక సభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎం సి ఎంసి మరియు మీడియా కేంద్రాన్ని గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎం సి ఎం సి ద్వారా నిర్వహించే పెయిడ్ న్యూస్,రాజకీయ ప్రకటనల ముందస్తు అనుమతి,సోషల్ మీడియా,తదితర అంశాలను సమీక్షించడమే కాకుండా ఇందుకు సంబంధించిన అన్ని ఫైళ్లు,రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎప్పటికపుడు చురుకుగా ఉంటూ ప్రింట్, ఎలెక్ట్రానిక్ మీడియాలో వచ్చే పెయిడ్ న్యూస్, ప్రకటనలుపరిశీలించాలని, అనుమతులు సకాలంలో ఇవ్వాలని సమాచార శాఖ ఏ డి (డిపిఆర్ ఓ) వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏడియు. వెంకటేశ్వర్లు ఎమ్ సి ఎం సి కార్యకలాపాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఎంసిఎంసి, డిపిఆర్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాలం చెల్లిన ఇంజక్షన్ ఇవ్వడం వల్ల బాలుడు మృతి?

- నిజామాబాద్ లో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన
- హాస్పిటల్ యజమాన్యంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)** : నిజామాబాద్ నగరంలో నెల రోజుల క్రితం ప్రారంభించిన ఓ పిల్లల ఆసుపత్రిలో ఇంజక్షన్ వికటించి బాలుడు చనిపోయాడు. ఇప్పటికే బల్దియా నుంచి అనుమతులు లేకుండానే భవనం నిర్మించారని ఫిర్యాదులు ఉన్న భవనంలో కాలం చెల్లిన ఇంజెక్షన్ ఇవ్వడంతో ఓ బాలుడు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ ఒకటో టౌన్ పోలీసులకు బాధిత కుటుంబీకులు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. ధర్పల్లి మండలానికి చెందిన 10 నెలల బాలుడు గత నెలలో అస్వస్థతకు గురి కాగా ఖలీల్ వాడిలోని ఇటీవల నూతనంగా నిర్మించిన ఓ చిన్న పిల్లల ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. అయిదు రోజులు వైద్యం తర్వాత బాలుడి ఆరోగ్యం మెరుగైంది. తీరా డిశ్చార్జి చేసే సమయంలో మిడజోలం 10 ఎంజీ ఇంజక్షన్ ఇచ్చారు. ఆ తర్వాత బాలుడు ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యాడు. మెరుగైన చికిత్స కోసం మరో ఆస్పత్రికి తరలించాలని సదరు ఆస్పత్రి వైద్యుడు సూచించాడు. హైదరాబాద్ కు తరలించే సమయంలో బాలుడు మృతి చెందాడు. తీరా కుటుంబీకులకు అనుమానం వచ్చి ఇంజక్షన్ గురించి ఆరా తీయగా ఈ ఏడాది ఫిబ్రవరిలోనే గడువు ముగిసినట్లు గుర్తించినట్లు తెలిపారు. అనంతరం ఈ విషయమై కలెక్టర్ తో పాటు ఒకటో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు ఈ విషయాన్ని గుర్తించిన ఆస్పత్రి యాజమాన్యం తమకు తప్పుడు బిల్లుల వివరాలు ఇచ్చిందని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. ఈ విషయంలో కాలం చెల్లిన ఇంజక్షన్లు, మందులు ఇవ్వడం వల్ల ఇంకా ఎంతమంది ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని సాధారణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు స్పందించి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాలుడి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. బాలుడి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన విషయం వాస్తవమేనని స్థానిక పోలీసులు తెలిపారు. కేసు నమోదు కోసం ఉన్నతాధికారులకు నివేదించినట్లు పేర్కొన్నారు.

## వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చూడాలి

### ప్రతి నీటి వనరును శుభ్రం చేయడంతో పాటు, క్లోరినేషన్ చేయాలి - జిల్లా తాగునీటి సరఫరా ప్రత్యేక అధికారిణి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** నల్గొండ జిల్లాలోని ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని నల్గొండ జిల్లా తాగు నీటి సరఫరా ప్రత్యేక అధికారిని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఆదేశించారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో జిల్లాలోని గ్రామీణ పట్టణ, ప్రాంతాలలో తగు నీటి సరఫరా పై మిషన్ భగీరథ, మున్సిపల్, ఇంజనీరింగ్,ఎంపీడీవోఅధికారులతో సమీక్ష నిర్వహించారు. వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు వెళ్లాలని ,ఇంజనీరింగ్ అధికారులు,ఎం పి ఓ, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించి తాగునీటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా తాగినీటి సమస్య ఉత్పన్నమైతే తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా అన్ని తాగు నీటి నీటి వనరులను శుభ్రం చేయించడం తోపాటు, తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని చెప్పారు.టాంకులు క్లోరినేట్ చేయాలని అన్నారు. అలాగే ఎక్కడైనా ట్యాంకర్లతో నీరు సరఫరా చేస్తున్నట్లు ఉంటే శుభ్రంగా ఉన్న వాటిని వినియోగించాలని ఆదేశించారు. మండలాల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు పురోగతిలో ఉన్న తాగునీటి పనులన్నింటిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, గ్రామాల వారిగా పనులను సమీక్షించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారిని ఆయా నీటి శుద్ధి కేంద్రాలు, మండలాలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లవారీగా సమీక్ష నిర్వహించారు. తాగునీటికీ సమస్య రాకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, ఒకవేళ ఎక్కడైనా తాగునీటి సమస్యలు వస్తే తక్షణమే పరిష్కరించే విధంగా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. తాగునీటి పనుల పూర్తికి గాను అందుబాటులో ఉన్న 15 ఫైనాన్స్, గ్రామపంచాయతీ, ఇతర నిధులను వినియోగించుకోవాలని చెప్పారు. ముందుగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన జిల్లాలో తాగునీటి సరఫరా పరిస్థితిపై వివరాలను అందజేశారు. జిల్లాలో 884 రెవెన్యూ గ్రామాలు, 1744 హాబిటేషన్లో తాగునీటిని సరఫరా చేస్తున్నామని ,మూడు లక్షల 78,000 ఇండ్లకు తాగునీటి సరఫరా చేస్తుండగా, పట్టణ ప్రాంతంలో ప్రతిరోజు 68 ఎం ఎల్ డి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నల్గొండ పట్టణానికి సంబంధించి ఉదయ సముద్రంలో సరిపోయినంత తాగునీరు ఉందని చెప్పారు. ఇటీవలే అన్ని బోర్లను ఫ్లషింగ్ చేయించడం జరిగిందని, మిషన్ భగీరథ తాగునీటిని ప్రజలు కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించాలని, ఇతరత్రా అవసరాలకు వినియోగించవద్దని ఈ సందర్భంగా ఆమె కోరారు. మండలాలలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరు, ఎంపీ ఓ, ఎంపీడీవోలు ప్రతిరోజు గ్రామాలలో క్షేత్రస్థాయికి వెళ్లి తాగునీటిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్య వస్తే తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఇట్టా ద్వారా ప్రతి చివరి ఇంటికి తాగునీరు అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అలాగే ప్రతి నీటి ట్యాంకును శుభ్రం చేయడమే కాకుండా క్లోరినేషన్ చేయాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారుల దేనని, ఇందుకుగాను రెగ్యులర్ గా ట్యాంకులు పరిశుభ్రం చేసే షెడ్యూల్ ను ఆయా తాగునీటి ట్యాంకుల వద్ద ప్రచురించాలని అన్నారు. అన్ని గ్రామపంచాయతీలు ,మున్సిపాలిటీలలో మూగ జీవాల కోసం నీటి తొటలు ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా ఆమె ఆదేశించారు.స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టీ పూర్ణచందర్, ఆర్ ఆర్డబ్ల్యూఎస్ఎస్ ఈ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నాగిరెడ్డి, డిపి ఓ మురళీ జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఇంజనీరింగ్ అధికారులు,ఎం పి డి వోలు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు



కేసముద్రం ఏప్రిల్ 4 (నినాదం న్యూస్): కేసముద్రం మండలంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ దామోదర్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు, వాటర్ పంపిణీ చేసి మాట్లాడారు. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛ మైన తాగునీటిని అందించనున్నట్లు, అదేవిధంగా ప్రతి గురువారం వాటర్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అశోక్, కృష్ణమూర్తి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదు

- క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలి
- నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- అధికారులతో సమీక్షలో జిల్లా ప్రత్యేక అధికారి శరత్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) :** తాగునీటి సరఫరాలో ఎక్కడ కూడా ప్రజలకు ఏ చిన్నపాటి ఇబ్బంది సైతం తలెత్తకుండా పకడ్బందీగా వ్యవహరించాలని నిజామాబాద్ జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో గురువారం ఆయన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి తాగునీటి సరఫరా తీరుతెన్నులపై మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలతో సమీక్ష నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శరత్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును అనునిత్యం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే అనుమతుల కోసం వేచి చూడకుండా యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారనే మాటకు తావులేకుండా బాధ్యతాయుతంగా, అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అవసరమైన చోట వ్యవసాయ బోరుబావులను అద్దెకు తీసుకోవాలని, ఎలాంటి ప్రత్యామ్నాయాలు లేనిపక్షంలో చివరి ప్రయత్నంగా నీటి రవాణా కోసం ట్యాంకర్లను వినియోగించాలని తెలిపారు. అద్దె ట్యాంకర్ల వినియోగం విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, వాటి వినియోగానికి సంబంధించిన పూర్తి వివరాలను స్పష్టమైన ఆధారాలతో రికార్డులలో పొందుపర్చాలని సూచించారు. జిల్లాలోని 33 మండలాల పరిధిలో గల 792 నివాస ప్రాంతాలకు ప్రధానంగా శ్రీరాంసాగర్, సింగూరు నుండి తాగునీటి లభ్యత ఉండగా, పై రెండు జలాశయాల్లోనూ సరిపడా నీటి నిలువలు అందుబాటులో ఉన్నందున తాగునీటి విషయమై ప్రజలు అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రధానంగా మంచి నీటి సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు హితవు పలికారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపీఓలతో కూడిన బృందాలను క్లస్టర్ అధికారులుగా నియమిస్తూ క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ జిల్లాలోని 33 మండలాలు, నాలుగు మున్సిపల్ పట్టణాలలో 792 నివాస ప్రాంతాలు ఉండగా, వాటిలో 37 నివాస ప్రాంతాలలో నీటి కొరతను గుర్తించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు కూడా సెలవులు రద్దు చేస్తున్నామని, ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున ఇప్పటికే ఎంపిడిఓలు, తహసీల్దార్లకు సెలవులు రద్దు చేయబడ్డాయని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలలో జూన్ పదిలోగా పనులు పూర్తి చేయాలి

### యంపిడిఓ పెద్ది ఆంజనేయులు



**పరకాల ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరకాల మండల పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు మండల విద్యాశాఖ అధికారి రమాదేవి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలలలో అత్యవసరమైన పనులను జూన్ 10 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాదికారి యస్ రమాదేవి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చేయవలిసిన పనులు వివరించారు...పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన...బాలికల మరుగుదొడ్ల నిర్మాణం.. .త్రాగునీటి సరఫరా . .చిన్న మరియు పెద్ద మరమ్మతులు మరుగుదొడ్లను మరమ్మతు నిర్వహణ.. .తరగతి గదుల విద్యుద్దీకరణ ...పాఠశాల పరిశుభ్రత నిర్వహణ ...సౌరఫలకాల ఏర్పాటు ద్వారా విద్యుత్ బిల్లు తగ్గించుట ...పాఠశాల నిర్వహణ ఏకరూప దుస్తు లు కుట్టించుట. . అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసి తొమ్మిది రకాల పనులను కమిటీల ద్వారానే నిర్వహించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ గా, స్థానిక విఓ మెంబర్ కన్వీనర్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సభ్యులుగా విద్యార్థుల తల్లి తండ్రులు ఉంటారని మహిళా శక్తిని ఉపయోగించి పాఠశాలల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుట, పాఠశాల పర్యవేక్షణ మౌలిక వసతుల కల్పన, విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిశుభ్రత మొదలగు కార్యక్రమాలను పాఠశాలల్లో ఈ కమిటీల ద్వారా చేపట్టడం జరగాలని పలు మార్గదర్శక సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేందర్, సా%శీ%బయ్య , మధు, గౌస్, తిరుపతి రావు, అశోక్ ఏ.ఈ రాజు , ఐకెపి ఏపీ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

**FORM NO. 14 [See Regulation 33(2)]**
**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)**
**3rd Floor, Triveni Complex Abids, Hyderabad-500001.**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

RC/988/2017 28-03-2024

Vijaya Bank
Versus
M/s. Sri Laxmi Tyre Retreading Works,

To
(CD 1) **M/s. Sri Laxmi Tyre Retreading Works,** Rep. by its Proprietor, Y. Tirumalesh, S/o. Y.Mallaiah Survey No.156, Anki Reddy Gudem Lingojigudem Village, Nalgonda District, Telangana - 508252, Hyderabad-
(CD 2) **MR Yata Tirumalesh, S/o. Y. Mallaiah,** H.No.5-60, Bangarigadda, Choutuppal Mandal, Nalgonda Dist, Telangana - 508252

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT1)** in **OA/932/2016** an amount of **Rs.76,09,499/- (Rupees Seventy Six Lakhs Nine Thousand Four Hundred Ninety Nine Only )** along with pendentelite and future interest @ 13.55% w.e.f. // till realization and costs of **Rs.1,04,000.00 (One Lakh Four Thousand Only)** has become due against you (Jointly and Severally/Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **02-05-2024** at **10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
**Given under my hand and the seal of the Tribunal, on this date: 28-03-2024**
P.P Sd/- Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1)

## సాగర్ ఎడమ కాల్వ నీటితో చెరువులు, కుంటలను నింపాలి

### - మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** మిర్యాలగూడ తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి నీటిని ఎడమకాలకు విడుదల చేస్తున్నారని ఆ నీటితో నల్గొండ జిల్లాలోని చెరువులు కుంటలు నింపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, సాగు తాగునీటి కష్టాలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాపోయారు. బోర్లు బావులు పూర్తిగా అడుగంటి పోవడంతో తాగునీటి కష్టాలు ఎదురవుతున్నాయని ప్రజల కష్టాలను తెలుసుకొని తాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు చెరువుల కుంటలు కాలువలు సాగునీటితో నింపాలన్నారు. ముఖ్యంగా తాగునీటి రిజర్వా యర్లను నింపి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. సాగు నీరు లేక ఎండిపోయిన పంట పొలాలను ప్రభుత్వం అధికారులు పరిశీ లించి ఎకరానికి 25 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశా రు. పంట ఎండిపోయిన రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ సమా వేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి భవాండ్ల పాండు, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, పరుశు రాములు, గోవింద్ రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, పిల్లుట్ల సైదులు తదితరులు పాల్గొ న్నారు. చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట ఎండి పోయిన రైతులను ఆదుకోవాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటే శ్వర్లు సిపిఎం జిల్లా నాయకులు రవినాయక్ డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, రాగి రెడ్డి మంగారెడ్డి భవాండ్ల పాండు, వినోద్ నాయక్, తిరుపతి రామ్మూర్తి, పరు శురాములు, గోవింద్‌రెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, పిల్లుట్ల సైదులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B. NAGAR**

O.S.NO. 623 OF 2022

**Between:**
Mohd. Akbar, S/o. Mohammed Ali ...Plaintiffs
**And**
Mr. Mohd Ali S/o. Late Maqdoom Ali ... Defendants

To
Mr. Mohd Ali, S/o. Late Maqdoom Ali Aged about: 43 years, Occ: Business, 4 R/o. Qayam Nagar, M.M. Pahadi, Attapur Village, Rajender Nagar, R.R. Dist, T.S.

**NOTICE**

Please take notice that the above-named Plaintiff has filed the above said Suit and you were arrayed as Defendant in the above said Suit in OS No. 623 of 2022 and that the said Suit is posted on 08.04.2024. Hence, you are hereby directed to appear before the above said Hon'ble Court on 08-04-2024 at 10.30.A.M either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

**BY ORDER OF THE HON'BLE COURT**
M/s.Suresh Shiv Sagar,
Advocate,
(Off: 5-9-58, Gupta Estates, Ground Floor, Basheer Bagh 'X' Roads, Hyderabad.

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI COURTS AT MALKAJGIRI**

I.A.No. 299 of 2022
IN
O.S.No. 654 of 2022 (New)
O.S.No.979 of 2019 (Old)

**Between:**
Canara Bank, Uppal, Malkajgiri District ...Plaintiffs
**And**
Late Sri Srikanth Reddy Sudugu and others ... Defendants

To
1.Smt S.Harika W/o Late Srikanth Reddy Sudugu, aged about 27 years, Occ: Household, R/o H.No.2-22-114-39B, Chiluka Nagar, Hyderabad, Sec'bad.

2.S. Yashwardh Reddy S/o Late Srikanth Reddy Sudugu, aged about 7 years, R/o H.No.2-22-114-39B, Chiluka Nagar, Hyderabad, Sec'bad, being minor represented his mother and natural guardian, S. Harika W/o Late Srikanth Reddy Sudugu.

3.S.Sahasra D/o Late Srikanth Reddy Sudugu, aged about 4 years, R/o H.No.2-22-114-39B, Chiluka Nagar, Hyderabad, Sec'bad, being minor represented his mother and natural guardian, S.Harika W/o Late Srikanth Reddy Sudugu.

Take notice that the above named plaintiffs have instituted the above suit against you for recovery of **Rs.8,59,060/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **07th June, 2024,** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

**//BY COURT ORDER//**
N. Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot No 21
Rood No : 4 C.R.L Colony
Kothapet, Hyd.

నినాదం

## సంపాదకీయం

# కాంగ్రెస్‌కు తుక్కుగూడ సెంటిమెంట్!

గత ఎన్నికల్లో విజయఢంకా మోగించిన కాంగ్రెస్ పార్టీకి సెంటిమెంట్ పట్టుకుంది. అదే తుక్కుగూడ. గత ఎన్నికల్లో తుక్కుగూడా నుంచే కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రకటించింది. ఆరు గ్యారెంటీలను సోనియాతో ప్రకటించారు. ఇది బాగా కలసి వచ్చింది. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ తెలంగాణలో అధికారం హస్తగతం చేసుకుంది. దివంగత వైఎస హయాంలో చేవెళ్ల సెంటిమెంట్ ఉండేది. ఆయన ఏ పనిచేసినా అక్కడినుంచే మొదలు పెట్టారు. చేవెళ్ల నుంచే పాదయాత్ర చేసి విజయం సాధించారు. ఇప్పుడు కాంగ్రెస్‌కు తుక్కుగూడ బాగా కలసివచ్చింది. అందుకేనేమో మరోమారు పార్లమెంట్ ఎన్నికల ముందు ఇక్కడి నుంచే కాంగ్రెస్ ఎన్నికల సభ నిర్వహించింది. దేశ ముఖచిత్రాన్ని మార్చివేసే కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు తెలంగాణ గడ్డ మీద నుంచే ఎన్నికల శంఖారావం ఊదాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఇక్కడే జాతీయస్థాయి మేనిఫెస్టో విడుదల చేయబోతున్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని పదేళ్ల ఎన్డీఏ పాలనకు చరమగీతం పాడాలనే కృతనిశ్చయం తో ఉంది. ఈ క్రమంలోనే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టోను తెలంగాణ గడ్డమీద, అదీ శాసనసభ ఎన్నికలకు సమరశంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని నిర్ణయించింది. ఈ సెంటిమెట్‌ను బాగా నమ్ముకున్న కాంగ్రెస ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్న ధీమా తో ఉన్నారు. ఇదే జరిగితే తెలంగాణ కాంగ్రెస్‌కు కూడా కలసివచ్చే అంశంగానే చూడాలి. ఈ నెల 6వ తేదీన తుక్కుగూడలో 'జనజాతర' పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో పాటు తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న అయిదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్రకటించనుంది. అందుకే సిఎం రేవంత్ సహా మంత్రులు తుక్కుగూడా ఏర్పాట్లపై దృష్టి సారించారు. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జన జాతర బహిరంగ సభను కాంగ్రెస్ నిర్వహించనుంది. మైదానం పక్కనే వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలం అందుబాటులో ఉంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాలనసాగిస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలను కాంగ్రెస్ అమలు చేస్తోంది. అన్ని వర్గాలకు సంక్షేమం అందజేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెబుతోంది ప్రభుత్వం. ఈ నేపథ్యంలో జనజాతర సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికే తుక్కుగూడ జన జాతర సభ ప్రాంగణాన్నిసందర్శించి సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వాసనసభ ఎన్నికలకు తుక్కుగూడ నుంచే ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సమరశంఖం పూరించింది. తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబరు 17న తుక్కుగూడలో విజయభేరి పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించింది. విజయభేరి వేదిక మీద నుంచే సోనియగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. ఆమె ప్రకటించిన ఆరు గ్యారెంటీలు తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని చూరగొనడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కొలువుదీరిందని సెంటిమెంట్ గా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమకు కలిసివచ్చిన తుక్కుగూడ నుంచే లోక్‌సభ ఎన్నికలకు సమరశంఖం పూరించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. తుక్కుగూడ వేదికగా నిర్వహించిన విజయభేరి సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని కుండబద్దలు కొట్టి చెప్పారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ప్రజలంతా ఆహ్వానితులేనని ప్రకటించారు. అవే మాటలను ఆయన ఎన్నికల ప్రచారంలో పదే పదే పునరుద్ఘాటించారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. డిసెంబరు 9కి రెండు రోజులు ముందే ఏడో తేదీన రేవంత్ రెడ్డి సర్కార్ కొలువుదీరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి తుక్కుగూడ వేదికగానే.. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ఢల్లీ రాంలీలా మైదాన్‌లో జూన్ 9 న ఎర్రకోటపై జెండా ఎగురవేస్తామని ప్రకటించనున్నట్లు సమాచారం. శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి చెప్పిన ప్రతి మాట ప్రజల్లో బలమైన ముద్ర వేయడంతో పాటు నిజమవడంతో ఇప్పుడు ఆయన చేసే ప్రకటనలపై ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అందుకే తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ ఎన్నికల సమరశంఖం పూరించబోతోంది. ఇక్కడే దేశానికి పలు హామీలు ఇవ్వనుంది. మోడీ నాయకత్వంలో దేశం ఎలా దెబ్బతిన్నదీ వివరించబోతున్నది. కాంగ్రెస్ వస్తే ఏమేం మంచి పనులు చేస్తారో కూడా ప్రకటించబోతున్నది. మోడీని ఎందుకు దూరం పెట్టాలో కూడా వివరించబోతున్నది. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంతవరకు ఈ ఎన్నికలు జీవనమరణ సమస్య లాంటివి. ఈ ఎన్నికల్లో ఓటమి పాలయితే ఇక మోడీని ఆపడం కష్టమే గాకుండా నిలవరించలేమని కాంగ్రెస్ పార్టీకి తెలుసు. అందుకే ఈ ఎన్నికల్లో విజయం లక్ష్యంగా ఇండియా కూటమి కలసి ప ఓటో చేస్తోంది. సీట్ల షేరింగ్‌లో కూడా కాంగ్రెస్ కొంత పట్టువిడుపులతో ముందుకు సాగుతోంది. రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే తుక్కుగూడను ప్రచారానికి ఎంచుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక తదితరలుఉ సమావేశానికి వస్తారు. దక్షిణాదిలో పట్టు సాధించాలని చూస్తున్న బిజెపికి లేదా మోడీకి చెక్క పెట్టేందుకే ఇక్కడ సభను నిర్వహించాలన్న ఆలోచన కూడా ఉండివుంటుంది. మొత్తంగా తుక్కుగూడ కలసివస్తుందా లేదా అన్నది చూడాలి.

# రాహుల్ ఆస్తుల విలువ 20కోట్లు

### సొంత ఇల్లు, వాహనం లేదని అఫిడవిట్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ రాహుల్ గాంధీ లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేయనున్నారు. బుధవారం ఆయన నామినేషన్‌తో పాటు ఆఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ దాఖలు చేశారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ రూ.20 కోట్లు. సొంత వాహనం,ప్లాట్ లేవని ఆ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ రూ.20 కోట్లలో చరాస్తులు రూ.9.24 కోట్లు. ఇందులో రూ.55 వేల నగదు, రూ.26.25 లక్షల బ్యాంకు డిపాజిట్‌లు, బాండ్‌లు, షేర్‌ల విలువ రూ.4.33 కోట్లు, మ్యూచ్యువల్ ఫండ్స్ విలువ రూ.3.81 కోట్లు, రూ.15.21 లక్షల విలువైన గోల్డ్ బాండ్స్, రూ.4.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలున్నట్టు అఫిడవిట్‌లో రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఇక స్థిరాస్తుల విషయానికొస్తే...వీటి విలువ రూ.11.15 కోట్లుగా ఉంది. ఢల్లీలోని మెహరౌలీలో వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని రాహుల్‌తో పాటు ప్రియాంక గాంధీ కలిసి కొనుగోలు చేశారు. గురుగావ్‌లో సొంతగా ఆఫీస్ ఉందని అఫిడవిట్‌లో తెలిపారు. ప్రస్తుతం ఈ భూమి విలువ రూ.9 కోట్లుగా ఉంది. అయితే...ఈ భూమి వారసత్వంగా వచ్చినట్టు వివరించారు.

# సముద్రమార్గం వాణిజ్యానికి కీలకం

ఏప్రిల్ 5వ జాతీయ సముద్రయాన దినోత్సవం:

మన దేశం బ్రిటిష్ పాలనలో ఉన్నప్పుడే 5 ఏప్రిల్ 1919న వాల్‌చంద్ హీరాచంద్ సింధియా నేతృత్వంలోని సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ తయారుచేసిన యస్ యస్ లాయల్టీ అనే ఓడ సముద్రం గుండా ముంబై నుండి లండన్‌కు ప్రయాణించింది. ఇది సముద్ర కార్యకలాపాలలో విదేశీ ఆధిపత్యం నుండి బయటపడేలా చేసింది. భారతదేశ ఆధునిక సముద్ర చరిత్రకు నాంది పలికే తొలి సముద్రయానాన్ని గుర్తుచేసుకోవడానికి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని 1964 నుండి జరుపుకుంటున్నాం.




భారతదేశం సుమారు 7516.60 కి.మీ కంటే ఎక్కువ పొడవైన తీర ప్రాంతాన్ని కలిగి ఉంది. మన దేశంలో 12 పెద్ద 200 కంటే ఎక్కువ చిన్న ఓడరేవులు ఉన్నాయి. దేశంలోని ఓడరేవుల రంగం బాహ్య వాణిజ్యంలో అధిక వృద్ధిని కలిగి ఉంది. దేశీయ జలమార్గాలు తక్కువ ఖర్చుతో కూడుకున్నవి. పర్యావరణపరంగా నిలకడగా సరుకు రవాణా చేసే మార్గం. దేశ దిగుమతులు ఎగుమతులలోను దేశ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా సముద్రం మీద ఆధారపడి ఉంది. ప్రపంచ బ్యాంక్ యొక్క లాజిస్టిక్స్ పనితీరు సూచిక నివేదిక 2023 ప్రకారం భారతదేశం 139 దేశాలలో 38వ స్థానంలో ఉంది. మన దేశం వాణిజ్య విలువలో 70 శాతానికి పైగా, వాణిజ్య పరిమాణంలో దాదాపు 95 శాతం సముద్రం ద్వారా సాగుతుంది. పట్టణ రవాణాకు ప్రత్యామ్నాయ మార్గంగా జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా పట్టణ ప్రాంతాల రద్దీని తగ్గించ వచ్చు. దేశ ఇంధన అవసరాలను గల్ఫ్ ప్రాంతం నుండి సముద్రయానం ద్వారాదిగుమతి చేసుకుంటున్నాం. భారత నౌకాశ్రయాలు షిప్పింగ్ పరిశ్రమ దేశ వాణిజ్యంలో వృద్ధిని కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలోని 12 ప్రధాన నౌకాశ్రయాలలో కార్గో నిర్వహణ సామర్థ్యం 2015లో 871 మిలియన్ మెట్రిక్ టన్నుల (మి.మె.ట) నుండి 2023 నాటికి 1617 మి.మె.ట కి పెరిగింది. ఏప్రిల్–అక్టోబర్ 2023 నుండి భారతదేశంలోని అన్ని కీలకమైన ఓడరేవులు 463.98 మిలియన్ టన్నుల కార్గో ట్రాఫిక్‌ను నిర్వహించాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో సరుకుల ఎగుమతులు 447.46 బిలియన్ల అమెరికన్ డాలర్లకు చేరుకున్నాయి. 2030 నాటికి 23 జలమార్గాలను ప్రారంభించాలని, 2035 నాటికి పోర్ట్ ప్రాజెక్టులలో 82 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టాలని భారతదేశం యోచిస్తోంది. మారిటైమ్ ఇండియా విజన్ 2030 ఒక్కొక్కటి 300 మిలియన్ టన్నులకు పైగా కార్గో సామర్థ్యం కలిగి ఉన్న మూడు మెగా మేజర్ ఓడరేవులను నిర్మించాలని, దేశంలో రవాణా చేసే భారతీయ కార్గో స్థాయిని 25 శాతం నుంచి 75 శాతానికి పెంచడం కూడా దీని లక్ష్యం. నియంత్రణ సంస్థ కొత్త పోర్టులను అభివృద్ధి చేయడం, షెడ్యూల్డ్ పోర్టులను నియంత్రించడం, ఫిర్యాదులను పరిష్కరించడం మరియు మేజర్ మరియు నాన్–మేజర్ పోర్ట్‌ల మధ్య వివాదాలను పరిష్కరించడం వంటి బాధ్యతలను కలిగి ఉంటుంది. ఇంకా బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్ మయన్మార్‌లతో కనెక్టివిటీని పెంపొందించడం ద్వారా వాటర్‌వేస్ కనెక్టివిటీ ట్రాన్స్‌పోర్ట్ గ్రిడ్‌ను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

**నావికులిదే ప్రధాన పాత్ర:**

సముద్రయానంలో నావికుల పాత్ర కీలకమైంది. నావికుడు అంటే ఏ రకమైన సముద్ర ఓడలోనైనా సేవ చేయడానికి నియమించబడిన వ్యక్తి. తాజా అంచనాల ప్రకారం భారతీయ నావికుల సంఖ్య మొత్తం 2,50,000గా ఉంది. నావికులను సరఫరా చేసే దేశాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉంది. చైనా, ఫిలిప్పీన్స్ మొదటి రెండు స్థానాలలో ఉన్నాయి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ గణాంకాల ప్రకారం భారతదేశం దాదాపు 10% ప్రపంచ నావికులను అందిస్తుంది. 2013 మరియు 2017 మధ్య నాలుగు సంవత్సరాలలో భారతీయ నావికులకు షిప్‌బోర్డ్ ఉద్యోగాలలో 42.3% వృద్ధి కనిపించింది. గత దశాబ్దంలో భారతీయ నావికుల సంఖ్య 270 శాతం గణనీయమైన వృద్ధి రేటును చవిచూసింది.

**కఠినమైన భద్రతా సవాళ్లు:**

సముద్ర మార్గం భద్రతా సవాళ్లను కలిగి ఉంటుంది. ఆయుధాలు పేలుడు పదార్థాల స్మగ్లింగ్‌తో సహా ఉగ్రవాద కార్యకలాపాలకు సముద్ర మార్గం అనుకూలం కావడంతో తిరుగుబాటు గ్రూపులు సముద్రతీర ప్రాంతాలను చట్టవిరుద్ధ కార్యకలాపాల కోసం ఉపయోగించుకోవచ్చు. భారతదేశానికి సముద్ర సరిహద్దు వివాదాలు ఉన్నాయి. సర్ క్రీక్ ప్రాంతంపై పాకిస్తాన్‌తోను, సముద్ర సరిహద్దుపై బంగ్లాదేశ్‌తో దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయి. ప్రాదేశిక జలాల భద్రతను నిర్ధారించేటప్పుడు ఈ వివాదాలను నిర్వహించడం పరిష్కరించడం ఒక క్లిష్టమైన సవాలు. నివేదించబడని మరియు నియంత్రణ లేని ఫిషింగ్ దేశ సముద్ర భద్రత ఆర్థిక ప్రయోజనాలకు ముప్పు కలిగిస్తుంది. మన జలాల్లో అక్రమ చేపలు పట్టే కార్యకలాపాలలో నిమగ్నమైన విదేశీ నౌకలు సముద్ర వనరులను క్షీణింపజేస్తాయి. స్థానిక మత్స్యకారుల జీవనోపాధిపై ప్రభావం చూపుతాయి.సముద్ర అమలు సామర్థ్యాలను దెబ్బతీస్తాయి. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా నౌకాశ్రయాలు సముద్ర మౌలిక సదుపాయాలను భద్రపరచడం భారతదేశ మొత్తం భద్రతకు కీలకం. మాదకద్రవ్యాలు, ఆయుధాలు ఇతర నిషిద్ధ వస్తువులను స్మగ్లింగ్ చేయడానికి సముద్ర మార్గం అక్రమంగా ఉపయోగించబడుతోంది. మానవ అక్రమ రవాణా సముద్ర మార్గాల ద్వారా అక్రమ వలసదారుల తరలింపు అదనపు సవాళ్లను కలిగిస్తుంది. భారతదేశ కోస్ట్ గార్డ్ మరియు సముద్ర భద్రతా ఏజెన్సీలు ఈ సమస్యలు రాకుండా దేశాన్ని కాపాడుతున్నారు. నావికా రంగంలో డిజిటల్ టెక్నాలజీలపై పెరుగుతున్న ఆధారపడటం సైబర్ బెదిరింపులకు లోనయ్యేలా చేస్తుంది. సైబర్ సెక్యూరిటీ సవాళ్లలో కీలకమైనవి కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు. ఇవి దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి. సముద్ర పర్యావరణాన్ని పరిరక్షించడం సముద్ర భద్రతలో కీలకమైన అంశం. చమురు చిందటం అక్రమంగా డంపింగ్ చేయడం ఇతర పర్యావరణ నేరాలు సముద్ర పర్యావరణ వ్యవస్థలకు ఇబ్బంది కలిగించే అంశాలు. వీటిని ఎదుర్కోవడానికి సమర్థవంతమైన నిఘా మరియు ప్రతిస్పందన సామర్థ్యాలు అవసరం.

**జనక మోహన రావు దుంగ**
అధ్యాపకుడు, శ్రీకాకుళం,
ఆంధ్రప్రదేశ్, 8247045230



# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

పదేళ్ల తరువాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తెలంగాణలో ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. నేతన్నల బతుకులు ఆగం అయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డర్లు ఆపేసిందని మండిపడ్డారు. గతంలో మాదిరిగా నేతన్నలకు చేతినిండా ఆర్డర్లు వేంటనే ఇవ్వాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండిరగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అవసరం అయితే మరింత సాయం చేయాలని సూచించారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్దతతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరమని, వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ అన్నారు. ఈ పదేండ్లలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొందని ఆయన పేర్కొన్నారు. నేతన్నలకు ఆర్డర్లు ఆపడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండిరగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలి. అవసరమైతే మరింత సాయం చేసి ఆదుకోవాలన్నారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరం. వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు పండుగలా కళకళలాడిన చేనేతరంగం.. మీ కాంగ్రెస్ రాగానే మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో మునిగిపోయిందో.. మళ్లీ కాంగ్రెస్ వచ్చి నాగులునెలలు గడవకముందే అదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటోంది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్ష పూరిత వైఖరి వల్ల గత నాలుగు నెలలుగా నేతన్నలు చేనేత పనులకు దూరం అవడంతో పాటు, పవర్ లూమ్స్ పూర్తిగా బంద్ అయ్యాయి. చేనేత కార్మికులు, పవర్ లూమ్ ఆసాములతోపాటు కార్మికులు రోడ్డున పడటంతో.. పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ముందు చూపు లేకపోవడం వల్ల వేలాది మంది నేతన్నలు, పవర్ లూమ్ కార్మికులు, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నా మీ ప్రభుత్వానికి కనీస కనికరం లేదు. తమకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక లోకం.. ప్రతినిత్యం దీక్షలు, ధర్నాలు, నిరసనలతో.. ఏదో ఒక రూపంలో తమ ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ మీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం అత్యంత దారుణమైన విషయం. ఆదుకోవాల్సిన అధికార పార్టీ నేతలే కార్మికులను అవమానించేలా మాట్లాడటం.. వారి మనోస్థయిర్యాన్ని మరింత దెబ్బతీస్తోంది. ఇటీవల కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం ప్రతి కార్మికుని గుండెను గాయపరిచింది. ఈ క్రమంలోనే ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తడుక శ్రీనివాస్ అనే నేత కార్మికుడు ఉరి వేసుకుని తనువు చాలించాడు. ఇది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యగానే నేతన్నలు భావిస్తున్నారు. నేతన్నలపైనా కాంగ్రెస్ కున్న చిన్న చూపు ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది.కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చిన మీకు ఒక్కసారి గతం గురించి వివరించే ప్రయత్నం చేస్తున్నాను. సరిగ్గా ఇవే పరిస్థితులు సమైక్య రాష్ట్రంలో నెలకొని ఉండేవి. తెలంగాణ సాధించాక పాలనా పగ్గాలు చేపట్టిన కేసిఆర్ గారు తెలంగాణలో నేతన్నలను, వస్త్ర పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. చిక్కిశల్యమైన ఈ పరిశ్రమను ఆదుకోవడానికి స్వయంగా వస్త్ర పరిశ్రమ పెద్దలను పిలిపించి ఒక రోజంతా అధికారులతో కలిసి అప్పటి సీఎం కేసిఆర్ గారు సమీక్ష నిర్వహించారు. నేతన్నల వేతనాలను, కూలీలను రెట్టింపు అయ్యేలా, ప్రతి కార్మికుడు నెలకు 15 నుంచి 20 వేలు సంపాదించుకుని గౌరవప్రదంగా జీవించేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. అనేక వినూత్నమైన సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారు. చేనేత మిత్రా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలు ప్రారంభించాము. వీటి కోసం భారీ ఎత్తున గత 60 ఏండ్లలో ఎప్పుడు లేనంత బ్జడెట్ కేటాయించాము. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా అయ్యే, రాజీవ్ విద్యా మిషన్, సర్వశిక్ష అభియాన్ కార్యక్రమాల ఆర్డర్లను రాష్ట్రంలోని నేతన్నలకు ఇచ్చి, చేతి నిండా పని కల్పించింది నాటి ప్రభుత్వం. దీంతో అప్పటిదాకా ఉపాధి లేక అల్లాడిన కార్మికులకు పని లభించింది. సంప్రదాయంగా వస్తున్న వృత్తిని కొనసాగిస్తూనే పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా వారిని తీర్చిదిద్దేందుకు కూడా ప్రభుత్వం తోడ్పాటునందించింది. మగ్గాల ఆధునీకీకరణ, రుణాల మాఫీ, మార్కెట్ తో అనుసంధానం వంటి అల్ రౌండ్ అప్రోచ్ తో ముందుకు సాగింది. వీటన్నింటి వలన కార్మికులకు ఉరట లభించడంతో, వీరికి మరింత పని కల్పించడంతో పాటు, కడుపునిండా అన్నం పెట్టేలా బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన బతుకమ్మ చీరల పథకం ప్రారంభించింది. బతుకమ్మ చీరల ఆర్డర్లు కూడా అందించడంతో.. కార్మికులకు చేతి నిండా పని దొరికింది. దీంతోపాటు.. రంజాన్, క్రిస్మస్ కానుకల్లో ఇచ్చే వస్త్రాల ఆర్డర్లు కూడా వారికి ఇవ్వడంతో కార్మికులకు మరింత ఉపాధి పెరిగింది. ఇలా ఏడాదికి దాదాపు ఎనిమిది నెలల వరకూ వరుస ఆర్డర్లు అందడంతో.. సాంచాల పరిశ్రమలో సంతోషం వెల్లివిరిసింది. పవర్ లూమ్ లను ఆధునీకరించుకునేందుకు సబ్సిడీపై రుణాలు కూడా ఇవ్వడంతో వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన జీవితాల్లో కొత్త వెలుగులు నింపినట్టయింది. నేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ఆ మహాయజ్ఞం ఎన్నో గొప్ప ఫలితాలను ఇచ్చింది. తెలంగాణలో వస్త్రపరిశ్రమ విస్తరించి ఉన్న వివిధ ప్రాంతాలతోపాటు.. కాంగ్రెస్ తోపాటు గత ప్రభుత్వాల పాలనలో ఒకప్పుడు ఉరిశాలగా ఉన్న సిరిసిల్ల కొత్త కాంతులతో వెలుగులీనింది. వీటికి తోడు నేతన్నకుభీమా అమలుచేయడంతో కార్మికుల కుటుంబాలకు ధీమా లభించింది. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో కార్మికలోకంలో కొనుగోలు శక్తి కూడా పెరిగింది.. ఓవైపు కార్మికుల సంక్షేమం, మరోవైపు సమగ్ర అభివృద్ధితో వారి జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. పవర్ లూమ్ కార్మికులు అధికంగా ఉండే? కరీంనగర్, సిరిసిల్లతోపాటు.. వరంగల్, ఇతర ప్రాంతాల్లోని కార్మికులకు కూడా బీఆర్ఎస్ హయాంలో కోట్ల విలువైన ఆర్డర్లు ఇవ్వడంతో.. వస్త్ర పరిశ్రమకున్న అన్ని సమస్యలు తొలగిపోయాయి. మళ్లీ కాంగ్రెస్ రాగానే చిమ్మ చీకట్లు అలుముకుంటున్నాయి.. పరిశ్రమను దెబ్బతీయడం తో పాటు.. కార్మికుల జీవితాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తున్న మీ కాంగ్రెస్ సర్కారు వెంటనే తన తీరు మార్చుకోవాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన కార్యక్రమాలను భేషజాలకు వెళ్లకుండా కొనసాగించాలి. మాప్రభుత్వం ఉన్నప్పుడు నెల నెలకు కార్మికుల ఖాతాల్లో నేరుగా సూమారు 3000 రూపాయాల వరకు పడేవి. ఈ ప్రభుత్వం వచ్చాకా చేనేత మిత్రా కార్యక్రమం అగిపోయింది. మూలన పడిన సాంచాలను తిరిగి తెరిపించడానికి.. పరిశ్రమకు రావాల్సిన రూ.270 కోట్లు బకాయిలను కూడా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. మరోవైపు సొంత రాష్ట్రంలోని కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ పెద్దలు కమిషన్లకు కక్కుర్తి పడి.. తమిళనాడుకు, సూరత్ కు ఆర్డర్లు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. రైతాంగ సంక్షోభాన్ని చూసినట్టు నేతన్నల సంక్షోభాన్ని కూడా రాజకీయ కోణంలో కాకుండా.. పేద బడుగు, బలహీన వర్గాలైన నేతన్నల కోణంలో ఆలోచించి వెంటనే పరిష్కరించాలని రాష్ట్రంలోని నేత కార్మికుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్టు వెల్లడించారు.

## జిల్లాలో సైబర్ నేరాలపై ఉక్కుపాదం

**వికారాబాద్ జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి.**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** పోలీస్ స్టేషన్ల వారిగా నియమించిన సైబర్ వారియర్స్ తో జిల్లా ఎస్పీ ఈ రోజు సమావేశం అయి జిల్లా లో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నారు తీరు, నమోదు అయిన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంట్, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకుంటున్న చర్యల పై జిల్లా ఎస్పీగారు సైబర్ వారియర్స్ తో సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సైబర్ నేరాల పై పిర్యాదు చేసేందుకు, బాధితులు తమ కేసులకు సంబందించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు అనువుగా సైబర్ వారియర్స్ కు నూతన మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డ్ ను ఎస్పీ సైబర్ వారియర్స్ కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కాలానుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ వారియర్స్ తమ పోలీస్ స్టేషన్ ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. సైబర్ నేరాలకు గురైన బాధితుల నుండి పిర్యాదు అందిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, సైబర్ వారియర్స్ ఎప్పటికప్పుడు సైబర్ నేరాలపైనా కొత్త విషయాలను నేర్చుకోవాలి, సైబర్ నేరాల పైన వచ్చిన పిర్యాదులలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దు, సైబర్ వారియర్లు సైబర్ నేరాలకు సంబంచిందిన అన్నీ విషయాల పట్ల అవగాహన కల్గి జిల్లా లో సైబర్ నేరగాళ్ల అటకట్టించాలని, జిల్లాలో జరుగుతున్నా సైబర్ నేరాలకు సంబందించిన రికార్డ్స్ లను ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని ప్రజలలో అవగాహన కల్పించాలి అని ఎస్పీ తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ %ఖ%.రవీందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా సైబర్ సెక్యూరిటి బ్యూరో డిఎస్పి ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రఘురామ్, రాధికా, సైబర్ వారియర్స్, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వివాహానికి హాజరైన రాజేష్ నాయక్



**మహేశ్వరం, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)** మేడ్చల్ రాజ్ బొల్లారం తండాకు చెందిన మాలో త్ దేవి రవీందర్ కుమార్తె నవీన - మహేందర్ వివాహానికి గురువారం మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ప్రధాన రహదారి పై ఓం శివ సాయి ఫంక్షన్ హాల్ లో అంగరంగవైభవంగా వివాహవేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ బంజారా మిషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ నాయక్ కుటుంబ సభ్యులతో, సంగమేశ్వర్ గుప్త, బంజారా సింగర్ అలీ నాయక్, బంజారా హీరో అరుణ్ కుమార్ కార్యకర్తలు స్థానికనాయకులతో కలిసి స్నేహ బంధువుల, మిత్రులతో హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## అభినందనలు తెలిపిన చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి



**మహేశ్వరం, మార్చి 4 (నినాదం న్యూస్):** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సింగల్ విండో ఛైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి బృందం కర్నాల్ జిల్లాలో హర్యానా ముఖ్య మంత్రి నాయబ్ సింగ్ సైనీ ని కలిసి ఇటీ వల్ల తరచుగా దక్షిణది రాష్ట్రాల యువత ఉపాది, వ్యాపార నిమ్మితం హర్యానా లో నివాసము ఉన్న వారికి అక్కడ సంఘ విద్రోహ శక్తుల వేదింపులతో రక్షణ లేకుం డా పోతోందని హరియాణ ముఖ్య మంత్రి నాయబ్ సింగ్ సైనిని కర్నాల్ జిల్లా కేంద్రంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించి వారి సమస్యను వివరిం చారు. హైద్రాబాద్ వాసులకు వివిధ ప్రాంతంలో జరిగిన అక్రమ కెసులపై అన్యాయం గా హర్యానా పోలీసులతో జరిగిన వేదింపులతో జైలు జీవితం గడుపు తున్న హైదరాబాద్ వాసులకు న్యాయము చేయాలని వినతి పత్రాన్ని అందిం చడం జరిగినది. కోలన్ శంకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ, కార్యక్రమంలో పి కృష్ణ , సతీష్ , సునీల్ ఇతరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ

**75 రోజులు పాటు నిరంతరంగా పంపిణి**




**సత్తుపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్) :** కొత్తగుడెం ఏరియా జనరల్ మేనేజర్ యం.శాలేం రాజు ఆదేశాల మేరకు కిష్టారం ఓ.సి నందు గురువారం నాడు ఓ.సి పీ.ఓ యం.వి.నరసింహరావు ఉద్యోగులకు మజ్జిగ పాకెట్స్ పంపిణీ చేయడమైనది. ఈ సందర్భంగా నరసింహరావు మాట్లాడుతూ ఉద్యోగులకు మజ్జిగ పాకెట్స్ 75 రోజులు పాటు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమ విషయంలో ఎటువంటి దేశజాలకు పోకుండా ఉద్యోగుల సంక్షేమం కొరకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. అదే విధంగా ఉద్యోగులు కూడా రక్షణతో కూడిన ఉత్పత్తి తీసి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టారం పీ.ఓ యం.జి.నరసింహా రావు, కాలర్ మేనేజర్ రామకృష్ణ, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ, సంక్షేమాదికారి విజయసందేశ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్**
- **పోలింగ్ సిబ్బంది కి పక్కాగా శిక్షణ అందించాలి**
- **ప్రభుత్వ డిగ్రీ కళాశాల పి ఓ , ఏపిఓ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**





**మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 4( నినాదం న్యూస్):** ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పరిస్థితి రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు పి ఓ ,ఏ పి ఓ ప్రిసైడింగ్ (పి. ఓ),అసిస్టెంట్ ప్రిసైడింగ్ (ఏ.పి.ఓ)లకు ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి కొనసాగుతున్న శిక్షణ విధానాన్ని పరిశీలించారు. ఎన్నికలు నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఇట్టి శిక్షణ అధికారులకు అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందు ఎన్నికల సిబ్బందికి ఎలాంటి సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, తొలి సారి శిక్షణ పొందుతున్న సిబ్బంది జాగ్రత్తగా నేర్చుకోవాలన్నారు.

ఎన్నికల శిక్షణ లో భాగంగా తొలి విడత శిక్షణ ఇప్పటికే అందజేయడం జరిగిందని, మొదటి దఫా శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, ఎన్నిక నిర్వహణ విధానం లో భాగం గా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వి.వి.ప్యాట్ ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేయడం జరిగిందని, శిక్షణ పొందు అధికారులు అట్టి ఓటు వినియోగానికి వీలుగా ఇక్కడే ఫెలిటిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సి సి కెమెరా లు అమర్చడం జరిగిందని, సూచించారు. మొదటి విడత శిక్షణ లో భాగం గా 488 మంది పి. ఓ లు, ఏ.పి. ఓ.లు శిక్షణ పొందినట్లు అధికారులు వెల్లడిస్తు రెండో విడత శిక్షణ ఈనెల 06 తేదీన శిక్షణ కొనగనున్నట్లు తెలిపారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో అదనపు ఎన్నికల అధికారి జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు,%ంజవవజా% నోడల్ అధికారి రాజిరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో తూప్రాన్ జై చంద్రారెడ్డి, తాసిల్దార్లు మెదక్ శ్రీనివాస్ , పాపన్నపేట లక్ష్మణ్ బాబు, హవేలీ ఘనపూర్ నారాయణ , రామాయంపేట రజని , నిజాంపేట్ సురేష్ మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట రామమ్మకు నివాళులర్పించిన నేతలు





**కారేపల్లి, ఏప్రిల్ 4, (నినాదం న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిపూడి నర్సయ్య మాతృమూర్తి వెంకట రామమ్మ(90) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం దశదిన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు హాజరై మృతురాలు చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమా శంకర్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, బానోతు రాం మ్మూర్తి నాయక్, బానోత్ దేవులా నాయక్, అజ్మీర వీరన్న, మండే పూడి వెంకటయ్య, మండేపూడి నాగయ్య, కొల్లి కోటేశ్వం రావు, గేట్ కారేపల్లి మాజీ ఉపసర్పంచ్ వల్లభనేని చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు సాయిని తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి ఎంపీ పదవి ఏమైనా పునరావాస కేంద్రమా?

- **కరీంనగర్ ను స్మార్ట్ సిటీ చేశాను తిరుమల తిరుపతి దేవస్థానం తెచ్చాను**
- **అభివృద్ధి చేసేవాడిని ప్రజా సమస్యలపై గళమెత్తే వాడిని నేనే**
- **ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలి**
- **బండి సంజయ్ ఐదేళ్లలో ఏం చేయలేదు**
- **కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**




**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్ ):** అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైతే మళ్లీ ఎంపీ పదవి ఏమైనా బండి సంజయ్ కి పునరావాస కేంద్రమా అని రాజకీయాల్లో గెలుపోటములు సహజమని ప్రజలకు ఏం చేశామన్నదే ముఖ్యమని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.కరీంనగర్ 59 వ డివిజన్ కార్పొరేటర్ గందే మాధవి-మహేష్ గారి నివాసంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మేయర్ సునీల్ రావు తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, మూడు లక్షల జనాభా ఉన్న కరీంనగర్ ను స్మార్ట్ సిటీ చేసి వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ లో 50 కోట్ల వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. కరీంనగర్ ఎంపీగా ఐదేళ్లలో బండి సంజయ్ బడి తేలేదు గుడి తేలేదని అన్నారు. కరీంనగర్ కు మంజూరైన ట్రిబుల్ ఐటీ బండి సంజయ్ అసమర్థత కారణంగా ఇతర రాష్ట్రాలకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం తరలించిందన్నారు.ఐదేళ్లలో ఊరు ముఖం చూడని బండి సంజయ్ కి ఇప్పుడు ప్రజలు గుర్తుకు వస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను బండి సంజయ్ తెచ్చినట్లు ప్రగల్బాలు పలకడం భావ్యం కాదన్నారు.కరీంనగర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎంపీ అభ్యర్థి ని ప్రకటించలేదని బీజేపీ కాంగ్రెస్ మళ్ళీ ఒక్కటవుతున్నాయని అన్నారు.బీజేపీ కాంగ్రెస్ లు ఈసారి ఎన్ని కుట్రలు చేసిన కూడా కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గా నేను ఘనవిజయం సాధిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందే మాధవి,మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### వరి వేస్తే ఉరే గతి అంటూ రైతులను

## అరిగోస పెట్టింది వాస్తవం కాదా?

**సీఆర్ మీ తీరు మనిషిని చంపేసి ఆ ఫొటోకు దండం పెట్టినట్లుంది**

- **మీ హయాంలో పంట నష్టపోయి, వడ్లు కొనే దిక్కులేక ప్రాణాలు వదిలితే పట్టించుకున్నారా?**
- **10 ఏళ్లలో 60 లక్షల ఎకరాల్లో పంట నష్టమైతే ఎంత మందికి సాయం చేశారు**
- **11 వేల మంది రైతులు మీ పాలనలో బలవన్మరణాల పాలైతే కనీసం పరామర్శించారా?**
- **ఫసల్ బీమాను పాతరేసి సమగ్ర పంటల బీమాను అమలు చేయకుండా రైతును ముంచింది నిజం కాదా?**
- **మళ్లీ ఏ ముఖం పెట్టుకుని నష్టపోయిన పంటలను పరిశీలించడానికి వస్తున్నారు**
- **సిగ్గు లేకుండా పరామర్శకు వస్తున్నారా?**
- **కేసీఆర్ తీరుపై నిప్పులు చెరిగిన బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్ ):** అకాల వర్షాలవల్ల పంట నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రేపు(శుక్రవారం) వస్తుండటం శుభ పరిణామం. అయితే కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులు అకాల వర్షాలు, ప్రక్రుతి వైపరీత్యాలతో దాదాపు 30 లక్షల ఎకరాల్లో తీవ్రంగా పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. కానీ ఏనాడూ రైతులను ఆదుకోని కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికలొస్తుండటంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు వస్తుండటాన్ని ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలి. కేసీఆర్ తీరును చూస్తుంటే మనిషిని తానే చంపేసి తానే చనిపోయిన మనిషి ఫొటోకే దండేసి దండం పెట్టినట్లుగా ఉంది. కరీంనగర్ జిల్లాకు వస్తున్న కేసీఆర్ ను నేనడుగుతున్నా మీ హయాంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఏనాడైనా ఆదుకున్నారా పోయినేడాది మార్చిలో చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం లక్ష్మీపూర్ వచ్చిన కేసీఆర్ వారం రోజుల్లో నష్టపోయిన రైతులందరికీ వారం రోజుల్లో ఎకరానికి 10 వేలు ఇస్తానని ప్రకటన చేసింది నిజం కాదా నెలలు గడిచినా అత్యధిక సంఖ్యలో రైతులకు నయాపైసా సాయం అందించని మాట వాస్తవం కాదా. పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్రం ఫసల్ బీమా యోజన పథకాన్ని పాతరేసి రైతులకు ద్రోహం చేసింది కేసీఆర్ కాదా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పింది కేసీఆర్ కాదా? పంట నష్టపోయి అప్పులు పుట్టక కొందరు, వడ్లు కొనే నాధుడు లేక వడ్ల కుప్పలపైనే రైతులు గుండెలు పగిలి చనిపోతుంటే కనీసం పరామర్శించని కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని పంట పొలాలను సందర్శిస్తున్నారో కేసీఆర్ సమాధానం చెప్పాలి. కేసీఆర్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులన్నీ రైతులకు సాగు నీరందించకపోగా కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారింది నిజం కాదా లక్షా 30 వేల కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం కమీషన్లకే తప్ప రైతుల కన్నీళ్లు తుడచలేకపోయిన మాట వాస్తవం కాదా,10 ఏళ్లపాటు రైతులను పట్టించుకుని కేసీఆర్ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతాంగాన్ని కోరేదొక్కంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందే. పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులను బీఆర్ఎస్ పార్టీ అరిగోస పెడితే అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు 15 వేలిస్తాం వ్యవసాయ కూలీలకు 12 వేలిస్తాం వడ్లకు క్వింటాలుకు 5 వందల రూపాయల చొప్పున బోనస్ ఇస్తాం. తాలు, తరుగు, తేమతో పనిలేకుండా వడ్లన్నీ మేమే కొంటం.. సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకొస్తం. రైతు కమిషన్ ను ఏర్పాటు చేస్తాం"అని హామీలిచ్చి అమలు చేయకుండా చేతులెత్తేసి మోసం చేసిన దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు మళ్లీ మొసలి కన్నీరు కార్చేందుకు, దొంగ హామీలిచ్చేందుకు సిద్ధమైనయ్. ఆ రెండు పార్టీలకు తగిన బుద్ది చెప్పాలని కోరుతున్నాం.

**ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారం కోసం**

## కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9281103685**

**అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ( రెవెన్యూ**




**మెదక్ ప్రతినిధి ఏప్రిల్ 4 ( నినాదం న్యూస్):** జిల్లాలోని రైతాంగానికి తెలియజేయునది ఏమనగా జిల్లాలోని వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు మెదక్ జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 410 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం అయినది. ఐకేపీ గ్రామ సంఘాల ద్వారా 108, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 279, డిసిఎంఎస్ ద్వారా 13 మరియు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా 10 మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ద్వారా ప్రతీ రైతు పండించే వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయటానికి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇప్పటికే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశాం, రెండు నుండి మూడు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంటాయి. రైతుల వరి ధాన్యాన్ని ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చి కనీస మద్దతు ధర పొందాలని జిల్లా యంత్రాంగం తరుపున విజ్ఞప్తి చేయటం అయినది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూర్పార పట్టే యంత్రాలు అన్ని సిద్ధంగా ఉంచటం అయినది దీనిని రైతులు సద్వినియోగం చేసుకోగలరు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్ మరియు అన్ని వసతులు ఏర్పాట్లు పూర్తి చేశాము. కావున రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ దళారులను, మధ్యవర్తులని నమ్మి మోసపోవద్దని తెలియజేస్తూ కనీస మద్దతు ధరకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలియజేయటం అయినది. జిల్లాలో రైతుల మరియు కొనుగోలు కేంద్రాల వారి సమస్యల పరిష్కారం కోసం మెదక్ జిల్లా కలెక్టరేట్ నందు కంట్రోల్ రూం ఏర్పాటు చేయటం అయినది. కంట్రోల్ రూం నెంబర్:9281103685 ఈ అవకాశాన్ని జిల్లా రైతులు మరియు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వినియోగించుకొని మీ సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందగలరని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు (రెవెన్యూ) గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

**సత్తుపల్లిలో జిల్లా రవాణా శాఖ**

## అధికారిణి తనిఖీ..

**ఏజెంట్ల వ్యవస్థను సమూలంగా నిర్మూలిస్తాం**



**సత్తుపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)** సత్తుపల్లి రవాణా శాఖ కార్యాలయాన్ని గురువారం జిల్లా రవాణా శాఖ అధికారి సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ దరఖాస్తు దారులను మాత్రమే లోనికి అనుమతిస్తు న్నామని తెలిపారు. గతం లో ఏజెంట్లపై నమోదైన కేసులను దర్యాప్తు చేయాలని సత్తుపల్లి అధికా రులకు సూచించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వాహన దారు లకి రిజిస్ట్రేషన్, వాహన బదిలీ, రెన్యువల్ తదితర విషయాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ముత్తగూడెం చెక్ పోస్ట్ లో ఒక్క అధికారిణి మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని, మరో అధికారిని నియమించాలని ఉన్నతాధికారులకు నివేదికలు అందించామన్నారు. ఏజెంట్ వ్యవస్థ ను సమూలంగా నిర్మూలిస్తామని తెలిపారు. వాహనదారులు ఏజెంట్లను ఆశ్రయించి నష్టపోవద్దని సూచించారు.

## పేదింటి పెళ్లికి పుస్తె మెట్టెల అందజేత



**భీమదేవరపల్లి ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** ప్రముఖ సామాజిక సేవకురాలు, కర్ణకంటి మంజుల రెడ్డి పేద కుటుంబాలకు తనవంతు సహకారం అందిస్తూనే ఉన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో పేద కుటుంబానికి చెందిన కరెల్లి కోమల,సాయిలు దంపతుల రెండవ కుమార్తె రమ్య పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేసారు.గత కొన్ని సంవత్సరాల క్రితం సాయిలు చనిపోగా కోమల గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది.ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుమార్తె రమ్య వివాహం చేయాలని నిశ్చయించింది.పేదింటి ఆడబిడ్డ పెళ్లి విషయం తెలుసుకున్న కర్ణకంటి మంజుల రెడ్డి తనవంతు సహకారం అందించాలని సంకల్పించారు. పెళ్లి కూతురు ఇంటికి యూవజన నాయకులు గజ్జల సురేష్ చేత పుస్తె మెట్టెలు, నూతన వస్త్రాలు పంపించారు.ఈ సందర్భంగా వధువు తల్లి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదరి రవీందర్, చిదురాల స్వరూప,ఎదులాపురం తిరుపతి,గుడి కందుల రాజు పాల్గొన్నారు

# ధర్మ యుద్ధంలో రామ రాజ్యం గెలుస్తుంది...

- వచ్చేది మోడీ ప్రభుత్వమే
- సంఖ్య కాదు గెలుపు పైనే చర్చ
- తెలంగాణలో అభివృద్ధి శూన్యం
- తాండ్ర వినోద రావు

**సత్తుపల్లి ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బి.జె.పి పార్టీని గెలిపించాలని ఖమ్మం పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద రావు అభ్యర్థించారు. సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ కార్యకర్తల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినోదరావు మాట్లాడుతూ రామరాజ్య స్థాపన కోసం నరేంద్ర మోడీని భారత దేశ ప్రధాని గా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ నాయకత్వంలో ప్రభుత్వ ఏర్పాటు ఖాయమని అన్నారు. మరోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రజలు ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో బి.జె.పి పార్టీ ని ఎలాగూ గెలిపిస్తారని, గెలుపోటాల మీద చర్చించడం లేదని కేవలం బి.జె.పి కి ఎన్ని స్థానాలు వస్తాయో వాటి మీద మాత్రమే చర్చ జరుగుతుందని అన్నారు. దేశ ప్రజలు పార్టీలతో సంబంధం లేకుండా బి.జె.పి ని గెలిపించాలని ఎప్పుడో నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం అని, ఇక్కడ ప్రజా ప్రతినిధుల చేతగానితనం వల్లే కేంద్రం నుంచి నిధులు తేలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి బడుగు, బలహీన, గిరిజన వర్గాలకు అనేక పథకాలు అమలవుతున్నాయని అవి తెలంగాణ రాష్ట్రంలో అమలు కాకపోవటం ఇక్కడ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం భద్రాచల రాముని గుడిని కూడా అభివృద్ధి చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర టూరిజం సంస్థతో అయోధ్య నుండి భద్రాచలం వరకు కారిడార్ ఏర్పాటు చేసే ఆలోచనతో ఉన్నామని, అయోధ్య నుండి భద్రాచలం వరకు ఎన్నో దేవాలయాలు ఉన్నాయని ఈ టూరిజంతో



ప్రజలు ఆ దేవాలయాలు సందర్శించే అవకాశం కలుగుతుందని తెలిపారు. భద్రాచలం నుండి కొవ్వూరు కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ గడిచిన 10 సంవత్సరాల కాలంలో చాలా బలపడిందని, అదే పట్టుదలతో కార్యకర్తలు బి.జె.పి ని గెలిపించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు యల్లా సత్యనారాయణ, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీకాంత్, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, సత్తుపల్లి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాసరావు, మట్టా ప్రసాద్, పరసా రాంబాబు, బి.జె.పి సత్తుపల్లి నియోజకవర్గ మండల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణిలో పని వేళల్లు మార్పు చేయాలి

### అత్యధిక ఉష్ణోగ్రత నుంచి కార్మికులను కాపాడండి

### ఐ ఎన్ టి సి డిమాండ్



**మణుగూరు ఏప్రిల్ 4 ( నినాదం న్యూస్) :** సింగరేణి కాలరీస్ లో మార్పు చేయాలని అధిక ఉష్ణోగ్రతల నుంచి కార్మికులను కాపాడి సమస్త పురోభివృద్ధికి తోడ్పాటుఅందించాలని కోరుతూ, గురువారం మణుగూరు సింగరేణి కాలరీస్ ఏరియా యాజమాన్యానికి వినతి పత్రం అందజేసిన ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి నేతలు ఎస్ ఓ టు జి ఎం శ్యామసుందరికి వినతి పత్రం అందించారు. అధిక ఉష్ణోగ్రత నుంచి కార్మికులను కాపాడి పనివేళలను మార్పు చేసి కార్మికులను కాపాడాలని వారు వినతిపత్రం ద్వారా కోరారు. కార్మికులు బాగుంటేనే ఏ సంస్థ అయినా కరకరలాడుతుందని దీనిని దృష్టిలో ఉంచుకొని అధిక ఉష్ణోగ్రత నుంచి కార్మికులను కాపాడుతూ ఓసి టు ఓసి ఫోర్ గనుల్లో ఉష్ణోగ్రత అధికంగా ఉంటుందని వెంటనే పని వేళలను మార్పు చేయాలని వినతిపత్రంలో కోరారు. సమస్త ఉత్పత్తి లక్ష్యాలను సాధించిన సందర్భంగా ప్రతి కార్మికుడికి జ్ఞాపిక స్వీట్ ప్యాకెట్ను ప్రతి కార్మికులకు అందజేయాలని వారు కోరారు. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం వేసవికాలం రాకముందే అధిక ఉష్ణోగ్రతను నమోదు అవుతున్నాయని, దీనికి తోడు భారీ యంత్రాలు కూడా మరింత వేడికి మరమ్మతులకు గురి అయ్యే అవకాశం ఉన్నట్లు వారు వినతిపత్రం ద్వారా తెలియజేశారు. అలాగే అధిక ఉష్ణోగ్రత కారణంగా ఓసి గనుల్లో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అగ్ని ప్రమాదాల నివారణ ముందస్తు చర్యలు చేపట్టాలని వినతిపత్రం ద్వారా కోరారు. అలాగే 2024 వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనలో రక్షణతో కూడిన ఉత్పత్తికి సింగరేణి పురోగతికి ఐఎన్టీయూసీ ఎప్పుడు స్నేహాన్ని అందిస్తుందని వారు విన్నయించారు. అలాగే కార్మికుల విశ్రాంతి గృహాల్లో కూలర్లు ఫ్యాన్లు మజ్జిగ ప్యాకెట్లు సకాలంలో అందించాలని వినతిపత్రం ద్వారా కోరారు వినతిపత్రం ద్వారా కోరిన వారిలో గట్టయ్య యాదవ్ ఎండి షాబుద్దీన్ నాయుడు కర్ణాకర్ జీవి సురేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## 9న ఆర్‌సీఎం నూతన బిషప్ సగిలి. ప్రకాష్ బాధ్యతలు స్వీకరణ.

### హాజరుకానున్న వివిధ రాష్ట్రాల పీఠాధిపతులు.



**ఖమ్మం, ఏప్రిల్ 4,(నినాదం న్యూస్):** ఆర్.సి.యం ఖమ్మం పీఠం నూతన బిషప్‌గా సగిలి ప్రకాష్ బాధ్యతల స్వీకరణ మహోత్సవం ఈ నెల 9న జరుగుతుంది. జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ చే నియమితులైన ప్రకాష్ బాధ్యతల స్వీకరణ వేడుక ఖమ్మం కరుణగిరి కేథడ్రల్ చర్చ్ ప్రాంగణంలో జరగనుండగా ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల పీఠాధిపతులు అతిథులుగా హాజరుకానున్నారు. హైదరాబాద్ ఆర్చ్ బిషప్ ఆంథోనీ, కడప బిషప్ డాక్టర్ గాలి బాలి, ఖమ్మం ప్రస్తుత ఇంచార్జీ బిషప్ డాక్టర్ ఉడుముల బాల అతిథులుగా హాజరై ఈ వేడుకను నిర్వహిస్తారు. వరంగల్ పీఠంలో మత గురువుగా పలు సంవత్సరాలు ఆధ్యాత్మిక సేవలు అందించిన సగిలి ప్రకాష్ ప్రస్తుతం తిరుపతి పీఠంలో మత గురువుగా బాధ్యతలు నిర్వహిస్తూ జగద్గురువు పోప్ ఫ్రాన్సిస్ ఆదేశాలతో ఖమ్మం పీఠాధిపతిగా నియమితులయ్యారు. మహానందిపల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ పదవ తరగతి వరకు సెయింట్ జోసెఫ్ బోర్డింగ్ హైస్కూల్లో విద్యాభ్యాసం పూర్తి చేసి అనంతరం పూనమల్లి సెమినరీ లో ఫిలాసఫి థియలాజికల్ కళాశాలలో మత గురువుగా శిక్షణ పొంది 1984లో మత గురువుగా బాధ్యతలు చేపట్టారు. డాన్ బాస్కో జీవిత చరిత్రకు ప్రభావితులైన ప్రకాష్ యువత, విద్యా, వైద్యం అంశాలలో సంపూర్ణ సేవలు అందించారు. అంచెలంచెలుగా నిర్వహించిన సేవలకు గాను నేషనల్ యూత్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టి జాతీయ స్థాయిలో యువ చైతన్యం కోసం అలుపెరగని సేవలందించారు. ప్రతిష్టాత్మక బెంగళూరు సెయింట్ జాన్ మెడికల్ కాలేజ్ మెడికల్ బోర్డు డైరెక్టర్గా నిర్వహించిన సేవలు ప్రశంసలందుకున్నాయి. చార్లెస్ ద ఫుక్కో జీసస్ కారెదాస్ పీస్ ఫెదరినిటీ కిఆసియాఖండ కమిటీ కౌన్సిలర్‌గా అంకితభావంతో సమర్థవంతంగా పనిచేసి అంతర్జాతీయ ఖ్యాతి పొందారు. ఈ మూడు సంస్థలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించిన సగిలి ప్రకాష్ తొలి తెలుగు వ్యక్తి కావడం విశేషం. జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో తెలుగు వారి ఖ్యాతిని ఇనుమడింప చేసిన సగిలి ప్రకాష్ బాధ్యతల స్వీకరణ వేడుక ఈ నెల 9న తెలుగు సంవత్సరాది పర్వదినం రోజునే నిర్వహిస్తుండడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ వేడుక జరిగే ఖమ్మం కరుణగిరిలోని డివైన్ మెర్సి కేథడ్రల్ క్యాంపస్ ను శోభాయమానంగా ముస్తాబు చేస్తున్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్

సత్తుపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్): పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి కల్లూరు మండలంలోని హనుమతాండ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కవాలివాడ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరువంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముగ్గు వెంకటాపురం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్/ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు అవసరం ఉన్నచోట పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల



ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ పి. మౌనిక, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు మండల తహసీల్దార్ సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఏపీడి

**ఎన్ఆర్ఈజీఎస్ పనులను గ్రామస్తులు వినియోగించుకోవాలి**

**పని మాస్టర్ల విషయంలో జాగ్రత్త వహించాలి : డిఆర్డిఏ ఏపీడి శ్రీదేవి**

కారేపల్లి, ఏప్రిల్ 04 (నినాదం న్యూస్): ఉపాధి హామీ కూలీలు పనికి తగ్గ ఫలితాన్ని పొందాలని జిల్లా అధికారి శ్రీదేవి అన్నారు. కారేపల్లి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఖమ్మం జిల్లా డిఆర్డిఓ ఏపీడి శ్రీదేవి పరిశీలించారు. అనంతరం ఉపాధి కూలీలకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. అదేవిధంగా ఎండాకాలం దృష్ట్యా ఉపాధి హామీ పనులు రోజుకి 300 చొప్పున చెల్లించడం జరుగుతుందని ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వసంత్, ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్



భద్రునాయక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు..

## చెక్ పోస్ట్ లవద్ద పటిష్ట నిఘ ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ వి పి గౌతమ్, సి పి సునీల్


**ఖమ్మం, ఏప్రిల్ 4, ( నినాదం న్యూస్ ):** చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, పోలీసు కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కల్లూరు మండలం పేరువంచ గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ స్టేట్ (తెలంగాణ-ఏపీ సరిహద్దు) చెక్‌పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా



పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ పి. మౌనిక, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఏసీపీ రఘు, కల్లూరు మండల తహశీల్దారు సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## వధూవరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

### హాజరైన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, ఏప్రిల్ 04 (నినాదం న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాణోత్ వీరభద్రం, పద్మ దంపతుల కూతురు వివాహానికి వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ హాజరై నూతన దంపతులైన నందిత, కుమార్ లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు ఎండి హనీఫ్,బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, నాయకులు అజ్మీర వీరన్న, మల్లెల నాగేశ్వరరావు, జూపల్లి రాము, బండారు కృష్ణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం, ఏప్రిల్ 4, ( నినాదం న్యూస్ ):** పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి కల్లూరు మండలంలోని హనుమతాండ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కవాలివాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరువంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ముగ్గు వెంకటాపురం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్ వాటర్‌తో టాయి లెట్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు కాంపౌండ్ వాల్/ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటుకు, కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు అవసరం ఉన్నచోట పెంపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ పి. మౌనిక, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, మిషన్ భగీరథ ఇఇ పుష్ప లత, కల్లూరు మండల తహసీల్దార్ సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్, అధికారులు తదితరులు ఉన్నారు.

# భూ అక్రమాలపై నిజ నిర్ధారణ కమిటీని వేయాలి

## పువ్వాడ నగర్ లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలి

**ఖమ్మం ఏప్రిల్04( నినాదం న్యూస్):** బుహాద్ నగర్ లో జరిగిన భూ దందాలపై విచారణ జరిపి నిజానిర్థారణ కమిటీ వేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావుఅన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో పువ్వాడ ఉదయ నగర్ 192 సర్వే నెంబర్ లో అనేక భూదందాలు కొనసాగిన విషయమై అనేక కథనాలు వెలుగు చూస్తున్నప్పటికీ , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని , దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ కింద జారీ చేసిన ఇళ్ల విషయంలో కూడా బీఆర్ఎస్ హయాంలో మాయ చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీలు ఇచ్చిన విధంగా అనేక భూ అక్రమాలపై నిష్పక్షపాత విచారణ నిర్వహించి, దోషులకు శిక్షిస్తామని, ఆ భూములను స్వాధీనం చేసుకొని , నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు . ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా జిల్లా కేంద్రం , జిల్లా కేంద్రం చుట్టుపక్కల జరిగిన భూభాగోతంపై అనుకున్న




విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం , అధికారులు వేగంగా కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో ఆయన పిఏ కిరణ్ అనేక విషయాలలో తల దూర్చి , షాడో మంత్రిగా పేరుగాంచారని , ఇలా అనేక ఆరోపణలు, విమర్శలు ఉన్నప్పటికీ ప్రస్తుత మంత్రులు అధికారులు ఈ విషయంపై ఎలాంటి కార్యాచరణ చేపట్టారు ? అనేది స్పష్టం చేయాలన్నారు. పీఏ కిరణ్ కన్ను సనలో పువ్వాడ ఉదయ నగర్ సర్పంచ్ రవి , ఆయన సోదరుడు రాంబాబు పువ్వాడ ఉదయ్ నగర్ లో అనేక భూములను కబ్జా చేయడంతో పాటు వాటిని అమ్ముకొని , నిజమైన పేద లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ విషయమై అనేక పత్రికలలో ఎన్నో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు వీటిపై దృష్టి సారించినట్లు కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ వీరి దందాలు పువ్వాడ ఉదయ నగర్ లో ఇంకా కొనసాగుతుండటం గర్హనీయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా వీరి మాయ , వీళ్ల అక్రమాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఇటువంటి అనేక భూ అక్రమాలపై నిజాయితీగాన కమిటీ వేయాలని డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్ చేశారు. 2009లో తాడోజు నాగమణి (భర్త వెంకటాచారి) ప్లాట్ నెంబర్ ఏ / 253 తో , సర్వే నెంబర్ 192 లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాను తీసుకున్నారు. కాగా , ఇదే ఇంటి నెంబర్ తో 2017 లో అనగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేరే వారి పేరును చేర్చారు. ఇక్కడ వారు నిర్మాణం కూడా సాగించారు. ఈ విషయమై అర్బన్ తాసిల్దార్ తో పాటు ఎంపీడీవోలు , ఆర్డీవోలు, సీపీ, జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. కొత్త ప్రభుత్వం కొత్త మంత్రుల హయాంలోనైనా తనకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్లు బాధితుడు తాడోజు వెంకటాచారి ప్రెస్ క్లబ్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బానోతు భద్రు నాయక్ , ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్. నజీమా , సావిత్రి మాత సైన్యం జిల్లా కన్వీనర్ ఉపేంద్రబాయి లు మాట్లాడుతూ ఈ భూ అక్ర మాల వెనుక అధికారుల పాత్ర పై కూడా విచారణ నిర్వహించి , వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకంగా పట్టాలు పొందిన పేద వర్గాలకు అన్యాయం జరగకుండా , వారూ నిరాశ్రయులు కాకుండా నిజమైన లబ్ధిదాలను గుర్తించి , స్వాదీనం చేసుకుంటున్న ప్లాట్ల ను వారికి కేటాయించి , న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక కో - కన్వీనర్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాముఖ్యతపై అవగాహన

- అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్‌పర్సన్‌లకు అవగాహన



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యత పై స్వీప్ -2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్,ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో జరిగింది.ఈ సందర్భం గా అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్ లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమం లో బల్దియా కు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ గోడిశాల రవీందర్ మాట్లాడుతూ ఓటు మన భవితవ్యాన్ని నిర్ణయిస్తుందని, ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు ఓటేనని, ఓటు వినియోగాన్ని సామాజిక బాధ్యతగా భావించి ఓటు వేయాలని, సమర్థవంతమైన నాయకులను ఎన్నుకొవడం ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని, క్షేత్రస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్‌లు ప్రజలను చైతన్య పరిచి ఓటు హక్కు ప్రయోజనాలను వివరించి పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భం గా ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ రాజయ్య, డి ఎం సి రజిత రాణి, టి ఎం సి రమేష్, డి ఈ లు శివానంద్, ఏ ఈ లు హరికుమార్, విజయ లక్ష్మి, శ్రీకాంత్, మేనక, వెంకటేశ్వర్లు, రామన్న, సి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టికుండ పేదవాడి ఫ్రిజ్



**కోదాడ టౌన్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
ఎండాకాలం వచ్చిందంటే గుర్తొచ్చేది మట్టి కుండ. కుండలోని మంచినీళు త్రాగితే అమృతమే! ఫ్రిజ్ కన్నా మట్టికుండలే మేలని వైద్య నిపుణులు చెప్తున్నారు. కానీ వాటిని తయారు చేసే కుమ్మరుల జీవితాలలో వెలుగులు లేవు.

## యువత స్వయం ఉపాధి పట్ల ఆసక్తి కనపరచాలి



**చింతపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
స్వయం ఉపాధి పట్ల యువత ఆసక్తి కనపరచాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలోని విష్ణు కాంప్లెక్స్ లో గురువారం ఆయన ఓ ప్రవేట్ మొబైల్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొబైల్ షాప్ యజమానికి శు భాకాంక్షలు అందజేశారు. ఆనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సీరాజ్ ఖాన్ , పిఏసిఎస్ చైర్మన్లు జాల నర్సింహా రెడ్డి , వేణుధర్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**తుంగతుర్తి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోని మద్దతు ధర ను పొందాలని ఫణిగిరి రెవిన్యూ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మాచర్ల రమ్య తేజా అని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఆదేశాల మేరకు గురువారం నాగారం మండలం ఫణిగిరి, ఈటూరు గ్రామాలలో తిరుమలగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వం అందించే మద్దతు ధర ఏ గ్రేడ్ 2203, బి గ్రేడ్ 2183 రూపాయలను పొందాలని అన్నారు.కొనుగోలు సెంటర్లో రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది ఉపేంద్ర, ఉష,సర్వన్,మల్లేష్,మహేష్,నాగార్జున శ్రీను, లింగయ్య తదితదితర రైతులు పాల్గొన్నారు.

## గట్టు లక్ష్మీ మైసమ్మ మాత ఆలయంలో మాజీ మంత్రి ప్రత్యేక పూజలు



**చింతపల్లి, మార్చి 4 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని శ్రీ గట్టు లక్ష్మీ మైసమ్మ మాత ఆలయ జాతర ఉత్సవాల సందర్భంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తో పాటు స్థానిక మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామావత్ రవీంద్ర కుమార్, సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి ,ఉత్సవ నిర్వాహకులు గండికోట చంద్రశేఖర్ శాల్వాలతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, మండల నాయకులు వందనపు ఆంజనేయులు గోవింద్ శాంతయ్య , ఎండి . ఖాలేద్, నల్ల శంకర్, ప్రత్తి వ్యాపారి వరికుప్పల వెంకట్రాములు, వరికుప్పల రాజ శేఖర్ , జక్కుల వెంకటయ్య యాదవ్, ఎర్ర వెంకటయ్య, ధైర్యపురి తండా మాజీ సర్పంచ్ బాల్ సింగ్ నాయక్, బిచ్యా నాయక్, ఉజ్జిని రఘురాం రావు, దాచేపల్లి మధు, చనమోని అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్ర విభాగంలో అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలు

- ఎంజి యూనివర్సిటీ ప్రొఫెసర్ దోమల రమేష్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
రసాయన శాస్త్ర విభాగంలో కూడా అత్యుత్తమ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని మహాత్మా గాంధీ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకుడు దోమల రమేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని విజేత కళాశాల సెమినార్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రసాయన శాస్త్ర విభాగ విద్యార్థులు అతిథుమ ఉద్యోగ అవకాశాలు ఎలా ఏ విధంగా అందిపుచ్చుకోవాలో వివరించారు. ప్రొఫెసర్ దోమల రమేష్ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో బి ఓ ఎస్ చైర్మన్ గా, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ గా, కెమిస్ట్రీ విభాగంలో హెచ్ ఓ డి గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ తెల్ల ధనంజయ మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీ ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు అందజేస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సెమినర్లో అధ్యాపక బృందం బి శ్రీనివాస చారి,బి జ్యోతి, పి స్వామి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లారంలో చలివేంద్రం ప్రారంభం




**మల్హర్‌రావు, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ ఆవరణలో ఎంపీడీవో శ్యాంసుందర్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతనంగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా, గ్రామ ప్రజల సౌకర్యార్థం ,ప్రయాణికుల కోసం, బస్టాండ్ సమీపంలోని చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి చేలకల రాజు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, గ్రామ ప్రజలు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
యువత సన్మార్గంలో ప్రయాణించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు హెచ్చరించారు.చిట్యాల మండలంలోని అందుకు తండా గ్రామ శివా రు ఒంటిప్ప తండా గ్రామంలో గురువారం డి.ఎస్.పి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ చర్చ్ నిర్వహించారు. గ్రామం అంతా కలియతిరిగి పోలీసులు సోదాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని 24 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలను సీజ్ చేసినట్లు చెప్పారు. అలాగే నిషేధిత గుడుంబా తయారు చేస్తున్న క్షేత్రాలపై దాడులు జరిపినట్లు చెప్పారు . 1700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి , 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ఘటనకు పాల్పడిన ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ, సన్మార్గంలో పయనించాలని సూచించారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా తెలంగాణ పోలీసుల ఆధ్వర్యంలో భారీ బెస్ట్, పీకటింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఆకతాయి లు, రౌడీ షీటర్లు, అసాంఘిక శక్తులు ఎన్నికల వాతావరణానికి భంగం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐ మల్లేష్ యాదవ్, ఎస్సై శ్రావణ్ కుమార్, రేగొండ, టేకుమట్ల ఎస్సైలు రవికుమార్, ప్రసాద్ సిఆర్పిఎఫ్ బలగాలు, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే



**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని రాంనగర్ గ్రామంలో వడ్లకొండ యాదగిరి గౌడ్ దశదిన కార్యక్రమంలో గురువారం పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం లింగమోరిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృష్ణమూర్తి గౌడ్ కోడలు ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించిన వర్ధన్నపేట శాసనసభ్యులు, మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో కొంతమేరకు అంతరాయం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణ పరిధిలో వేసవికాలం సందర్భంగా విద్యుత్ వినియోగం అధికమైనందున నూతన ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ సబ్ డివిజన్ ఏడిఈ కోడిరెక్క రవికుమార్ టౌన్ వన్ ఏఈ వెంకట్ రెడ్డి లు తెలిపారు.మిర్యాలగూడ సబ్ స్టేషన్ లో ఉన్న పవర్ ట్రాన్స్ఫార్మర్ల పై అధిక భారం పడుతుండడం వలన తరచూ ట్రాన్స్ఫర్మర్ మీద ఎడ్జ్ ఫీజులు పోతున్నాయి. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మిర్యాలగూడ టౌన్ సబ్ స్టేషన్ లో నూతన 5 ఎంవిఎ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం తో వెంటనే పవర్ ట్రాన్స్ఫార్మర్ అమర్చే పనులు ప్రారంభించామని, ఈ కారణంగా ఐదో తేదీ శుక్రవారం నాడు పట్టణంలో విద్యుత్తు అంతరాయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని వివరించారు. ఈ అంతరయం కలిగే సమయాలలో పట్టణంలోని ఇతర సబ్ స్టేషన్లో నుండి కొంత మేరకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పట్టణ ప్రజలు ఈ అంతరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## బీజేపీ నూతన మండల అధ్యక్షులుగా ప్రభాకర్



**మల్హర్ రావు, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
మంథని అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది మండలాలకు నూతన మండల అధ్యక్షులను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని నియోజకవర్గం లోని మల్హర్‌రావు మండల బిజెపి అధ్యక్షులుగా ముడుతనపల్లి ప్రభాకర్ ను రెండో దఫా అధ్యక్షులుగా నియమించారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న మంథని పట్టణ అధ్యక్షులుగా సబ్బాని సంతోష్, మంథని మండల అధ్యక్షులుగా వీరవేన రాజేందర్, కమాన్పూర్ మండల అధ్యక్షులుగా జంగపల్లి అజయ్, రామగిరి మండల అధ్యక్షులుగా ములుమూరి శ్రీనివాస్, ముత్తారం మండలం అధ్యక్షులుగా బిరుదు గట్టయ్య, కాటారం మండల అధ్యక్షులుగా బండం మల్లారెడ్డి, మహాముత్తారం మండల అధ్యక్షులుగా మేడిపల్లి పూర్ణ చందర్, మహాదేవ్ పూర్ మండల అధ్యక్షులుగా ఆకుల శ్రీధర్, పలిమెల మండల అధ్యక్షులుగా కోయాల్కర్ నిరంజన్ లను నియమిస్తూ గురువారం చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలు అవుతుందని అన్నారు. కాగ తన పై నమ్మకంతో రెండో సారి మండల అధ్యక్ష పదవి బాధ్యతలు ఇచ్చినందుకు ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా చిల్లంచర్ల అభి నియామకం



**మిర్యాలగూడ, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ పట్టణానికి చెందిన చిల్లంచర్ల అభి బీజేవైఎం రాష్ట్ర అధికారి ప్రతినిధిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ ప్రకటించారు. అభి పట్టణ చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు చిల్లంచర్ల పాండు కుమారుడు బాల్యం నుంచే స్వయంసేవక్, విద్యార్థి దశలోఏబీవీపీలో క్రియాశీలకంగా పనిచేశారు. గతంలో యువ మోర్చా మిర్యాలగూడ పట్టణ అసెంబ్లీ కన్వీనర్ గా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు, పార్టీ బలోపేతం కోసం పనిచేసే వ్యక్తికి రాష్ట్ర స్థాయి బాధ్యత రావడం బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు అభినందనలు తెలిపారు.

## ఎన్నికల కోడ్‌ను విస్మరిస్తున్న అధికారులు...

- సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి...



**కోదాడ, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండల అధికారులు ఎన్నికల కోడ్ ను విస్మరిస్తూ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో నాయకులతో పాల్గొంటూ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారని అనంతగిరి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి, శాంతినగర్ తాజా గ్రామ మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... బుధవారం శాంతినగర్ గ్రామంలో నూతన బోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు, అధికార పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం సరికాదన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ దేశవ్యాప్తంగా అమలవుతున్న నేపథ్యంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఈ చర్యలు ఉన్నాయన్నారు. గ్రామానికి జిల్లా స్థాయి అధికారి వచ్చినప్పటికీ కనీసం ప్రస్తుతం పదవిలో కొనసాగుతున్న స్థానిక ప్రజాప్రతినిధికి సమాచారం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇదే విషయమై గ్రామ ప్రత్యేక అధికారి ఎమ్మార్వో రవికుమార్ను వివరణ అడగగా...శాంతినగర్ గ్రామంలో నూతన బోర్ ప్రారంభోత్సవానికి జిల్లా అధికారి తో పాటు ఎంపీడీవో ఇతర అధికారులు పాల్గొన్నారు. పొలానికి వెళ్లే కొందరు గ్రామ నాయకులు పాల్గొనేసరికి దాన్ని వేరే విధంగా భావించడం సరికాదని తెలిపారు.

## శ్రీముత్యాలమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కంకణాల వెంకటరెడ్డి



**చింతపల్లి, మార్చి 4 (నినాదం న్యూస్)**
మండలంలోని కురుమేడు గ్రామంలో వెలసిన శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలో ఉన్న దర్గాను దర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల్ బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, బిఆర్ఎస్ నాయకులు నాదిరి శ్రీశైలం, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభను విజయవంతం చేద్దాం



**చింతపల్లి, మార్చి 4 (నినాదం న్యూస్)**
హైదరాబాదులోని తుగ్గూడ లో ఈనెల 6న జరగనున్న జన జాతర సభను విజయవంతం చేద్దామని ,అందుకోసం కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, స్థానిక మాజీ సర్పంచ్, ముచ్చర్ల యాదగిరి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ రానున్నారని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎంపిటిసి నల్లవెల్లి సదానందం, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి. జహంగీర్, మాజీ ఉపసర్పంచ్ ఎస్ కే. సలీం, గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందు రవి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

**కేసముద్రం, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ దామోదర్ అన్నారు. మండలంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. కేసముద్రం మండలంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ దామోదర్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు, వాటర్ పంపిణీ చేసి మాట్లాడారు. ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్త య్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు, అదేవిధంగా ప్రతి గురువారం వాటర్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అశోక్, కృష్ణమూర్తి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ శ్రేణులకు పిసిసి అధ్యక్షుడు పిలుపు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఏప్రిల్ 6 సాయంత్రం జరిగే తుక్కుగూడ జన జాతర బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొంటున్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో సభకు తరలిరావాలని పార్లమెంట్ ఎన్నికలలో దేశమంతా అమలుపరిచే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేసే సందర్భంగా భారీ బహిరంగ సభ తెలంగాణలో జరుగుతుందని అందుకు కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కుతూ కదలాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## ఏనుగు దాడిలో పోషన్న మృతి చెందడం పట్ల మంత్రి కొండా దిగ్భ్రాంతి

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ అటవీ ప్రాంతంలోని కొండపల్లి గ్రామంలో ఏనుగు దాడిలో కారు పోషన్న అనే మరో వ్యక్తి మృతి చెందడం పట్ల అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బాధిత కుటుంబానికి రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియాను చెల్లిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు గుండా ఆసిఫాబాద్ జిల్లాల్లోకి ప్రవేశించిన ఏనుగు వరుస దాడుల నేపథ్యంలో చింతలమానేపల్లి, పెంచికల్ పేట్, బెజ్జూర్,దహెగాం ప్రాంతాల్లో 144 సెక్షన్ ను విధించినట్లు మంత్రి తెలిపారు. అటవీ అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని స్పష్టం చేశారు.సాధారణ పరిస్థితి నెలకొనేంత వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ప్రజలకు సూచించారు.

## నూతన వధూరులను ఆశీర్వదించిన వీరేష్ యాదవ్



**కేసముద్రం, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
కేసముద్రం పట్టణ బడి తండా కి చెందిన బానోత్ జలపతి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల నాయకులు తరాల వీరేష్ యాదవ్ టౌన్ మహిళ అధ్యక్షురాలు ప్రభు రాణి బానోత్ దేవేందర్, దుష్యంత్ తదితరులు పాల్గొన్నారు.

## 6న నిర్వహించే 5కే రన్ విజయవంతం చేయాలి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
స్వీప్ యాక్టివిటిలో భాగంగా ఏప్రిల్ 6 న నిర్వహించే 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. గురువారంమధ్యాహ్నం అదనపు కలెక్టర్ తన ఛాంబర్లో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, యువజన సర్వీసులు, విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం, బాధ్యతాయుతంగా ఓటు వేయడంపై ఓటర్లకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల కమిషన్ స్వీప్ యాక్టివిటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 6న ఉదయం 6.30 నుండి స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బస్ డిపో గుండా బాలుర పాటశాల, గోపాల్ పెట్ రోడ్డు వరకు దాదాపు 800 మంది ఓటర్లలో 5 కే రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడి 5కే రన్ ను ప్రారంభిస్తారని తెలియజేశారు. స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రావు, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, డి.ఆర్.డి. ఒ, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చూడాలి

- జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
పోలింగ్ కేంద్రంలో ఓటరు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకునేట్లు చూడాల్సిన బాధ్యత ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాంటిసోరి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణలో పిఓ, ఎపిఓ విధులు నిర్వహించు సిబ్బందికి నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను పరిశీలించి ఎన్నికలు నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పిఓ, ఏపీవోలు పూర్తిస్థాయిలో అవగాహన కలగి ఉండాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో భారత ఎన్నికల సంగ నిబంధనలు ప్రకారం ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా ఖచ్చితంగా మార్గదర్శకాలను పాటించాలన్నారు. ఈవిఎం, వివిపాట్ వినియోగంపై పిఓలు, ఎపివోలు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, నిర్లక్ష్యం వల్ల ఏ చిన్న పొరపాటు జరిగినా ఎన్నికల సంగం నిబంధనలు మేరకు తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. శిక్షణ తరగతులను తేలికగా తీసుకోవద్దని ఒకవేళ ఇంతకుముందు ఎన్నికల్లో పనిచేసిన అనుభవం ఉన్నప్పటికీ ఎన్నికల కమిషన్ నుండి ఎప్పటి కపుడు వస్తున్న నూతన నియమాలను తెలుసుకోవడానికి ఈ శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలు విధి, విధానాలు సమయానుగుణంగా మారుతుంటాయని, కాబట్టి తాజాగా చట్టానికి సంబంధించిన నియమాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ఈవిఎం, వివిపాట్ వినియోగం, సీల్ వేయటం, ప్రత్యేక ట్యాగ్, పోలింగ్ కేంద్రంలో ఉపయోగించే అన్ని రకాల స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫారాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందు ఏజెంట్లకు పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభించడానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించు విధానంపై వివరించాలన్నారు. మాక్ పోలింగ్ లో 50 కి తక్కువ కాకుండా ఓట్లు వేయాలని, వేసిన ఓట్లు వివిపాట్ లోని స్లిప్పులతో సరిచూసిన తదుపరి ఈవీఎం యంత్రాన్ని క్లియర్ చేసి అనంతరం నిర్దేశిత సమయంలోనే పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడంపై అవగాహన ఉండాలన్నారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పిఓలు, ఎపిఓలు అవగాహన కొరకు హ్యాండ్ బుక్ (కరదీపిక) అందచేస్తున్నామని క్షుణ్ణంగా ప్రతి అంశాన్ని చదవాలని పేర్కొన్నారు. బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ఏర్పాటు చేయాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓ, ఓపిఓలకు ఓటు హక్కు వినియోగానికి ఫారం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తున్నామని, ఫారం 12 తో పాటు సిబ్బంది ఓటు హక్కు కలిగివున్న పార్లమెంట్ శాసనసభ నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం, ఓటరు జాబితాలోని క్రమసంఖ్యను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉన్న ప్రాతంలో ఓటు హక్కు న వినియోగించడానికి ప్రత్యేక సెలవు మంజూరు చేస్తామని, అలాకాకుండా పనిచేస్తున్న ప్రాంతంలో ఓటు హక్కు వినియోగించు కోవడానికి మరొక అవకాశం ఉందని, ఫారం 12 లో పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఇచ్చిన ఆప్షన్ ప్రకారం ఓటు హక్కు వినియోగానికి అవకాశం కల్పిస్తామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల సంగం, జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణ చేస్తారని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి పొరపాట్లు రాకుండా ఎన్నికల నిర్వహణ నూరు శాతం విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ రోజు 560 మంది శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉండగా 22 మంది గైర్హాజరయ్యారని వారందరికి షో కాజ్ నోటీస్ జారీ చేయాలని తెలిపారు. ఈ రోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన సిబ్బంది 6వ తేదీన నిర్వహించే శిక్షణకు తప్పక హాజరు కావాలని, 6వ తేదీన నిర్వహించు శిక్షణకు గైర్హాజరైన సిబ్బందిపై ఎన్నికల సంగం నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది మేనేజ్మెంట్ నోడల్ అధికారులు శామ్యూల్, అవినాష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు, బిసి సంక్షేమ అధికారి శైలజ, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నయీమ్ నగర్ పెద్ద మోరీ కూల్చుతున్న వేళ ట్రాఫిక్ మళ్ళింపు

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని నయీమ్ నగర్ పెద్ద మోరి కూల్చివేసే క్రమంలో ట్రాఫిక్ మళ్లింపు మూలంగా సమస్త పౌరులకు, ప్రయాణికులకు, ఏర్పాటు చేశారు. నయీంనగర్ పెద్ద మోరీని కూల్చే ముహూర్తం నేడు (05.04.2024) అధికారులు కూల్చివేసేందుకు ఏర్పాట్లు చేశారు. దీని స్థానంలో రూ 8.5 కోట్లతో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేయనున్నారు. ఇందులో భాగంగానే (03) నెలలపాటు నయీం నగర్ రోడ్డు పై రాకపోకలు బంద్ కానున్నాయి. రోడ్డు ప్రయాణికులకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా తేదీ 05-04-2024 నుండి (03) నెలల పాటు రాకపోకలు బంద్ కానున్నా నేపద్యంలో ఈ క్రింద తెలుపబడిన ట్రాఫిక్ నిబందనలు తీసుకోనైనది.కరీంనగర్ నుండి ఖమ్మం, నర్సంపేట, వరంగల్ వైపుకు వెళ్లవలసిన భారీ వాహనాలు కేయుసి జంక్షన్ నుండి పెగడపల్లిడబ్బాల, పెద్దమ్మ గడ్డ, ఆటోనగర్, మీదుగా వెళ్ళవలెను. కరీంనగర్ నుండి వచ్చేటువంటి ఆర్టీ సి బస్సులు కేయుసి జంక్షన్ నుండి పెగడపల్లిడబ్బాల, పెద్దమ్మ గడ్డ, ములుగు రోడ్డు జంక్షన్, అమృత జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా బస్టాండ్ కు చేరుకోవలెను. ఖమ్మం నుండి కరీంనగర్ వైపు వెళ్లవలసిన భారీ వాహనాలు ఉరుసు గుట్ట, కడిపికొండ, మడికొండ, ఓ ఆర్ ఆర్ మీదిగా వెళ్ళవలెను. వరంగల్, నర్సంపేట, వైపు నుండి కరీంనగర్ వైపుకు వెళ్లవలసిన భారీ వాహనాలు ఎం జి ఎం ములుగు రోడ్డు జంక్షన్,పెద్దమ్మ గడ్డ, పెగడపల్లిడబ్బాల, కేయుసి జంక్షన్ మీదుగా వెళ్ళవలెను. హన్మకొండ నుండి కరీంనగర్ వైపు వెళ్ళు ఆర్ టి సి బస్సులు హన్మకొండ చౌరస్తా, అమృత జంక్షన్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మ గడ్డ, పెగడపల్లిడబ్బాల, కేయుసి జంక్షన్ మీదిగా వెళ్ళవలెను.ఇట్టిది ప్రజల సేవార్థమై ఇచ్చినదిగా భావించి ప్రయాణికులకు అందరు ట్రాఫిక్ పోలీస్ సూచనలు పాటించి పైన తెలిపిన సరియగు ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రాయానించి పోలీసులకు సహకరించ గలరని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నగర ప్రజలకు మనవి చేసారు.

## ఘనంగా ఓదెలు ఉద్యోగ విరమణ అభినందన సభ



**కేసముద్రం, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
వృత్తి నిబద్ధతతో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు వేల్పుల ఓదెలు పలువురికి మార్గదర్శకుడు అని పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ అన్నారు. కేసముద్రం మండలంలోని బోడగుట్ట తండ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయు డిగా విధులు నిర్వహించిన వేల్పుల ఓదేలు ఉద్యోగ విరమణ అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమం పాఠశాల హెచ్ఎం డివి రమణ అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సంకా బద్రి నారాయణ మాట్లాడుతూ...ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది సహజమని అన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా ఉపాధ్యాయుడు ఓదెలు పిల్లలు, తల్లిదండ్రుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ సందర్భంగా వేల్పుల ఓదెలు దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపాక యాకయ్య,గుగులోత్ హల్య నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు పెనుగొండ ప్రవీణ్, పీఆర్టీయు టీఎస్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు బీరం జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల శ్రీధర్,రౌతు లక్ష్మీనారాయణ,పత్తి వీరస్వామి,వట్నాల సత్యనారాయణ, పారుపల్లి ఉమేశ్వర్ వొడపల్లి లక్ష్మణ్, భాస్కర్ సురేష్ నాయుడు, సురేష్ ప్రవీణ్,రాగి సోమ నరసయ్య చారి, శ్రీశైలం, చిలుక నాగయ్య,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం..



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
లోక సభ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన అత్యవసర సేవలు అందించే శాఖల ఉద్యోగులందరు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు.గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశమందిరంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉన్న ఎఫ్‌సిఐ,బి ఎస్ఎన్ఎల్ ,రైల్వే, వైద్య ఆరోగ్య,ట్రాన్స్పోర్ట్, టిఎస్ఎస్‌పి డిసి ఎల్, పౌరసరఫరాలు, ఎక్సయిజ్, పోలీస్, ఫైర్, ఇంటలిజెన్స్,ఐ అండ్ పి ఆర్ శాఖల నోడల్ అధికారులతో పోస్టల్ బ్యాలెట్ పై సమీక్షించారు.పై శాఖల అధికారులందరు వారి నియంత్రణలో పని చేసే ఉద్యోగులందరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు వెంటనే ఫారం-12 -డి ని అందజేసి ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పాలని అన్నారు.ఏ ఒక్క ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం గురించి తమకు తెలియదని చెప్పకూడదన్నారు.ఫారం -12 పొందిన ఉద్యోగులందరు వారి ఎన్నికల డ్యూటీ ఆర్డర్,ఓటరు గుర్తింపు కార్డ్ పూర్తి వివరాలతో,మీడియా ప్రతినిధులైతే ఎన్నికల సంఘం జారీ చేసిన అథారిటీ లెటర్ జతచేసి సంబంధిత నోడల్ అధికారికి నిర్దేశించిన సమయంలో సమర్పించి ధ్రువీకరణ పొంది సంబంధిత ఏఆర్ఓకు సమర్పించాలని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ పోస్ట్ ద్వారా వేసే ఓటు కాదని,ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ కేంద్రాలకు ఉద్యోగి స్వయంగా వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనే ఉద్యోగుల వివరాలన్నీ ఎక్సెల్ షీట్ లో పొందుపరచాలని జిల్లా నోడల్ అధికారిణి ని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. డిఆర్ఓడి రాజ్యలక్ష్మి,పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారిని వి.శ్రీదేవి,ఆయా శాఖల పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు హాజరయ్యారు.

## బౌద్ధ సంపదలో ఫణిగిరి మొదటి స్థానం

- ప్రపంచ పటంలో ఫణిగిరికి ప్రాధాన్యత
- అమరావతినీ మించిన బౌద్ధ సంపద ఫణిగిరి క్షేత్రంలో లభించింది



**తుంగతుర్తి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని పణిగిరి గ్రామంలోని ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రానికి ప్రపంచ దేశాలలోనే అత్యధిక ప్రాధాన్యత లభిస్తుందని రాష్ట్ర ఆర్కియాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ రాష్ట్ర ఆర్కియాలజీ డైరెక్టర్ భారతి హొళీ కేరి అన్నారు.గురువారం ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి 11న బౌద్ధ క్షేత్రంలో తవ్వకాలు మొదలుపెట్టారని బౌద్ధ మతం చారిత్రాత్మకను తెలుసుకునేందుకు తవ్వకాల్లో బయలు పడే ఆధారాలు ఉపయోగపడతాయని అన్నారు.మార్చి 29 రోజున తవ్వకాలలో 3730 వెండి నాణాలు బయటపడ్డాయని తెలిపారు.నాణేలపై ఒక వైపు ఏనుగు గుర్తు మరోవైపు ఉజ్జయిని గుర్తు ఉన్నట్లు అవి ఇక్ష్వాకుల కాలం కు చెందినవిగా ఆర్కియాలజీ శాస్త్రవేత్తలు గుర్తించినట్లు తెలిపారు.ఒక్కొక్క కాయలు బరువు 8 మిల్లి మైక్రాన్స్ పొడవు 2.3 డయా మీటర్స్ ఉన్నాయని తెలిపారు.ఇంత గొప్ప సంపద దేశంలో ఏ భౌద్ధ క్షేత్రంలో కూడా లభించలేదని ఆమె కొనియాడారు.ఫణిగిరి ఖ్యాతి ప్రపంచ దేశాలకు విస్తరిస్తుందని అన్నారు.అమరావతినీ మించిన బౌద్ధ సంపద ఫణిగిరి క్షేత్రంలో లభించడం గొప్ప విషయం అని అన్నారు.నేటితో దేశంలో బౌద్ధ సంపదలో ఫణిగిరి మొదటి స్థానంలో ఉంటుందని అన్నారు.ఫణిగిరి క్షేత్రంలో బయట పడిన సంపద నేటికీ అమెరికాలో ప్రదర్శనకు ఉంచబడిందని తెలిపారు.ఇంత గొప్ప బౌద్ధ సంపద కలిగిన ఫణిగిరి క్షేత్రం తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెబుతుందని అన్నారు.తవ్వకాల్లో తొమ్మిది రకాల వస్తువులు బయటపడ్డాయని అన్నారు.తవ్వకాలు కొనసాగించడం వల్ల ఇంకా అనేక విలువైన బౌద్ధ సంపద లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ,తాసిల్దార్ బ్రహ్మయ్య తవ్వకాల డైరెక్టర్ సాగర్ మల్లు నాయక్,ఋషికేశి ఆర్కియాలజీ స్కాలర్ దివ్య సిబ్బంది వీరయ్య,కార్తీక్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చెయ్యాలి

- జిల్లా కలెక్టర్, డిపిఓ కు సర్పంచులు వినతి పత్రం



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
పెండింగ్ బిల్లులు చెల్లించాలని, అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని మాజీ సర్పంచులు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. రేగొండ మండలం లోని గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ సొంత పైసల తో అభివృద్ధికి అప్పులు చేసి అభివృద్ధిపనులు చేసిన సర్పంచులకు బిల్లులు రాక ఇబ్బందులు పడుతుండడంతో ఉమ్మడి రేగొండ, గోరికొత్తపల్లి మండలాల మాజీ సర్పంచులు బిల్లులు ఇప్పించాలంటూ గురువారం జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, డిపిఆర్ఓలకు వినతి పత్రాన్ని అందజేశారు. రేగొండ ఉమ్మడి మండలాల సర్పంచులు గురువారం మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దాసరి నారాయణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు, రేగొండ సర్పంచ్ ఏడునూతల నిశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరుపుకొని కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లి వినతి పత్రాలను అందజేశారు. ప్రభుత్వ ఆదేశం ప్రకారం అప్పటి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేస్తే నిధులు మంజూరు చేస్తామనీ ఉత్తర్వులు జారీ చేయడంతో పోటీలు పడి గ్రామాల అభివృద్ధికి లక్షల్లో అప్పులు చేసి పని చేశామని తెలిపారు. ఉమ్మడి మండలంలోని పలు గ్రామాల్లో ఒక్కొక్కరికి సుమారు రెండు అంకెల చొప్పున లక్షల రూపాయల పెండింగ్లో ఉండిపోయాయని వెంటనే పెండింగ్ బిల్లులను ఇప్పించాలంటు కలెక్టర్ భవేష్ మిశ్రాకు మాజీ సర్పంచ్ ల సంఘం నాయకులు, మాజీ సర్పంచులు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పెండింగ్ బిల్లుల మంజూరుకు ఇటీవల ప్రభుత్వం నుంచి (పిఎఫ్ఎంఎస్) నిధులు వచ్చిన తమకు అందజేయలేదని మాజీ సర్పంచులు కలెక్టర్ కు మొరపెట్టుకున్నట్లు వారు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసిన మాజీ సర్పంచ్లు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, వెంటనే ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఇవ్వకుంటే ఆత్మహత్యలే శరణ్యమని ఉమ్మడి మండల సర్పంచ్లతోపాటు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు నారాయణరెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫోరం అధ్యక్షులు దాసరి నారాయణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఏడునూతల నిశిధర్ రెడ్డి, లింగంపల్లి ప్రసాద్ రావు,బానోతు బిక్యనాయక్, బూడిదల సుధాకర్, పాత పెల్లి సంతోష్, అంబాల చందు గౌడ్ దండబోయిన సంతోష్ మారపెల్లిఇంద్ర బాపురెడ్డి చిగురుమామిడి రజిత రాజు, మెరుగు విజయకుమార్, దగ్గు సంధ్యారాణి వెంకటేశ్వరరావు, బండారి కవిత దేవేందర్, లింగంపల్లి, శ్వేత రాజు, సూదన బోయిన రజిత, తదితర గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపల్లిలో చిరుతల రామాయణం ప్రదర్శన ప్రారంభం

**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
మానవ సంబంధాలను గుర్తు చేసేదే చిరుతల రామాయణమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు అన్నారు. బుధవారం జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో శ్రీ చిరుతల రామాయణ నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు,జగ్గయ్యపల్లి మాజీ సర్పంచ్ వంశీధర్ రావు,రామాయణ కళా గురువు కరీంనగర్ జిల్లా సాంస్కృతిక సంస్థల సమైక్య ఉపాధ్యక్షుడు బోళ్ళ కొమురయ్య,శంకరపట్నం మండల అధ్యక్షుడు పడాల సత్యనారాయణ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి చిరుతల రామాయణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రామాయణం మనుషుల సంబంధాలను పూర్తిగా వివరిస్తుందని,5 రోజుల పాటు జరిగే ఈ చిరుతల రామాయణం చూసిన ప్రతి ఒక్కరు అన్నదమ్ముల అనుబంధాన్ని,తండ్రి కొడుకుల మమకారాన్ని భార్యాభర్తల అనుబంధాన్ని గుర్తు చేస్తాయని, అలాంటి బంధాలను అర్థం చేసుకొని జీవితంలో అందరూ కలిసి మెలిసి ఉండలని హితవు పలికారు.భర్త మాట జవదాటని సీతాదేవి స్త్రీలకు ఆదర్శమని.జానెడు భూమి కోసం అన్నదమ్ములు కొట్టుకునే ఈ రోజుల్లో రామ-లక్ష్మణుల అనుభందం మానవజాతికే ఆదర్శమన్నారు.



రామలక్ష్మణులు తండ్రి మాటలు జవదాటరని,నేటి కాలంలో యువకులు తండ్రి ముందే సిగరెట్,మందు తాగుతున్నారని, మొబైల్స్‌తో పూర్తిగా యువత చెడిపోయిందన్నారు.ఈ చిరుతల రామాయణాన్ని పూర్తిగా వీక్షించిన తర్వాత కొంతమంది మారిన కూడా సమాజం బాగుపడుతుందని సూచించారు.అనంతరం జగ్గయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంశీధర్ రావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ వారికి ఉన్న బిజీ లైఫ్ లో కూడా తమ పనులను పక్కన పెట్టి ఒక నెలరోజులపాటు చిరుతల రామాయణం నేర్చుకొని గ్రామ ప్రజలు సుమారు 30 మంది రామాయణాన్ని నేర్చుకొని అద్భుతంగా ప్రదర్శిస్తున్నందుకు చిరుతల రామాయణ భక్తులను అభినందించారు. గురువులు మాట్లాడుతూ సమాజంలో నేటి కాలంలో అంతరించిపోతున్న మానవ సంబంధాలు వాటి మనుగడ పట్ల ఆధునిక ఈ టెలిఫోన్ యుగానికి ఎలా నడుచుకోవాలో,అలనాడు రాముడు నడిచిన బాటలో అందరూ నడిచే విధంగా రామాయణం ఎంతగానో తోడ్పడుతుందన్నారు.ప్రపంచంలో రాముడు చూపిన బాటలో నడిస్తే అందరూ సన్మార్గంలో ముందుకు వెళ్తారని అన్నారు.శ్రీ చిరుతల రామాయణ నాటక ప్రదర్శనలో మొదటి రోజు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని బుధవారం రోజు నిర్వహించారు.గ్రామంలోని 30మంది వరకు వివిధ పాత్రల్లో వేశాధరణ చేసి నాటిక ప్రదర్శనను కళ్లకు కట్టినట్టు పద్యాలు పలుకుతూ ప్రదర్శించారు.గురువారం సీతమ్మ అపహరణ శుక్రవారం వాలిసుగ్రీవుల వద,శనివారం రావణబ్రహ్మ వద ఆదివారం ఉదయం సీతారామల పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమం ప్రదర్శన ఉంటుందని జగ్గయ్యపల్లి శ్రీ చిరుతల రామాయణ భక్తులు తెలిపారు..నాటిక ప్రదర్శన చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 500మందికి పైగా హాజరయ్యారు..ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సమైక్య శాఖల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,జిల్లా నాయకులు,వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రామాయణ కళాకారులు,భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## పేదింటి ఆడబిడ్డకు పుస్తె మెట్టెల అందజేత



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
ప్రముఖ సామాజిక సేవకులు, కాంగ్రెస్ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి పేద కుటుంబాలకు తనవంతు సహకారం అందిస్తూనే ఉన్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో పేద కుటుంబానికి చెందిన కరెల్లి కోమల, సాయిలు దంపతుల రెండవ కుమార్తె రమ్య పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేసారు. గత సంవత్సరాల క్రితం సాయిలు చనిపోగా కోమల గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న కుమార్తె రమ్య వివాహం చేయాలని నిశ్చయించింది. పేదింటి ఆడబిడ్డ పెళ్లి విషయం తెలుసుకున్న కర్ణకంటి మంజుల రెడ్డి తనవంతు సహకారం అందించాలని సంకల్పించారు. పెళ్లి కూతురు ఇంటికి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జల సురేష్ చేత పుస్తె మెట్టెలు, నూతన వస్త్రాలు పంపించారు. ఈ సందర్భంగా వధువు తల్లి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, ఎదులాపురం తిరుపతి, గుడి కందుల రాజు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న వొడితల ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. గురువారం వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రత్యేక రంజాన్ పండుగ అని ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో పవిత్రంగా ఉపవాసం ఉండి పండగను జరుపుకుంటారని ఆయన అన్నారు. కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ అందరం కలిసి ఉండాలని ఆయన అన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని రాబోయే రంజాన్ పండుగను వారు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండలానికి చెందిన కాంగ్రెస్ నేతలు చింతల శ్యాంసుందర్ రెడ్డి మహమ్మద్ సాహెబ్ హుస్సేన్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# పేదలకు ఆసరాగా హిరా ఫౌండేషన్ సేవలు

- పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు బియ్యం, వంట సామగ్రి పంపిణీ
- గ్రామాల్లో మసీదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన
- పేద విద్యార్థులకు విద్యాభ్యాసం, ఉచిత వసతి
- చైర్మన్ షేక్ అబూబకర్ ఖాలీద్ తోపాటు పలువురు దాతల ఆర్థిక మద్దతు
- హిరా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ వెల్లడి




**కరీంనగర్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
పేదలకు ఆర్థిక చేయూతనం దిస్తూ, వారి ముఖాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తోంది హిరా ఫౌండేషన్ కరీంనగర్.. ముస్లింలు అత్యంత పర్వదినంగా భావించే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆ నెలంతా పండగలా భావిస్తారు. కానీ తామున్న ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక్కరోజు పండుగ జరుపుకోవడమే కష్టంగా భావించే పేద వర్గాలకు రంజాన్ మాసానికి సరిపడా నిత్యావసర వస్తువులను అందించి వారి ముఖాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఈ సంస్థ... ముఖ్యంగా గ్రామీణ ప్రాం తాల్లోని పేద కుటుంబాలకు ఆసరగా నిలుస్తూ గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు, ఇప్పటికే ఉన్న మసీదుల్లో మంచినీరు తదితర మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటునందిస్తోంది. సంస్థ స్థాపించిన 18 సంవత్సరాలుగా హిరా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు, ఫౌండేషన్ చైర్మన్ షేఖ్ అబూ బకర్ ఖాలీద్ తో పాటు పలువురు దాతలు ఆర్థిక సాయం అందిస్తూ తోడ్పాటు నందిస్తున్నట్లు ట్రస్టీ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ తెలిపారు. నిరు పేదలు పవిత్ర మాసంగా భావించే రంజాన్ మాసంలో పేద కుటుంబాల వారికి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరకులు అందిస్తున్నారు. 2005లో సంస్థ స్థాపించినప్పటి నుంచి నేటి వరకు గత 18 సంవత్సరాల్లో ఏటా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో 2 వేల కుటుంబాలకు చేయూ తనందిస్తున్నారు. ప్రతి రంజాన్ మాసం పురస్కరంచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని మసీదుల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. మసీదులే లేని గ్రామాల్లో కొత్తగా నిర్మాణాలు సైతం చేపడుతున్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని మస్జిద్ లలో పనిచేసే ఇమామ్లకు వేతనాలందిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద వర్గాలకు చెందిన వితంతువులు, దివ్యాంగులతో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలను గుర్తించి నెల, నెలా కొంత మొత్తాన్ని వారికి పింఛన్లుగా అందించి వారికి ఆర్థిక చేయూత నందిస్తూ అండగా నిలుస్తున్నారు.అంతేకాకుండా ప్రతీ సోమ, గురు వారాల్లో నగరంలోని మాతాశిశుసంక్షేమ ప్రసూతి ఆస్పత్రిలో గర్భిణుల కోసం సహాయంగా వచ్చే సుమారు 300 మంది కుటుంబసభ్యులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తమన్నారు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం

- జర్నలిస్టుల కు కేటాయించిన స్థలాన్ని కూడా వదలని కబ్జాదారులు
- అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి
- అధికారులకు ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో గల సర్వేనెంబర్ 887లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఎలాంటి అనుమతులు లేకుండా మాచనపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమ నిర్మాణం చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని మారుతీ నగర్ సర్వే నెంబర్ 887 లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని మూడు రోజుల వ్యవధి లోనే నిర్మాణం చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సర్వేనెంబర్ 887లో గత ఉప ఎన్నికల సమయంలో 30 మంది జర్నలిస్టులకు నివేషణ స్థలాల కొరకు జర్నలిస్టులు ప్రభుత్వాన్ని కోరగా స్పందించిన అప్పటి ఎమ్మెల్సీ పాడికౌశిక్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పటి ప్రభుత్వం కేటాయించింది. అర్హులైన జర్నలిస్టులకు అప్పటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి హయాంలో హుజురాబాద్ ఆర్డీవో రాజారెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట ఎమ్మార్వో రజిని రెడ్డి జర్నలిస్టులకు పట్టాలు పంపిణీ చేశారు. జర్నలిస్టులకు కేటాయించిన స్థలం పక్కనే ఉన్న దారిని ఆక్రమించుకొని మండలంలోని మాచినపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు అక్రమంగా నిర్మాణం చేపట్టి ఇదేమని ప్రశ్నించిన జర్నలిస్టుల నే ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ దురుసుగా ప్రవర్తించడంతో జర్నలిస్టులు గురువారం కబ్జా చేసిన భూమిపై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ జమ్మికుం ఇన్చార్జి తహసిల్దార్ శ్రీనివాస్ పట్టణ సీఐ వరగంటి రవి కి ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటామని జర్నలిస్టులకు హామీ ఇవ్వడం జరిగిందని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన నివేషణ స్థలాన్ని కూడా ఆక్రమించుకొని వారిని బెదిరించడం విడ్డూరంగా ఉందని ప్రతినిత్యం ప్రజా సంక్షేమం కోసం వార్తలు రాసే జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కూడా కబ్జా చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని అధికారులకు విజ్ఞప్తి చేయగా వారు స్పందించారని వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఇల్లంతకుంట మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమన్న గౌడ్, బాలరాజ్ గౌడ్ పరశురాం గౌడ్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అయిత రాధాకృష్ణ సీనియర్ పాత్రికేయులు దేవునూరి శ్రీనివాస్ కుష్ కుమార్ ఎండి రజాక్ కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుంది.
- ప్రభుత్వంపై అనవసరపు నిందలు వేస్తే సహించేది లేదు.
- నీటి ఎద్దడికి కారణం గత ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం..
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న టిఆర్ఎస్ బిజెపి పార్టీలు.
- హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్

**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కనీసం మూడు నెలలు కూడా కాలేదని అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వేగవంతంగా అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం ఆయన నియోజకవర్గంలోని పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపే 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రంలో ప్రజాదారణ పొందుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడమే కాకుండా మహిళలకు ఉచితపస్ ప్రయాణం గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు ఇస్తున్నామని త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను కూడా అందిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని దీనిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష బీఆర్ఎస్ బిజెపి పార్టీలు ఏమి చేయాలో తోచక రైతులను అడ్డం పెట్టుకొని రోజు ఏదో ఒక విధంగా ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన అన్నారు. వరుణుడు కరుణిస్తే నీటి కరువు ఉండదని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే కాంగ్రెస్



ప్రభుత్వం కరువు తెచ్చిందని అవగాహన లేని మాటలతో టిఆర్ఎస్ నాయకులు ప్రజలను రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు రాజును చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన మరోసారి అన్నారు. ప్రాజెక్టుల్లో నీరు నిల్వ లేకుండా ఉండడానికి కారణం గత ప్రభుత్వ నిర్లక్ష్యమే అని ఆయన అన్నారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ప్రజలంతా కూడా కాంగ్రెస్ వైపే ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే బిజెపి టీఆర్ఎస్ పార్టీలు అసత్యపు ప్రచారాలతో పార్టీపై నిందలు మోపుతూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని ఇవన్నీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని త్వరలోనే ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ప్రతిపక్ష పార్టీ నాయకులకు దిమ్మతిరిగే సమాధానం చెబుతారని ఆయన అన్నారు.

## శ్రీసీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఈనెల 15 నుంచి 27వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు గురువారం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో కళ్యాణ మండపం, మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించే స్థలాన్ని అధికారులు పరిశీలించారు...ఈ సందర్భంగా హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ , ఇల్లందకుంట తహశీల్దార్ రాణి, జమ్మికుంట రూరల్ సి ఐ కిషోర్,ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి సుధాకర్ లు కలిసి 17వ తేదీన నిర్వహించబోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగేలా స్థల పరిశీలన చేశారు.. భక్తుల సౌకర్యం కోసం ఆలయ ప్రాంగణం తో పాటు ఆలయం బయట కూడా చలువ పందిళ్ళు, క్యూ లైన్లు, బారీకేడ్లు, పార్కింగ్ స్థలాలు ఏర్పాటు కై పరిశీలన చేశారు.. సీతారాముల కళ్యాణం తో పాటు 24న జరిగే పెద్ద రథం కార్యక్రమానికి భక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకొనుటకు చర్చించారు..ఈ కార్యక్రమంలో అధికారుల వెంట దేవాలయ అధికారులు ఉన్నారు.

## అర్హత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర మాడల్ స్కూళ్ళలో వచ్చే విద్యా సంవత్సరంలో 6వ తరగతి, మిగిలిపోయిన 7 నుండి 10 వ తరగతిలలో అడ్మిషన్లు పొందుటకు అర్హత పరీక్ష ఈ నెల 7 న నిర్వహించుటకు పూర్తీ ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆదేశించారు. 2024-25 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర మాడల్ స్కూళ్ళలో అడ్మిషన్లు పొందుటకు 6 వ తరగతి, మిగిలిపోయిన 7 నుండి 10 వ తరగతిలలో ప్రవేశ పరీక్షను ఈ నెల 7 న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6 వ తరగతిలో చేరుటకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి 10 వ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఆయా కేంద్రాలలో పోలీస్ శాఖ ద్వారా బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యుత్ లో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మెడికల్ కిట్ తో పాటు ఏ.ఎన్.ఎం.లను డిప్యూట్ చేయవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు కోసం నిర్ణీత సమయానికి ముందు విద్యార్థులు రవాణ కోసం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ షెడ్యూల్ ప్రకారం బస్సులను నడిపించాలని అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పరీక్ష నిర్వహించే కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రవేశ పరీక్ష నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించుకోవాలని తెలిపారు. పరీక్షలను నిర్వహించే ప్రాంతాలలో 144 సెక్షన్ విధించాలని సంబంధిత తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

## జమ్మికుంట వర్తక సంఘ అభివృద్ధి పనులకు శ్రీకారం

- అందరి సహకారంతో త్వరలోనే ఏసీ కళ్యాణ మండపం అందుబాటులోకి..
- నిర్మాణ కమిటీ అధ్యక్షులు అయిత మహేష్



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణ వర్తక సంగం నూతన కళ్యాణమండపం నిర్మాణం కొరకు గురువారం నిర్మాణ కమిటీ అధ్యక్షులు అయితా మహేష్ సీనియర్ సభ్యులు పాపయ్య ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వర్తక సంఘం కళ్యాణ మండపం మూతపడి ఉండగా సభ్యులందరూ నిర్ణయించుకుని నూతన ఏసీ కళ్యాణ మండపం నిర్మాణం కొరకు పాత భవనాన్ని మార్పులు చేర్పులు చేస్తూ కొత్త ఏసి కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నామని దీనికి ప్రతి ఒక్క సభ్యులు సహకరించాలని అందరూ సహకరిస్తేనే కళ్యాణ మండపం తొందరగా పూర్తవుతుందని వారు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వర్తక సంఘ భవనానికి కొత్త రూపం తీసుకురాబోతున్నామని ఇది పట్టణ వైశ్యుల కోరిక అని త్వరలోనే అందరికీ అందుబాటులోకి ఆధునిక హంగులతో నిర్మాణాన్ని చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అయిత మహేష్ సీనియర్ సభ్యులు కొండ్లె పాపయ్య అయిత ఓంకారం,రావికంటి నీలకంఠం,ప్రధాన కార్యదర్శి రావికంటి రాజు కుమార్ రావికంటి రవీందర్ కోశాధికారి గంగిశెట్టి శివశంకర్ సీనియర్ సభ్యులు దేవా లక్ష్మీనారాయణ అనంతుల రమేష్ గౌరీశెట్టి యుగేందర్.. గౌరిశెట్టి రమేష్ మంచాల లింగమూర్తి రావికంటి రవీందర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు కొండ్లె నగేష్. గంగిశెట్టి హరి శంకర్ అయిత రమేష్ యాంసాని సంపత్ కుమార్ చందా శ్రీనివాస్ కాసం శ్రావణ్ కుమార్ సంఘ సభ్యులు ఐతు గంగాధర్ సూధం శివ సంకీస గోపి సూధం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సన్‌స్క్రీన్ దుస్తులివి!



కాలు బయటపెడితే చాలు, సూర్యుడి ప్రతాపానికి ఒళ్లంతా భగభగ మండిపోతుంది. ఆ వేడి నుంచి కాపాడుకోవడానికి ముఖంపైనైతే సన్‌స్క్రీన్‌లోషన్ లాంటిది రాసుకుంటాం. మరి శరీరమంతటికీ ఆ రక్షణ కావాలంటే... ఇదిగో అది అందివ్వడానికే వచ్చేశాయి రకరకాల 'యూవీ ప్రొటెక్టివ్ దుస్తులు'! ఎంత ఎండగా ఉన్నా వేసవి కాలంలో బయటకు వెళ్లకుండా ఉంటామా... ఉక్కతో ప్రాణమంతా ఉక్కిరిబిక్కిరయిపోయినా ప్రయాణాలు చేయకుండా ఉంటామా... చేతనయినన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే రోజూ పనులు చేసుకుంటాం. ఎలాగోలా ఊర్లూగట్రా తిరుగుతుంటాం. అది దృష్టిలో పెట్టుకునే మార్కెట్లోనూ వేసవి కోసం ప్రత్యేకం అంటూ వేడిని తప్పించడానికి బోలెడన్ని వస్తువులూ వస్తుంటాయి. ఇప్పుడు వాటి వరసనే ఆ ఎండల తాకిడిని పక్కకు నెట్టడానికి దుస్తులూ వచ్చాయి. వేసవిలో మెడకు పట్టిన చెమటను తుడుచుకోవడానికి పుట్టుకొచ్చిన స్కార్ఫ్, ఇంకా టోపీ, గ్లౌవుజుల్లాంటివి ఎప్పటి నుంచో ఉన్నాయి కదా. మరి ఈ దుస్తుల్లో కొత్తేమిటీ అంటారేమో... ఇవన్నీ కూడా యూపీఎఫ్ (అల్ట్రావయొలెట్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్) టెక్నాలజీతో ఉండే డ్రెస్సులు మరి. సాధారణంగా సూర్యుడి నుంచి వచ్చే అతినీల లోహిత కిరణాలు నేరుగా చర్మం మీద పడకుండా సన్‌స్క్రీన్ లోషన్లు, క్రీములు రాసుకుంటాం. ఈ దుస్తులు కూడా అదే పని చేస్తాయి. మన శరీరానికి యూవీ కిరణాల వల్ల ఏ ఇబ్బంది కలగకుండా అడ్డుకుంటాయి.

**రకరకాలు...** పిల్లల నుంచి పెద్దల వరకూ అందరి అవసరాలకూ తగ్గట్టుగా ఈ యూవీ ప్రొటెక్టివ్ డ్రెస్సులు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో చొక్కాలూ, టోపీలతో సహా ఉండే సన్‌స్క్రీన్ జాకెట్లూ, ప్యాంట్లూ, టీషర్టులూ చాలానే వచ్చాయి. ఇంకా యూపీఎఫ్ 50ప్లస్ ఉండే సన్ షాల్స్, యాంటీ యూవీ విమెన్ సన్‌స్క్రీన్ స్కార్ఫ్లు, క్యాప్స్, ష్రగ్స్, మాస్క్లు, గ్లౌజెస్... లాంటివెన్నో కూడా రకరకాల సైజుల్లో రంగురంగుల్లో దొరుకుతున్నాయి. అతినీలలోహిత కిరణాల్ని గ్రహించే దారపు పోగులతోనే వీటన్నింటినీ తయారుచేస్తారు. అందుకే వీటిని ధరించినప్పుడు సూర్యుడి నుంచి వచ్చే ప్రమాదకరమైన కాంతి నేరుగా మన శరీరానికి తగలదన్నమాట. హుడీ, జాకెట్ లాంటి వాటిల్లో అయితే సన్‌స్క్రీన్ ప్రొటెక్షన్‌తో పాటూ కాస్త దళసరిగా ఉండే ఆ దుస్తులు వేసుకున్నప్పుడు ఉక్కగా ఉండకుండా కూలింగ్ టెక్నాలజీనీ కలుపుతారట. అందుకే అటు వేడి నుంచి రక్షణనీ చల్లదనాన్నీ కూడా ఇస్తాయి. ఇవన్నీ చూడ్డానికి మామూలు ఫ్యాషన్ డ్రెస్సుల్లాగే కనిపించినా... ఎండలోకి వెళ్ళినప్పుడు వీటి ఉపయోగమేంటో అర్థమవుతుంది. సాధారణంగా రెండు గంటల వరకూ మాత్రమే పనిచేసే సన్‌స్క్రీన్‌లోషన్ల కన్నా ఈ దుస్తుల వల్ల మంచి లాభమే ఉంటుంది. మండే ఎండలో స్టైలిష్ టోపీ, స్కార్ఫ్లకు బదులుగానో... ప్రయాణాల్లో ఎప్పుడూ వేసుకునే చొక్కాల స్థానంలోనో... ఈ యూపీఎఫ్ దుస్తుల్ని ట్రై చేసి చూడండి, రెండు రకాలుగా పనిచేస్తాయి!

అవని

## ముల్లంగి పరోటా తయారీ విధానం



ముల్లంగి పరోటా కావలసిన పదార్థాలు: గోధుమపిండి: రెండు కప్పులు, ముల్లంగి తురుము: ఒక కప్పు, పచ్చిమిర్చి: రెండు, అల్లం: అంగుళం ముక్క, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్ మసాలా: ఒక టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా, నూనె: సరిపడా.

**ముల్లంగి పరోటా తయారీ విధానం:** ముందుగా గోధుమపిండిలో ఉప్పు, ఒక టేబుల్‌స్పూన్ నూనె వేసి తగినన్ని నీళ్లుపోసి చపాతీ పిండిలా కలిపి అరగంటపాటు నానబెట్టుకోవాలి. ముల్లంగి తురుములోని నీళ్లను గట్టిగా పిండి పెట్టుకోవాలి. ఒక గిన్నెలో ముల్లంగి తురుము, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, అల్లం, ఆమ్‌చూర్, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కారం, చాట్‌మసాలా, తగినంత ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడు గోధుమపిండి తీసుకుని కొద్దిగా ఒత్తుకుని మధ్యలో ముల్లంగి తురుము పెట్టి అంచులు మూసి పరోటాలా ఒత్తుకోవాలి. పెనం వేడయ్యాక రెండువైపులా నూనెవేసి కాల్చుకుంటే ముల్లంగి పరోటా సిద్ధం.

# నడకతో ఆరోగ్య (ఆనందం) బాట

## (నడక మానవ శరీరానికి దివ్య ఔషధం)

నడక అనేది సహజ సిద్ధ చర్య నడకకు ఎలాంటి ఖర్చు లేకుండా నడువవచ్చు . నడక ఎక్కడైన ఎప్పుడైన చేయవచ్చు. శరీరానికి దివ్య ఔషధం నడక అని మనపూర్వీకులుచెప్పేవారు .ఆధునిక హైటెక్ కాలం లోకూర్చొని చాలా సమయం గడుపుతున్నారు.. ఇది వారి ఆరోగ్యం పై చెడు ప్రబావం చూపుతుంది. ఉరుకుల పరుగులతో జీవితం గడుపుతున్నారు.



**ఆధునికత యాంత్రిక జీవనం...** ఆధునిక కాలంలో' రావాణా సౌకర్యాలు విస్తృతంగా పెరిగిపోయాయి. అన్ని రంగాలలో యాంత్రికత పెరిగింది. మానవుడు నడకను శారీరక శ్రమను మరిచిపోయాడు. ఇటీవల ఊబకాయం 'మధుమేహం గుండె పోటు' రక రకాల వ్యాధులు మనుషులను వేధిస్తున్నాయి.

**నడక ఆరోగ్యకరమైన జీవన శైలి...** ఆరోగ్యకరమైన జీవనం సాగాలనే అవగాహనతో చాలా మంది ఏదో ఒక వ్యాయామాన్ని ఎంచుకుంటున్నారు. అందులో సులువైనది అందరు ఎంచుకునేది ఉదయం నడక ఉదయం సాయంత్రం నడిచే వల్ల సంఖ్య పెరిగింది .

**వాకింగ్ క్లబ్స్ ఏర్పాటు...** నగరాల్లో మెట్రోపాలిటన్ సిటిలలో ని ప్రజలు పార్కుల్లో వాకింగ్ క్లబ్బులు ఏర్పాటు చేసుకొని నడక జీవన శైలి లో ఒక భాగం చేసుకునే వాతావరణం వర్ధిల్లుతుంది.

**నేషనల్ వాకింగ్ డే...** అమెరికన్ హార్ట్ అసోసియేషన్ వారు ప్రజల్లో ఆరోగ్యకర జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో 2007 లో వాకింగ్ డే ప్రారంభించారు. ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో మొదటి బుధవారంలో నేషనల్ వాకింగ్ డే ప్రపంచములో అన్ని దేశాల్లో జరుపుతారు.

**ఆత్మీయ ముచ్చట్లు...** మైదన ప్రాంతాలలో 'పార్కుల్లో నడక' వ్యాయామం చేసే విశ్రాంత ఉద్యోగులు వివిధ వృత్తులు చేసిన సీనియర్ సిటిజన్స్ ఒక చోట కూర్చుండి. ముచ్చట్లు పెట్టుకుంటు గ్రామ' రాష్ట్ర' జాతీయ 'అంతర్జాతీయ స్థాయిలో సంభవిస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న మార్పులు మరియు స్థానిక 'రాష్ట్ర జాతీయ 'అంతర్జాతీయ రాజకీయాల మీధ చర్చించు కుంటారు. ఒకరికి ఒకరు తమ భావాలను పంచుకొనిస ఆత్మీయతను పెంచు కుంటారు.గత కాలాన్ని వర్తమానానికి పోల్చుకుంటుస భవిష్యత్తు ఎలా ఉంటుందో విశ్లేషించుకుంటు వ్యంగ్యాస్త్రాలు సంధించు కుంటు నవ్వుతూ నవ్విస్తూన ఆహ్లాదకర వాతావరణం సృష్టిస్తారు. నవ్వుతూ నవ్విస్తూ ఆహ్లాదకర వాతావరణం సృష్టిస్తూ మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంచుకుంటారు.

**నడక ప్రయోజనాలు...** 1) నడక వ్యాయామంలో ప్రధానమైంది. నడక ఒత్తిడి ఆందోళనను తగ్గిస్తుంది. విశ్వాసం' మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

2) ప్రతి రోజూ లేదా వారానికి 5 రోజులు తప్పక నడవాలి. నడవడం వల్ల బరువు తగ్గుతుంది. కొలస్ట్రాల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.నిద్ర పడుతుంది.స

3) ప్రతి రోజూ కనీసం 30బి 40 నిమిషాలు నడవాలి( ప్రతి కి '.మీ కు1000నుండి 1200 అడుగులు నడవాలి)ష

4) నడక వల్ల రోజంత ఉత్సాహంగా వుంటుంది. 20 నిమిషాలు నడవడం వల్ల బ్లడ్.సుగర్ ' బ్లడ్ ప్రెషర్ తగ్గుతాయని వైద్య పరిశోధనలు తెలుపుతున్నాయి.



5)గుండె జబ్బులు' స్ట్రో క్స్ ' మధుమేహం కొన్ని రకాలస క్యాన్సర్లు ప్రమాదం తగ్గుతుంది.

6) మానసిక ఒత్తిడి నిరాశ ఆందోళన 'కుంగుపాటు తగ్గి. మనసు కుదుట పడుతుంది.

7) జ్ఞాపక శక్తి పెరుగుతుంది. మానసిక భావోద్వేగ ఆరోగ్యం కుదుట పడుతుంది.

8)వ్యాధి నిరోధ శక్తి పెరిగి రక్త ప్రసరణ మెరుగు పడుతుంది.

9)కీళ్ల స్థిరత్వం కదలికలు ఆరోగ్యం పెరుగుతుంది.

10) కండరాలు ఎముకలు బలపడతాయి. విటమిన్" డి"నీ మెరుగుపరుస్తుంది. పేగుల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. నడక వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది.

11/అల్జీమర్స్ వ్యాధి ప్రమాద తీవ్రత తగ్గుతుంది.

12)వృత్తిలో ఏకాగ్రత పెరుగుతుంది.

13) నడక ఆయుస్సు పెంచుతుంది. నడక వల్ల 16 ఏళ్ల నుండి 20 సంవత్సరాల వరకు ఆనందంగా జీవించవచ్చు. ఎంత ఎక్కువ నడిస్తే మరణాన్ని అంత దూరంగా తరిమివేయవచ్చు.

**నడక ప్రయోజనాలు చైతన్య సదస్సులు...** స్థానిక' రాష్ట్ర 'కేంద్ర' ప్రభుత్వాలు క్రీడా సాంస్కృతిక శాఖ వివిధ స్థాయిల్లో వయసుల వారీగా నడక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వాలి. స్వచ్ఛంద సంస్థలు' మహిళా సంఘాలు' యువజన సంఘాలు' వాకింగ్ క్లబ్స్ నడక ప్రయోజనాల మీధ అవగాహన సదస్సులు చైతన్య సమావేశాలు నిర్వహించాలి.

నడక మొదట నెమ్మదిగా నడవాలి .30 నిమిషాలు నడవాలి. వాకింగ్ గ్రూపులో చేరాలి. గ్రూపులో చేరితే నడువాలనే ఉత్సాహం వస్తుంది. ప్రతి వ్యక్తి నడకను తమ జీవనశైలిగా ఎంచుకోవాలి. ఆనందాన్ని ఆరోగ్యాన్ని అందించే నడకను మరవద్దు. నడక నవ్వ నవ జీవన సౌందర్యం కావాలి.

**నేదునూరి కనకయ్య - 9440245771**

మార్కెట్

## ఎల్ఐసీ సాధించిన విజయాలను ఉద్యోగులతో పంచుకున్న జోనల్ మేనేజర్




**హైదరాబాద్, (నినాదం న్యూస్):** ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ సాధించిన విజయాలను జోనల్ మేనేజర్ ఎల్.కె.శ్యాంసుందర్ ఈరోజు ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారితో పంచుకున్నారు. వినియో గదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, ఎల్ఐసి కార్యాలయాలను 2024 మార్చి 30 మరియు 31 తేదీల్లో సాధారణ పని గంటల ప్రకారం తెరిచి ఉంచిందనీ, దీంతో జోన్ వ్యాప్తంగా ఈ రెండు రోజుల్లో భారీ స్థాయిలో లావాదేవీలు జరిగాయని ఆయన తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ఉద్యోగులందరూ అంకితభావంతో పని చేసి వినియోగదారులకు సేవలందించినందుకు వారిని జోనల్ మేనేజర్ అభినందించారు.

# పసిడి భగభగలు..

### రూ.70వేల మార్క్‌ను దాటిన 10 గ్రాముల బంగారం ధర



దేశంలో పసిడి ధరల జోరు కొనసాగుతోంది. రోజురోజుకూ బంగారం ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతూ ఆల్‌టైం గరిష్ఠ స్థాయికి చేరుకుం టున్నాయి. తాజాగా పది గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర ఏకంగా రూ.70 వేల మార్క్‌ను దాటింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. గురువారం ఉదయం (ఏప్రిల్ 4) 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర సుమారుగా రూ.70,620కి చేరింది. అదే సమయంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.64,750గా ఉంది. ఇక వెండి ధరలు కూడా రోజురోజుకూ భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.82,000 చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో దేశీయంగా ధరలు బలపడుతున్నట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.


# ఆల్ టైమ్ హైకి చేరిన సూచీలు..

### 350 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్



దేశీయ బెంచ్ మార్క్ సూచీలు గురువారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో దేశీయ మార్కెట్లు ఉత్సాహంగా మొదలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,413.82 పాయింట్ల వద్ద లాభంతో మొదలైంది. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ మరోసారి జీవనకాల గరిష్ఠానికి చేరుకున్నది. సెన్సెక్స్ ఇంట్రాడేలో 73,485.12 పాయింట్ల కనిష్ఠానికి తాకగా.. గరిష్ఠంగా 74,501.73 పాయింట్ల చేరుకొని ఆల్ టైమ్ హైకి పెరిగింది. చివరకు 350.81 పాయింట్ల లాభంతో 74,227.63 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం జీవితకాల గరిష్ఠానికి చేరుకున్నది. క్రితం సెషన్‌తో పోలిస్తే నిఫ్టీ 22,592.10 వద్ద లాభంతో మొదలైంది. ఆ తర్వాత ఒడిదొడుకులను ఎదుర్కొన్నది. చివరకు 80 పాయింట్ల లాభంతో 22,514.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,342 షేర్లు పురోగమించగా.. 1,361 షేర్లు పతనమయ్యాయి. మరో 101 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐషర్ మోటార్స్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఓఎన్‌జీసీ, శ్రీరామ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, బీపీసీఎల్, భారతీ ఎయిర్‌టెల్ నష్టాల్లో ముగిశాయి. బ్యాంక్, పవర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ 0.5-1 శాతం, పీఎస్‌యూ బ్యాంక్, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 0.7-1.6 శాతం దిగజారాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# 500 మంది ఉద్యోగులను తొలగించనున్న బైజూస్..




ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఈ నేపథ్యంలో దాదాపుగా 500 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. ఈ తొలగింపు ప్రక్రియ 15-20 రోజుల క్రితమే ప్రారంభమైందని తెలుస్తోంది. దాదాపుగా 500 మంది ఉద్యోగులపై ఈ ప్రభావం ఉండనుంది. తాజాగా ఉద్యోగాల కోత సేల్స్ ఫంక్షన్స్, టీచర్లు, ట్యూషన్ సెంటర్లపై ప్రభావం చూపుతోంది. అయితే, అధికారికంగా బైజూస్ నుంచి మాత్రం ఎలాంటి సమాచారం లేదు. కొంతమంది సిబ్బందికి ఫోన్ల ద్వారా తాజా పరిణామాల గురించి తెలియజేశారు. అక్టోబర్ 2023లో ప్రకటించిన బిజినెస్ రీస్ట్రక్చరింగ్ లో భాగంగా మెరుగైన నగదు ప్రవాహ నిర్వహణ, ఆపరేటింగ్ స్ట్రక్చరింగ్, ఖర్చులను తగ్గించుకునే ప్రక్రియలో చివరి దశలో ఉన్నామని బైజూస్ ప్రతినిధి చెబుతున్నారు. నలుగురు విదేశీ పెట్టుబడిదారులతో కొనసాగుతున్న వ్యాజ్యం కారణంగా కంపెనీ అసాధారణ పరిస్థితిని ఎదుర్కొంటుందని, ఇక్కడ ప్రతీ ఉద్యోగి, ఎకో సిస్టమ్ తీవ్రంగా ఒత్తిడికి గురవుతోందని చెప్పారు. వ్యాపార పునర్నిర్మాణంలో భాగంగా దాదాపుగా 4500 మందిపై ప్రభావం చూపుతుందని ఇంతకుముందు బైజూస్ చెప్పింది. ఆ తర్వాత 2023 అక్టోబర్-నవంబర్‌లో 2500-3000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇప్పటి వరకు 3000-3500 మంది ఉద్యోగులు ప్రభావితమయ్యారని అనుకుంటే, మరో 1000-1500 మందిని తొలగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మార్చి వేతనాల పంపిణీలో జాప్యం ఏర్పడుతుందని ఇటీవల కంపెనీ తన ఉద్యోగులకు చెప్పింది. బైజూస్ సీఈఓ రవీంద్రన్‌తో సహా సహవ్యవస్థాపకులను తొలగించి, కొత్త బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ.. పెట్టుబడిదారుల సమూహం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ముందు పిటిషన్ దాఖలు చేసింది. కోవిడ్ మహమ్మారి సమయంలో ఓ వెలుగు వెలిగిన బైజూస్, తర్వాత ఫిజికల్ క్లాసులు ప్రారంభం కావడం, ఆకాష్ కొనుగోలు చేయడంతో కంపెనీ ఆర్థిక ఇబ్బందులకు గురైంది.

## లగ్జరీ మాన్షన్‌ను విక్రయించిన ఇషా అంబానీ..

### భారీ ధరకు కొనుగోలు చేసిన హాలీవుడ్ స్టార్ జంట



ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ముద్దుల తనయ ఇషా అంబానీ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. రిలయన్స్ రీటైల్స్ వ్యాపారాన్ని విజయవంతంగా నడిపిస్తూ తండ్రికి తగ్గ తనయగా పేరు సంపాదించుకుంది. ఇక ఇషాకు ప్రముఖ బిజినెస్ మెన్ ఆనంద్ పిరమాల్‌తో వివాహం జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ జంటకు సంబంధించి ఓ వార్త ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. ఈ జంటకు విదేశాల్లో అత్యంత విలువైన ప్రాపర్టీస్ ఉన్న విషయం తెలిసిందే. అయితే, లాస్‌ఏజెంల్స్‌లో ఉన్న ఓ మాన్షన్ ను ఇషా ఆనంద్ జంట విక్రయించినట్లు సమాచారం. అత్యంత విలాసవంతమైన ఇంద్రభవనంలాంటి ఈ మాన్షన్‌ను అమెరికన్ స్టార్ సింగర్ జెన్నీఫర్ లోపేజ్ బెన్ అఫ్లెక్ జంట కొనుగోలు చేసిందంట. ఈ ఇంటిని దక్కించుకునేందుకు గతేడాది జూన్‌లో జెన్నీఫర్ జంట రూ.500 కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. లాస్ ఏంజెల్స్‌లోని బెవర్లీ హిల్స్ నడిబొడ్డున ఉన్న ఈ మాన్షన్‌ను 38,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 5.2 ఎకరాల్లో నిర్మించారు. ఇందులో మొత్తం 12 బెడ్‌రూమ్‌లు, 24 బాత్‌రూమ్‌లు, ఒక ఇండోర్ పికిల్‌బాల్ కోర్ట్, జిమ్, సెలూన్, స్పాలు, 155 అడుగుల పొడవైన ఇన్ఫినిటీ పూల్, అవుట్‌డోర్ కిచెన్ వంటివి ఉన్నట్లు తెలిసింది. ఇక ఈ మాన్షన్‌తో ఇషా అంబానీకి ఉన్న అనుబంధం చాలా ప్రత్యేమైనదిగా చెప్పొచ్చు. ఎందుకంటే 2022లో ఇషా తన ప్రెగ్నెంట్ టైమ్ మొత్తం తల్లి నీతా అంబానీతో కలిసి ఈ ఇంట్లోనే గడిపిందట. అదే ఏడాది నవంబర్‌లో ఇషా ఇద్దరు పిల్లలు కృష్ణ, ఆదిత్యకు జన్మనిచ్చింది. డెలివరీ అనంతరం ఇండియాకు తిరిగి వచ్చేసింది. ఇప్పుడు ఆ ఇంటినే జన్నీఫర్ జంటకు విక్రయించినట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే అంత ఖరీదైన మాన్షన్‌ను ఇషా ఎందుకు విక్రయించిందనే విషయం మాత్రం తెలియరాలేదు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం | తెలంగాణ
5-4-2024
www.ninadam.co.in

## పీడిత, తాడిత వర్గాల అభ్యున్నతే లక్షంగా

# తన జీవితాన్ని అర్పించిన బాబూజీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04 (నినాదం న్యూస్)** పీడిత, తాడిత వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాన్ని అర్పించిన గొప్ప యోధుడు బాబు జగ్జీవన్ రామ్ (బాబూజీ) అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి (ఏప్రిల్ 5) సందర్భంగా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాలు, స్వాతంత్ర్యానంతరం దేశ పునర్నిర్మాణంలో ఆయన పోషించిన అద్వితీయమైన పాత్రను మంత్రి సురేఖ స్మరించుకున్నారు. భారత ఉపప్రధానిగా, కార్మిక మంత్రిగా, ఆహార, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా ఎన్నో శాఖలను సమర్థవంతంగా నిర్వహించి భారతదేశ పురోగమనంలో ప్రభావంతమైన పాత్రను బాబూజీ పోషించారని అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటానికి గుర్తుగా ప్రతి ఏటా ఏప్రిల్ 5 న సమతా దివస్ (సమానత్వ దినోత్సవం) ను జరుపుకుంటున్నామని మంత్రి తెలిపారు. భారత రాజకీయాల్లో ఆయనది చెరగని ముద్ర అని, యువ నాయకత్వానికి బాబూ జగజ్జీవన్ రామ్ స్ఫూర్తిప్రదాతగా నిలుస్తారని, బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శాలను, సిద్ధాంతాలను ఆవాహన చేసుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అహరహం శ్రమిస్తున్నదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

## మధ్యతరగతి ప్రజానీకానికి అపోలో రీచ్‌లో నూతన హెల్త్ ప్యాకేజీలు



**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్)** ఉత్తర తెలంగాణలోని ప్రధాన పట్టణమైన కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల అపోలో హాస్పిటల్ అనుబంధ సంస్థ అయిన అపోలో రీచ్ హాస్పిటల్, కరీంనగర్ లో గురువారం రోజున సాధారణ, మధ్యతరగతి ప్రజానీకానికి అన్ని వర్గాలకు ఆర్థికంగా వెసులుబాటు ఉండేటట్టు 2 నూతన హెల్త్ చెక్ ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. వాటిలో మొదటగా అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్ స్పైన్ కేర్ వెల్నెస్ ప్యాకేజ్ రూ. 5,999 ధరతో ఎమ్మారై స్కానింగ్ ఏ కాకుండా వివిధ రకాల రక్త పరీక్షలు వెన్నుపాము కు సంబంధించిన సమస్యలను వాటికి గల కారణాలను అంచనా వేయుటకు ఈ ప్యాకేజీలో పెట్టడం జరిగింది. దీనితోపాటు న్యూరో సర్జన్ యొక్క సంప్రదింపులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుంది, రెండవ ప్యాకేజీ వివరాలలోకి వెళితే గడిచిన గత రెండు శతాబ్దాల కాలంలో యుక్త వయసులోనే సాధారణ ప్రజానీకం వివిధ కారణాల చేత జీవన విధానంలో కాలుష్యకారకాల చేత ఊబకాయంతో తీవ్రమైన మోకాళ్ళ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇట్టివారిని దృష్టిలో ఉంచుకొని అపోలో రీచ్ కరీంనగర్ నీ పెయిన్ వెల్నెస్ ప్యాకేజ్ వివిధ రకాల ఎక్స్రేరే రక్త పరీక్షలు 1,499 రూపాయలకే అందించడం జరుగుతుంది. హాస్పిటల్ పరిపాలకుడు డాక్టర్ నాగ సతీష్ మాట్లాడుతూ, పై తెలిపిన రెండు ప్యాకేజీలు మోకాళ్లు వెన్నుపాము కు సంబంధించిన సమస్యలను ఎంతో సమర్థవంతంగా గుర్తించ గలుగుతాయని ప్యాకేజీలో స్కానింగ్ రక్త పరీక్షలే కాకుండా సంబంధిత వైద్య నిపుణుల సంప్రదింపులు కూడా ఉచితంగా అందించడం జరుగుతుందని అందరికీ అందుబాటులో ఉండేటట్లు ఇట్టి ప్యాకేజీ ధరలు కూడా నిర్ధారించడం జరిగిందని, కావున సాధారణ ప్రజానికం యొక్క ప్యాకేజీ ను ప్రజలు పెద్ద ఎత్తున ముందటికి వచ్చి సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా కోరినారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నినాదం సీఈవో మోహన్





**మంచిర్యాల ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా రామ కృష్ణాపూర్ పట్టణంలో నినాదం స్టేట్ బ్యూరో దుస్స శివప్రసాద్ కుమారుడు శశాంక్ ప్రహర్ష,ఫిలియా వివాహ వేడుకలకు పత్రిక సిఈఓ మోహన్ పూసాల ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. అదేవిధంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బ్యూరో నరేష్‌కు చెందిన నివృత్ చిట్ ఫండ్స్ కార్పోరేట్ కార్యాలయాన్ని సైతం ఆయన సందర్శించారు. తన కార్యాలయానికి తొలిసారిగా విచ్చేసిన సిఈఓ ను ఉమ్మడి ఆదిలాబాద్ టీం సభ్యులు శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో నరేష్,మంచిర్యాల ప్రతినిధి వెంకటేష్,జర్నలిస్టులు పూసాల రవి,సంఘి రవి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ గెలుపు తథ్యం : ఈటల



**ఆల్వాల్, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** మల్కాజ్‌గిరిలో రోడ్‌షోలో పాల్గొన్న ప్రధాని మోదీ.. దేశంలోని లోక్‌సభ స్థానాలలో 400 సీట్లు గెలవడం ఖాయమని, అందులో మల్కాజ్‌గిరి తప్పకుండా ఉంటుందని మల్కాజ్గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గురువారం కంటోన్మెంట్ పరిధి లాల్ బజార్‌లో అల్పాహారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల క్యాండిడేట్స్ గత ఐదేళ్లుగా ఇప్పటి వరకూ ఈ ప్రదేశాలకు రాలేదని, ఈ విషయం మీకందరకూ తెలుసునన్నారు. ఇక్కడ ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా అవన్నీ కేంద్రప్రభుత్వం చేసినవేనని, ప్రధాని మోదీ పేదల కష్టాలు స్వయంగా అనుభవించారని తెలిపారు. మనదేశం చంద్రున్ని తాకుతోంది, కానీ దేశ మహిళలకు కనీసం టాయిలెట్లు కూడా లేని పరిస్థితి ప్రధానిని కలచి వేసిందన్నారు. వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికి దేశవ్యాప్తంగా మహిళలకు స్వచ్ఛభారత్ మిషన్ పేరుతో టాయిలెట్లు కట్టించారని, పేదలకు ఎలాంటి అకౌంట్లు లేని స్థితి నుండి ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ధన్ జన్ యోజన ద్వారా జీరో బ్యాంకు ఎకౌంట్లు తెరిపించిన ఘనత మోదీదేనని వెల్లడించారు. నేడు ప్రతీ చిన్న వ్యాపారి వద్దా ఫోన్ పే, గూగుల్ పే వంటివి ఉన్నాయంటే అది మోదీ చలవేనని, నేడు పెద్ద పెద్ద దేశాలైన అమెరికా వంటి దేశాలు సైతం డిజిటల్ ట్రాన్సాక్షన్స్ అమలు చేయాలంటే పదేళ్లు పట్టిందని, కానీ భారత్‌లో కేవలం మూడేళ్లలో దానిని ప్రధాని మోదీ సాధించారని స్పష్టం చేశారు. అయోధ్య శ్రీరామమందిరం ధ్వంసం తర్వాత తిరిగి నిర్మించబడుతుందని ఎవ్వరూ కలలో కూడా అనుకోలేదని, అలాంటి అసాధ్యమైన పనిని కేవలం మూడేళ్లలో సాధించారని పేర్కొన్నారు. గతంలో ప్రపంచంలో అమెరికా ప్రెసిడెంట్ మాత్రమే బలమైన నేతగా గుర్తించబడ్డారు. కానీ నేడు ప్రపంచంలో బలమైన నేత ఎవరనే సర్వే చేస్తే భారత ప్రధాని నరేంద్రమోదీ పేరే ప్రముఖంగా వినిపిస్తోందన్నారు. నేడు మేకిన్ ఇండియా పేరుతో మొబైల్స్ మొదలుకొని, ఆపరేషన్ పరికరాలు, మిస్సైల్స్, రాకెట్లతో సహా భారత్‌లో రూపొందించబడుతున్నాయని, కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు వేల సంఖ్యలో మరణిస్తుంటే, ఇతర దేశాల నేతలు మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. కానీ ప్రధాని మోదీ భారత ప్రజల్లో ధైర్యం నింపి, ప్రజలందరికీ ఉచితంగా ఆహారం అందించారని వ్యక్తం చేశారు. దేశప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందించారని, కరోనా నుండి వేగంగా కోలుకున్న దేశంగా భారత్ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అందుకే మన పార్లమెంట్ నియోజక వర్గంలో 38 లక్షల మంది ప్రజలు ఆలోచించండని, నాడు కరోనా కాలంలో ధైర్యంగా పేషంట్ల వద్దకు వెళ్లి పరామర్శించిన మంత్రిని నేనే కావచ్చని చెప్పారు. మన మల్కాజ్‌గిరికి కావలసిన సకల సౌకర్యాలు కేంద్రప్రభుత్వం ద్వారా సాధిస్తానని ప్రమాణం చేస్తున్నాని, ఈ ప్రదేశంలో అన్ని సంఘాల నుండి వచ్చిన ప్రజలందరికీ ఇదే విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఒక దీపం వేల దీపాలను వెలిగించినట్లు, ఒకరు పదిమందికీ ఈ విషయంలో ఉత్తేజం చేస్తే అందరూ బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఒక దేశం ఒకే చట్టాన్ని తీసుకువచ్చిన వ్యక్తి నరేంద్రమోదీ మాత్రమేనని. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇలాంటి ప్రధానిని చూడడం ఇదే ప్రథమమని దేశ ప్రజలు అంటున్నారన్నారు. యువత అందరూ మోదీని మళ్లీ ప్రధానిగా కోరుకుంటున్నారని, ఇతర దేశాల నుండి కూడా ప్రధాని మోదీని సాదరంగా ఆహ్వానిస్తున్నారని, రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కానీ, ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధంలో కూడా ప్రధాని మోదీ సలహాలను వారు కోరుకుంటున్నారని వివరించారు. మొట్టమొదటి సారి యూఏఈలో హిందూ దేవాలయాన్ని ఏర్పాటు చేసింది ప్రధాని మోదీయేనని, మీఇళ్లకు బీజేపీ కార్యకర్తలు రాకపోయినా, మీకు పోలింగ్ బూత్‌ల సమాచారం ఇవ్వకపోయినా.. కానీ నేడు ప్రతీ ఇంట్లో మోదీ అభిమానులున్నారని, వారే బీజేపీకి ప్రచార కర్తలుగా మారారన్నారు. ఎవరెన్ని చెప్పినా ఈ పార్లమెంట్ ఎలక్షన్లలో బీజేపీకే ఓటేస్తామని చెప్తున్నారని, మరోసారి ప్రధాని మోదీని ఇష్టంగా గెలిపించుకుంటామని నినాదాలు చేస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయండి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్



**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం న్యూస్):** ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకే నిర్వాహకులు, అధికా రులు వరిధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అంతకంటే తక్కువ ధరకు కొనుగోలు చేయ వద్దని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం మానకొండూర్ వ్యవ సాయ మార్కెట్ యార్డులో ది హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ప్రారం భించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వము ఏ గ్రేడ్ రకం క్వింటాల్ ధాన్యానికి రూ. 2203, సాధారణ రకం ధాన్యానికి రూ. 2183 ధర నిర్ణయించిం దని తెలిపారు. ఈ ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించా లని, తద్వారా కనీస మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. రైతులు మధ్యవర్తుల దోపిడీకి గురి కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో హమాలీలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనిచేయాలని తెలిపారు. వడదెబ్బ బారిన పడ కుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను వారికి అందుబా టులో ఉంచాలని పేర్కొన్నారు. వరి ధాన్యానికి తేమ 17 శాతం వచ్చేలా చూసి కొనుగోలు కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ సూచించారు. కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడ కుండా మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా వ్యవసా య అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, సివిల్ సప్లై డీఎం రజినీకాంత్, డీసీఎస్ఓ గౌరీ శంకర్, తహసీల్దార్ రాజు, ఎంపీడీవో నర్సయ్య, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హాకా ప్రతినిధి లక్ష్మణ్, పలువురు అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అసూయ పుట్టిస్తున్న అనసూయ ఫోటోలు

అనసూయ ఏమి చేసినా వైరల్ అవుతూ ఉంటుంది. ఏదైనా మాట్లాడినా లేక ఫోటో ఏదైనా పెట్టినా సామాజిక మాధ్య మాల్లో వైరల్ అవుతూ ఉంటాయి. ఇప్పుడు ఆమె తాజాగా తన ఫోటోలు అభిమానుల కోసం తన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు, అవి వైరల్ అవుతూ వున్నాయి. అనసూయ సామాజిక మాధ్యమాల్లో ఎటువంటి ఫోటో పెట్టినా వైరల్ అవుతూనే ఉంటుంది. అందులోకి కొంచెం అందంగా, గ్లామర్ గా వుండే ఫోటోలు పెడితే ఇంకా చెప్పనక్కరలేదు, అవి ఇంకా వైరల్ అవుతాయి. కొన్ని రోజుల క్రితం అనసూయ ఒక బ్యూటీ సలోన్ ప్రారంభోత్సవానికి వెళ్లారు. అక్కడ సలోన్ ఓపెన్ చేసినప్పుడు ఫోటోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ తరువాత అనసూయ తన ఫోటోలు కూడా కొన్ని తన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. అవి కూడా ఇప్పుడు బాగా వైరల్ అవుతున్నాయి. అలాగే ఈమధ్య ఒక యూట్యూబ్ ఛానెల్ కి ఇంటర్వ్యూ కూడా ఇచ్చిన అనసూయ తన సామాజిక మాధ్యమాల్లో ఎందుకు ఏడుస్తున్న వీడియోస్ పెట్టవలసి వచ్చిందో కూడా వివరణ ఇచ్చారు. అలాగే ఈమధ్యనే ఆమె నటించిన 'రజాకార్' సినిమా విడుదలై పాజిటివ్ రివ్యూస్ తెచ్చుకుంది. అందులో అనసూయ ఒక పాటలో కనిపించడమే కాకుండా, ఆ తరువాత వచ్చిన ఒక గొప్ప సన్నివేశంలో నటించి మెప్పించింది. ఈ సినిమాలో ఆమె పాత్ర నిడివి చాలా చిన్నదే అయినా అనసూయకి పేరు మాత్రం బాగా వచ్చింది. ఇప్పుడు 'పుష్ప 2' సినిమాలో కూడా అనసూయ కనబడబోతోంది. ఇందులో ఒక నెగటివ్ పాత్రలో అనసూయ కనపడుతుంది. 'పుష్ప' మొదటి భాగంలో అనసూయ పాత్ర కన్నా, రెండో పార్టులో ఇంకా ఎక్కువ ఉంటుంది అని అంటున్నారు. సుకుమార్ ఈ సినిమాకి దర్శకుడు, అల్లు అర్జున్ కథానాయకుడు. రష్మిక మందన్న కథానాయిక. ఆగస్టు 15న ఈ సినిమా విడుదలవుతోంది. ఏప్రిల్ 8న కథానాయకుడు అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుండి ఒక టీజర్ వస్తుంది అని ఈ చిత్ర నిర్వాహకులు ప్రకటించారు, ఈ సినిమా కోసం అర్జున్ అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. మరి ఈ టీజర్ లో ఈ సినిమాలో వున్న మిగతా పాత్రలు అంటే అనసూయ, రావు రమేష్, ఫహద్ ఫాజిల్ లను కూడా చూపెడతారా, లేక ఒక్క అల్లు అర్జున్ నే చూపిస్తారా అనేది ఏప్రిల్ 8న తెలుస్తుంది.

# నిఖిల్ తాజా చిత్రం 'స్వయంభూ'

## నభానటేశ్ స్టిల్ విడుదల







టాలీవుడ్ యువ కథానాయకుడు నిఖిల్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'స్వయంభూ'. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా.. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్నారు. ఇక ఈ చిత్రంలో సంయుక్తా మేనన్ కథనాయికగా నటిస్తున్న విషయం తెలి సిందే. ఈ మూవీ కోసం సంయుక్తా మేనన్ హార్స్ రైడింగ్ కూడా నేర్చుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా సెట్‌లోకి మరో స్టార్ హీరోయిన్ ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటికే నభా నటేష్ ఈ సినిమాలో నటిస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఇక తాజాగా నభా నటేష్ 'స్వయంభూ' సెట్స్‌లోకి ఎంట్రీ ఇచ్చి నట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ సందర్భంగా నభా సెట్స్‌లోకి అడుగుపెట్టిన వీడియోను ఎక్స్ వేదికగా పంచుకున్నారు. కన్నడ నటి నభా నటేష్ (ఔజీశిరజీ ఔజీబిఃబఠ) 'నన్ను దోచుకుందువటే' చిత్రంతో టాలీ వుడ్‌కు పరిచయమయ్యారు. రామ్‌పోతినేని హీరోగా నటించిన 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో విజయాన్ని అందుకున్నారు. 'సోలో బ్రతుకే సో బెటర్', 'డిస్కో రాజా', వంటి చిత్రాల్లో నటించిన ఆమె దాదాపు మూడేళ్లుగా సినిమాలకు దూరంగా ఉన్నారు. ఇటీవల టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'స్వయంభూ' చిత్రంలో మరో నాయికగా నభా నటేష్ పేరుని ఖరారు చేశారని వార్తలొచ్చాయి. ఆ వార్తలు నిజమేనంటూ తాజాగా సినిమాలో ఆమె లుక్‌కి సంబంధించిన వీడియోను విడుదల చేసిన చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. యుద్ధ నేపథ్య కథాంశంతో రూపొందుతోన్న ఈ యాక్షన్ డ్రామాలో నిఖిల్ ఓ యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇందుకోసం ఆయన మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీ తదితర విద్యల్లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతమందిస్తుండగా.. మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

సినిమా
నినాదం

## తల్లి కాబోతున్న బాలీవుడ్ నటి ఆర్తి చాబ్రియా



బాలీవుడ్ నటి ఆర్తి చాబ్రియా 41 ఏళ్ళ వయసులో తల్లి కాబోతుంది. తాను తల్లి కాబోతున్నట్లు బేబి బంప్స్ ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది ఈ నటి. లజ్జ, ఆవారా పాగల్ దీవానా, షూటౌట్ ఎట్ లోఖండ్‌వాలా, మిలేంగే మిలేంగే, పార్ట్‌నర్ లాంటి సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఈ భామ ఒకరికి ఒకరు సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత ఇంట్లో శ్రీమతి వీధిలో కుమారి, గోపి ? గోడమీద పిల్లి.. చింతకాయల రవి లాంటి పలు సినిమాలతో మెప్పించింది. అయితే 2019లో అకౌంటెంట్ విశారద్ బీడస్సిని పెళ్లి చేసుకుని ఆస్ట్రేలియా వెళ్ళిపోయింది ఈ భామ. ప్రస్తుతం ఆస్ట్రేలియాలోనే నివసిస్తుంది. ఇదిలావుంటే తాజాగా తాను తల్లి కాబోతున్నట్లు ఫొటోలను పంచుకుంది.

# శ్రీదేవి బయోపిక్‌కు అంగీకరించను

## భర్త బోనీకపూర్ విస్పష్ట ప్రకటన



అతిలోక సుందరి, దివంగత నటి శ్రీదేవి జీవిత కథ ఆధారంగా ఓ చిత్రం రానుందని కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే! తాజాగా దీనిపై ఆమె భర్త బోనీ కపూర్ స్పందించారు. ఆయన నిర్మించిన తాజా చిత్రం 'మైదాన్ ' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. తాజా ఇంటర్వ్యూలో శ్రీదేవి బయోపిక్ గురించి మాటాడారు. తాను బతికుండగా శ్రీదేవి బయోపిక్ అంగగీకరించనని అన్నారు. ఆమె వ్యక్తిగత జీవితం ప్రపంచానికి తెలియడం ఇష్టం లేదన్నారు. 'శ్రీదేవి నటించిన 'ఇంగ్లీష్ వింగ్లీష్' చిత్రాన్ని మొదట ఐశ్వర్యారాయ్‌తో తీయాలనుకున్నారు. ఐశ్వర్య ఒకప్పటి మిస్ ఇండియా.. ఆమె ఇంగ్లిష్ రాని పాత్రలో నటిస్తే ప్రేక్షకులకు నచ్చదని చెప్పాను. ఆ పాత్రకు శ్రీదేవి కచ్చితంగా సరిపోతుందని చెప్పడంతో దర్శకనిర్మాతలు అంగీకరించారు. ఆ చిత్రంలో ఇంగ్లీషు రాని గృహిణి పాత్రలో శ్రీదేవి జీవించింది. సినిమా ఎంతటి విజయం అందుకుందో తెలిసిందే! నా భార్య చాలా ప్రైవేట్ పర్సన్. ఆమె వ్యక్తిగత విషయాలను బయటకు చెప్పడానికి ఇష్టపడేది కాదు. జీవితమంతా అలానే ఉంది. ఇప్పుడు ఆ పర్సనల్ విషయాలు బయ టకు చెప్పడానికి నేను అంగీకరించను. నేను బతికి ఉన్నంతవరకు బయోపిక్‌కు అనుమతివ్వను' అని బోనీ కపూర్ స్పష్టం చేశారు. ఛైల్డ్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించిన శ్రీదేవి హీరోయిన్ గా అగ్ర హీరోలు అందరితో నటించింది. తన నటనతో అన్ని భాషల్లోని సినీ ప్రియులను అలరించి ఇండస్ట్రీలో తనకంటూ కొన్ని పేజీని లిఖించుకొంది. ఈ అగ్ర కథానాయిక జీవితంలో చోటుచేసుకున్న కొన్ని ఆసక్తికర విషయాలపై ప్రముఖ పరిశో ధకుడు, రచయిత ధీరజ్, శ్రీదేవి బయోగ్రఫీని రచించనున్నారు. 'ది లైఫ్ ఆఫ్ ఎ లెజెండ్' పేరుతో ఇది రానుంది. దీనికోసం శ్రీదేవి కుటుంబ సభ్యుల అనుమతి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

## నేడు విడుదలవుతున్న ఫ్యామిలీ స్టార్



టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 150 నిమిషాలు ఉన్నట్లు చిత్రయూనిట్ వెల్లడించారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. 150 నిమిషాల సంపూర్ణ వినోదాన్ని అందించడానికి 'ఫ్యామిలీ స్టార్' రేపు మీ ముందుకు వస్తున్నాడు. అంటూ మేకర్స్ రాసుకోచ్చారు. మరోవైపు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ కూడా స్టార్ట్ అయినట్లు ప్రకటించింది. ఇక ఈ సినిమాలో రష్మిక మందన్న అతిథి పాత్రలో నటించగా, దివ్యాంశ కౌశిక్ ఒక ముఖ్యమైన పాత్రను పోషించింది. దిల్ రాజు ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741